ఆదివారం
గత వారం జిల్లాల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, ONGOLE, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

24-3-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 52, పేజీలు : 8 వెల : 6.50

ఏప్రిల్ నుంచి అమలులోకి బిఎస్ 6 నిబంధనలు

వాయినాడు ఎంపికి పదవీ గండం తప్పదా?



## హైకోర్టు తరలింపు కోర్టు పరిధిలోనే

### - కేంద్ర ప్రభుత్వం

**విజయవాడ,మార్చి23,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం హైకోర్టు అమరావతిలో ఏర్పాటైందని కేంద్ర న్యాయశాఖ స్పష్టం చేసింది. కర్నూలుకు తరలించాలంటే హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వం కలిసే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని పునరుద్ఘాటించింది. రాజ్యసభలో టిడిపి ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్రన్యాయశాఖా మంత్రి కిరణ్ రిజిజు లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. ఎపి హైకోర్టు తరలింపు ప్రస్తుత న్యాయస్థానాల పరిధిలోనూ ఉందని ఆయన స్పష్టం చేసారు. రాజ్యాంగంలోని 214నిబంధన, 2018లో కేంద్రం వర్సెస్ దన్ గోపాలరావు ఇతరుల కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు, ఆంధ్రప్రదేశ్ పునర్విజన చట్టం 2014 ప్రకారం అమరావతిలో హైకోర్టు ఏర్పాటందని వివరించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా ఉమ్మడి హైకోర్టుగా ఉన్న అప్పటి హైదారాబాద్ హైకోర్టు ఆనాటి రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించిన తరువాతే పునర్విభజన చట్టం ప్రకారం ఎపి హైకోర్టు అమరావతిలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి హైకోర్టును అమరావతి నుంచి కర్నూలుకు తరలించేందుకు ప్రతిపాదించాలని గుర్తు చేసారు. సిఎం మూడు రాజధానుల ప్రతిపాదనకు వ్యతిరేకిస్తూ ఎపి హైకోర్టులో పిటిషన్లు దాఖలు అయ్యాయన్నారు. హైకోర్టు తరలింపుపై రాష్ట్ర ప్రభుత్వం, హైకోర్టు అభిప్రాయాలు వెల్లడించాల్సి ఉందని కేంద్ర న్యాయశాఖ మంత్రి తెలిపారు.



## పరువునష్టం కేసులో రాహుల్‌కు రెండేళ్ల శిక్ష..

### వెంటనే బెయిల్ మంజూరు

**సూరత్, మార్చి 23:** కాంగ్రెస్, బిజెపి మధ్య సాగుతున్న రాజకీయ యుద్ధంలో ఎంపి రాహుల్ గాంధీ గతంలో ప్రధాని మోడీని ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యల వ్యవహారం గురువారం మరో మలుపు తిరిగింది. ఈ వ్యవహారంలో పరువునష్టం దావా కేసు ఎదుర్కొంటున్న రాహుల్ గాంధీని దోషిగా నిర్ధారిస్తూ సూరత్ కోర్టు గురువారం కీలక తీర్పు ప్రకటించింది. 2019 ఏప్రిల్ నెలలో యుపిలోని కరోల్‌లో నిర్వహించిన బహిరంగ సభలో రాహుల్ గాంధీ ప్రధాని మోడీని ఉద్దేశించి పలు వ్యాఖ్యలు చేశారు. ఇందులో దొంగలంతా మోడీ ఇంటిపేరుతోనే ఉంటారెందుకో అంటూ రాహుల్ ≫2

## రాష్ట్రంలో 21 మంది డిప్యూటీ కలెక్టర్ల బదలీ

**రాజంపేట అర్బన్, మార్చి 23 ప్రభాతవార్త :** రాష్ట్రంలో 21 మంది డిప్యూటీ కలెక్టర్లను బదలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. డిప్యూటి కలెక్టర్ల బదిలీకి సంబంధించి 565 జిఒ వెలువడింది. జిఒ మేరకు కె.శ్రీనివాసరావు తిరుపతి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లీగల్ సెల్‌కు బదిలీ అయ్యారు. తిరుమల తిరుపతి దేవస్థానం రెవెన్యూ(ఎండోమెంట్స్) డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ఎస్‌వి లక్ష్మణ మూర్తి నియమితులయ్యారు. అనంతపురం జిల్లా మేనేజర్ ప్రకృతి వైపరీత్యాల విభాగంగా హెచ్.ఆనంద్ బదిలీ అయ్యారు. పౌరసరఫరాల శాఖలో వినియోగదారుల విభాగానికి వి.నాగార్జునరెడ్డి బదిలీ అయ్యారు. అలాగే ఎస్.సుధాసాగర్ కూడా ఇదే విభాగానికి బదిలీ అయ్యారు. జె.వరప్రసాద్‌రావు పరిశ్రమలశాఖ, కామర్స్ డిపార్టుమెంట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎపిఐఐసి అనంతపురంకు బదిలీ అయ్యారు. ఒంగోలు ప్రకృతి విపత్తుల జిల్లా మేనేజర్‌గా కె.మాధురిని ≫2

### వైఎస్సార్సీ ఎమ్మెల్సీలు


సూర్యనారాయణరాజు


పోతుల సునీత


మర్రి రాజశేఖర్


ఏసురత్నం


జయమంగళ


బొమ్మి ఇశ్రాయిల్

ఎమ్మెల్సీ ఎన్నికలు

# టిడిపి అనూహ్య విజయం

## పంచుమర్తి అనూరాధ గెలుపు

## వైఎస్సార్సీ - 6, టిడిపి - 1

## బెడిసికొట్టిన అధికారపార్టీ వ్యూహం

## ఇద్దరు ఎమ్మెల్యేల క్రాస్ ఓటింగ్‌తో టిడిపికి దక్కిన సీటు

**విజయవాడ,మార్చి23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి శాసనమండలి నుంచి 7 ఎంఎల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో అధికార వైకాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించినా తీవ్ర భంగపాటుకు గురైంది. పార్టీలో అంతర్గత శత్రువులే అనుహ్య షాక్ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ వ్యూహం ఫలించి ఈ పార్టీ తన బలానికి తగినట్లు ఒకే ఒక్క అభ్యర్థిని నిలబెట్టింది. మొత్తం ఏడు ఎంఎల్సీస్థానాల్లో అధికార వైఎస్సార్సీ అన్ని స్థానాలను గెలుచుకుంటానని దీమాతో వ్యవహరించిన 6 స్థానాలతో సరిపెట్టుకుంది. వీటిలో అయిదుస్థానాల్లో మొదటి ప్రాధాన్యత ఓట్లతోగెలిస్తే ఒక స్థానాన్ని రెండవ ప్రాధాన్యత ఓటుతో గెలుచుకుంది. ఆపార్టీ వ్యూహం బెడిసి కొట్టింది. ఈ ఎన్నికల్లో టిడిపికి 23, వైఎస్సార్సీకి 151 స్థానాలు, జనసేనకు ఒక్కటి స్థానాలున్నాయి. 23 స్థానాలున్న టిడిపి నుంచి నలుగురు అధికార పార్టీకి మద్దతుగా నిలిచారు. జనసేన అభ్యర్థి రాపాక వరప్రసాద్ అధికార పార్టీ గూటిలో అనధికారికంగా గెలిచారు. వాస్తవానికి అధికార పార్టీకున్న శాసనసభ్యుల బలానికి ఆరుస్థానాలే లభిస్తాయి, అయితే ఆ పార్టీ ఏడవ స్థానం దక్కించుకోవాలని ప్రయత్నించింది. ఈ క్రమంలో టిడిపి తనకు 19 బలమే ఉన్నా, మారిన రాజకీయాల్లో కొటంరెడ్డి బహిరంగంగా, రాంనారాయణరెడ్డి ఆనం నిశ్శబ్దంగా అధికార పార్టీ తిరుగుబాటు చేయడాన్ని గమనించింది. వారు ఆంతరాత్మ ప్రభోదంతో ఓటు వేస్తామని వెల్లడి చేయడంతో చివరి క్షణంలో వ్యూహాత్మకంగా పంచుమర్తి అనురాధను అభ్యర్థిగా రంగంలో నిలిపింది. అధికార పార్టీ ఏడు స్థానాలకు తన అభ్యర్థులకు 22 చొప్పున జట్లు కేటాయించింది. దాదాపు 154 ఓట్లును పంపిణీ చేసింది. టిడిపి తన అభ్యర్థికి 23 ఓట్లు వేయాలని విప్ జారీ చేసింది. క్రాసింగ్ జరిగిందా, విప్ జారీతో సభ్యులు సర్దుకున్నారోగాని ఆ పార్టీ 23 ఓట్లు లాటు పడి మొదటి ప్రాధాన్యతా ఓట్లు పడ్డాయి. ఆమె విజయం సునాయాసమైంది.


పంచుమర్తి అనూరాధ

వైఎస్సార్సీ సభ్యులు సూర్యనారాయణరాజు, పోతుల సునీత, మర్రి రాజశేఖర్, ఏసురత్నం, బొమ్మి ఇశ్రాయిల్ 22 చొప్పున మొదటి ప్రాధాన్యత ఓట్లు గెలిచారు. ఇటీవలే టిడిపి నుంచి జయమంగ్కళకు 21 ఓట్లువచ్చాయి. రెండవ ప్రాధాన్యత ఓట్లలో జయమంగళ గెలిచారు. టిడిపి అదనంగా పడిన ఓట్లును ఎవ్వరు వేసారనదే ప్రశ్నార్థకంగా మారింది. ఆ పార్టీ అదనంగా ≫2

# రెడీ అవుతున్న పోలవరం

## • అసెంబ్లీలో సిఎం జగన్ వెల్లడి • ఎగువ, దిగువ కాఫర్ డ్యాంలు పూర్తి చేస్తాం • స్పిల్‌వే ద్వారా వరదనీటి నియంత్రణ • గోదావరి డెల్టాకు నీరిస్తాం • ప్రాజెక్టు పేరు చెప్పి దోపిడీ చేసిన చంద్రబాబు: సిఎం జగన్

**విజయవాడ,మార్చి23,ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో అత్యధిక భాగం పూర్తయిందని సిఎం జగన్మోహనరెడ్డి వెల్లడించారు. ప్రస్తుతం గోదావరి డెల్టాకు నీరు అందించే పరిస్థితి ఉందనాన్నరు. స్పిల్‌వే పూర్తి చేసి 48 గేట్లు పూర్తి చేసామన్నారు. ఎగువ, దిగువ కాఫర్ డ్యాంలు పూర్తి చేస్తామన్నారు. గోదావరిలో భారీ స్థాయిలో వరద వచ్చినా స్పిల్‌వే ద్వారా వరదను నియంత్రించ గలిగామని శాసనసభలో స్పష్టం చేసారు. పోలవరం ప్రాజెక్టు సాకుగా చూపి గత ప్రభుత్వం దోపిడికి పాల్పడిందని సిఎం జగన్మోహనరెడ్డి ఆరోపించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి గురించి చంద్రబాబు ఏ నాడు ఆలోచించలేదన్నారు. తాము అత్యంత అంకితభావంతో, సంకల్పంతో ప్రాజెక్టును నిర్మించ డానికి చర్యలు తీసుకుంటామన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అనాలోచిత విధానాల కారణంగా పోలవరం నిర్మాణం కొన్ని సాంకేతిక అంశాలు తలెత్తాయన్నారు. వాటన్నింటిని పరిష్కరించుకుంటూ నిర్మాణం అత్యంత వేగవంతంగా జరుపుతున్నామన్నారు. శాసనసభా సమావేశాల్లో గురువారం పోలవరంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ పోలవరంపై చంద్రబాబు తన అనుకూల మాధ్యమాలతో కట్టు కథలు రాస్తున్నాయన్నారు.

పోలవరం మనం పూర్తి చేస్తుంటే చంద్రబాబే నిర్మించాడని ఆ మాధ్యమాలు ప్రజలకు కట్టుకథలు చెప్పి నమ్మించాలని చూస్తున్నారన్నారు. గ్లోబల్స్ ప్రచారం చేయడంలో బాబు సిద్ధహస్తుడన్నారు. అసలు పోలవరం అనే పదాన్ని పలికే అర్హత బాబుకు ఉందా? అని సిఎం జగన్ ప్రశ్నించారు. టిడిపి హయంలో పోలవరం నిధులను యథేచ్ఛగా దోచేసారు. టిడిపి హయంలో ఎక్కువగా డబ్బులువచ్చే పనులను ముందు చేసారన్నారు. తక్కువ డబ్బులు వచ్చే పనులను తరువాత చేపట్టారన్నారు. స్పిల్‌వే పనుల్ని సంపూర్ణంగా పునాదుల స్థాయిలోనే వదిలేసి, కాఫర్ డ్యాం పనులను మొదలు పెట్టారన్నారు. కాఫర్ డ్యామ్‌లో పెద్దపెద్ద ≫2





## జగన్ హయాంలోనే పోలవరం పూర్తి

### -మంత్రి అంబటి

**విజయవాడ,మార్చి23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికి పోలవరం ప్రాజెక్టును తమ ప్రభుత్వమే నిర్మిస్తోందని జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేసారు. ప్రాజెక్టు డయాఫ్రం వాల్‌తో సహా ఇతర పనులు వేగవం తంగా జరుగుతున్నాయని తెలిపారు. శాసనసభ సమావేశాల్లో గురువారం పోలవరం ప్రాజెక్టుపై స్వల్పకాలిక చర్చ చేపట్టారు. ఈ చర్చలో పాల్గొన్న రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందన్నారు, ఇదిగో, అదిగో అంటూ ప్రాజెక్టు మొదటిదశలోనే అయిపోయినట్లు చంద్రబాబు ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసగించింద న్నారు. ప్రచారంపేరుతో భారీగా దోచుకుందన్నారు. జయము, జయము చంద్రన్నపాటను ఈ సంద ర్భంగా ధనలక్ష్మి ప్రస్తావించారు. ఈ పాటకు ఆస్కార్ అవార్డు ఇవ్వాలంటూ ధనలక్ష్మి ఏద్దేవా చేసారు. చర్చలో భాగంగా జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయంలోనే పోలవరం పూర్తవుతుందన్నారు. సిఎం జగన్ చేతుల మీదుగా ఈ ప్రాజెక్టు పూర్తి చేసి, ప్రారంభిస్తామన్నారు. ప్రధాని నరేంద్రమోడీ అన్నట్లు చంద్రబాబు తన హయాంలో పోలవరం ప్రాజెక్టును ఎటీఎం మాదిరిగా వినియోగించుకున్నా రన్నారు. ప్రచారం కోసం పోలవరాన్ని ఉపయో గించుకున్న వ్యక్తి చంద్రబాబు అన్నారు. జాతీయ ప్రాజెక్టు అయినప్పటికి మేము కడతామంటూ చంద్రబాబు కేంద్రాన్ని నమ్మించారన్నారు, 2013- 14 ధరల ప్రకారమే పోలవరానికి నిధులు ఇస్తామని కేంద్రం చెప్పిందన్నారు. చంద్రబాబు అందుకు అంగీకరించారన్నారు. పోలవరం ప్రాజెక్టు అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యాన్ని అన్ని విధాలుగా సహకరించాలని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి ≫2


ఘటనా స్థలం వద్ద సహాయక చర్యలు చేపట్టిన ఎన్డీఆర్ఎఫ్, ఫైర్, పోలీస్ సిబ్బంది

## విశాఖలో కుప్పకూలిన మూడంతస్తుల భవనం

### ముగ్గురు మృతి... ఐదుగురికి తీవ్ర గాయాలు

### సహాయక చర్యలు చేపట్టిన ఎన్డీఆర్ఎఫ్, ఫైర్, పోలీస్ సిబ్బంది

### వర్షాల కారణంగా పురాతన భవనం కుప్పకూలినట్టు ప్రాథమిక నిర్ధారణ

### బాధితుల్ని పరామర్శించిన అధికారులు, వివిధ పార్టీల నాయకులు

**విశాఖ క్రైమ్, మార్చి 23, ప్రభాతవార్త:** ఏక్షణం ఏం జరుగుతుందో ఎవరూ ఊహించలేరు... అప్పటి వరకు అంతా బాగానే ఉన్నట్టు ఉన్నా ఒక్కసారిగా అంతా కనుమరగైపోతుంది.. ఎన్నో ఆశలతో జీవితాలను ఊహించుకొంటాము. కానీ విధిమాత్రం అందుకుబిన్నంగా ఆశలను పటాపంచలను చేస్తుంది.. ఎంతో భవిష్యత్ ఉన్న ముగ్గురు నిండు జీవితాల్ని విధి పొట్టనపెట్టుకొంది. సరదాగా ఉగాది పండుగతో పాటుగా పుట్టినరోజు వేడుకలు చేసు కొన్న గంటలోనే గాఢ నిద్రలో ఉన్న అన్నా చెల్లెళ్లు మూడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటనలో మృతి చెందారు.. ఈ ప్రమాదంలో వీరితో పాటుగా మరొకరు మృతి చెందగా ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. విశాఖలో నగరంలోని కలెక్టరేట్ సమీపంలోని రామజోగి పేటలో మూడంతస్తుల భవనంలో గ్రౌండ్ ఫ్లోర్ బీహర్‌కు చెందిన రాములష్‌షా అలియాస్‌చోటు(23) విజయవాడకు చెందిన కొమ్మిశెట్టి శివశంకర్(29) నివాసం ఉంటున్నారు. అలాగే మొదటి అంతస్తులో విజయనగరం జిల్లాకు చెందిన భార్యభర్తలు సాకేటి రామారావు(39) సాకేటి కళ్యాణి(37) వారిపిల్లలు సాకేటి దుర్గాప్రసాద్, సాకేటి అంజలి నివాసం ఉంటున్నారు. వీరిలో దుర్గాప్రసాద్ ఆచారి కాలేజీలో ఇంటర్మీడియట్ సెకండియర్, అంజలి రామకృష్ణ మిషన్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నారు. అలాగే రెండవ అంతస్తులో భార్యభర్తలు గమ్మలక్ష్మీపురంలో చెందిన సన్నపు కృష్ణ(30), పాతిక రోజా రాణి(29) నివసిస్తున్నారు.. ఇదిలా ఉండగాసోమవారం ఉగాది పండుగను ఆ భవనంలోఉన్నవాళ్లందరూ ఎవరికి వాళ్లుగా సంతోషంగా చేసుకొ ≫2

# 'సేతు'కు నిధుల కష్టాలు!

## ఏప్రిల్ నెలాఖరుకు పూర్తిచేయాలనే సంకల్పం నెరవేరేనా?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దేశవిదేశాల నుంచి ప్రతిరోజూ ఏడుకొండలకు చేరుకునే యాత్రికులు, వెంకన్న భక్తులకు ట్రాఫిక్ కష్టాలు కలగకుండా, సాఫీగా ప్రయాణించేందుకువీలుగా తిరుపతి నగరంలో సీతకోకచిలుక నమూనాలో నిర్మితమవుతున్న 'శ్రీనివాససేతు' ఫ్లైఓవర్‌కు ఆది నుంచి నిధుల కష్టాలు తప్పడం లేదు. ఈ పనులు మొదలైనప్పటి నుంచి ఆగీ ..సాగీ నాలుగేళ్లుగా సాగుతున్నాయి. 2023 ఏప్రిల్ నెలాఖరుకు ఆర్టీసి బస్టాండు నుంచి రేణిగుంటరోడ్డులో హీరోహోండా షోరూమ్ వరకు, ఇటు తిరుచానూరు మార్గంలో పద్మావతిపురం సమీపం వరకు ఫ్లైఓవర్ పనులు జరుగుతున్నాయి. మొదటిదశలో తిరుపతి ఆర్టీసి బస్టాండు సమీపం నుంచి కపిలతీర్థం రోడ్డులోని శ్రీవారిసన్నిధి వరకు, రెండో దశలో లీలామహల్ కూడలి నుంచి కరకంబాడిరోడ్డు వరకు ఫ్లైఓవర్ పనులు ఏడాదిన్నర క్రిందట పూర్తిచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అప్పటి నుంచి తిరుమలకు వెళ్లేవాహనాలతో బాటు చిత్తూరు, బెంగుళూరు, అనంతపురం వైపు వెళ్లే ఆర్టీసి బస్సులు ఫ్లైఓవర్‌పై రాకపోకలు సాగిస్తుండటంతో తిరుపతి నగరంలో ట్రాఫిక్ సమస్య తగ్గుముఖం పట్టింది.

గత ఏడాది సెప్టెంబర్‌లో ఫ్లైఓవర్ రెండోదశ పనులు పూర్తవడంతో లీలామహల్ కూడలి నుంచి కరకంబాడి మార్గం వరకు అందుబాటులోకి వచ్చింది. హైదరాబాద్, కడప, కర్నూలు, విజయవాడ వైపునుంచి రేణిగుంట విమానాశ్రయంలో దిగిన ప్రయాణీకులు, భక్తులు తిరుమలకు వచ్చే యాత్రికులు సులభంగా ట్రాఫిక్ తలనొప్పులు లేకుండా ప్రయాణం సాగిస్తున్నారు. భక్తులకు,



యాత్రికులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న మూడోదశ పనులు కూడా 2022 డిసెంబర్‌కు పూర్తిచేయాలని, యాత్రికులకు అందుబాటులోకి తేవాలని తొలుత నిర్ణయించారు. అయితే సాంకేతిక కారణాలు, నిధుల కొరతతో జాప్యం అయ్యింది. దాదాపు684కోట్ల రూపాయలు బడ్జెట్‌తో సుమారు 6కిలోమీటర్లు పొడవున మూడువైపులా నుంచి వచ్చే యాత్రికులు తిరుమలకు వాహనాల్లో సాఫీగా చేరుకునేలా ఈ వారధి నిర్మాణం ఉద్దేశ్యం. 2019 జనవరిలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం శ్రీకారం ≫2

# రాష్ట్ర వ్యాప్తంగా 52 పశు ఔషధ కేంద్రాలు

## మంత్రి సీదిరి అప్పలరాజు

**సచివాలయం. మార్చి 23. ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా 52 పశు ఔషద కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని పశుసంవర్ధక పాడి పరిశ్రమ మరియు మత్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. విజయవాడ లబ్బీపేటలోని పశుసంవర్ధక శాఖ రాష్ట్ర కార్యాలయ ఆవరణలో డా.వైయస్ఆర్ పశు ఔషద నేస్తం పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన పశు ఔషద జనరిక్ కేంద్రాన్ని గురువారం మంత్రి అప్పలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అప్పలరాజు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా జనరిక్ డ్రగ్ స్టోర్‌ను మన రా ష్ట్రంలో మొదటగా ఏర్పాటు చేశామన్నారు. రైతులకు అన్ని రకాల మందులు ఈ పశు ఔషద కేంద్రంలో అందుబాటులో ఉంటాయన్నారు. పశు సంవర్ధక శాఖలో చేపట్టిన వినూత్న కార్యక్రమాల ద్వారా పశు పోషకులకు, రైతులకు మెరుగైన సేవలందిస్తున్నామన్నారు. పశు వైద్యానికి రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని, వెటర్నరి అంబులెన్స్‌లకు స్కోచ్ అవార్డులు లభించడం గర్వకారణం అన్నారు.

రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతంలోనే కాకుండా పట్టణ ప్రాంతాలలో కూడా పశు పోషకులకు, పెంపుడు జంతువుల యజమానులకు అన్ని రకాల మందులు జనరిజ్ విభాగంలో అందుబాటులో ఉంచామన్నారు. డా.వైయస్ఆర్ పశు ఔషద నేస్తం పథకం ద్వారా ఔషద కేంద్రాల ఏర్పాటుకు ఔత్యాహిక వ్యాపారవేత్తలు, పశు పోషకులు, జాయింట్ లైబలిటీ గ్రూపులు, స్వయం సహాక సంఘాలు, రైతు ఉత్పత్తి కేంద్రాలు, ఆసక్తి కలిగిన ఇతరులను ఈ ≫2



కుప్పకూలిన భవనం శిథిలాలు

# మూడంతస్తుల భవనం

≫న్నారు. ఇకపోతే ఫస్ట్ ఫ్లోర్ నివాసం ఉండే కుటుంబంలోని వారు మాత్రం ఉగాదితో పాటుగా సాకేటి అంజలి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. అందరూ సంతోషాలతో వేడుకలు జరుపుకున్న అనంతరం భోజనాలు ముగించుకని నిద్రపోయారు. సరిగ్గా అర్ధరాత్రి దాటాక ఒక్కసారిగా వాళ్లు నివసించే మూడంతస్తుల భవనం కుప్పకూలింది.

గాఢ నిద్రలో ఉన్న వాళ్ళు ఏం జరిగిందో అని తేరుకొనే లోపే భవనం శిథిలాల కింద చిక్కుకున్నారు. భవనంలో నివసించే ఆమూడు కుటుంబాల్లో కొందరు శిథిలాల్లో చిక్కుకోగా కొందరు మాత్రం అప్రమతమైన తప్పించుకొన్నారు. అర్ధరాత్రి ఒక్కసారిగా భవనం కుప్పకూలడంతో వచ్చిన శబ్దంతో స్థానికులు ఉలిక్కిపడి నిద్రలేచి చూసే సరికి మూడంతస్తుల భవనం కుప్ప కూలడాన్ని గమనించారు.

వెంటనే సమాచారం అందించగా రంగంలోకి దిగిన ఎన్డీఆర్ఎఫ్ ఫైర్ సిబ్బంది పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో అప్పటికే సాకేటి అంజలి, ఆమె సోదరుడు దుర్గాప్రసాద్‌తో పాటు బిహార్‌కి చెందిన చోటు మృతి చెందారు. మరో ఐదుగురు సన్నపు కృష్ణ, పాతిక రాజా రాణి, సాకేటి రామారావు, సాకేటి కళ్యాణి, కొమ్మిశెట్టి శివశంకర్‌లు తీవ్రంగా గాయపడటంతో వారిని చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కి తరలించారు. మహారాణిపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**వర్షాల కారణంగా కుప్పకూలిన భవనం...**

విశాఖలో సోమవారం అర్ధరాత్రి రామోజోగిపేటలో మూడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటనతో విశాఖలో విషాదఛాయలు అలముకున్నాయి. సమాచారం అందుకొన్న డిసిపి సుమిత్ సునీల్ గరుడ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. అలాగే జీవివిఎంసీ కమిషనర్ రాజాబాబు, ఆర్డీఓలు కూడా అక్కడికి చేరుకొని ప్రమాదం గురించి తెలుసుకొన్నారు, కుప్పకూలిన ఆ భవనం పురాతనమైనదిగా అధికారులు గుర్తించారు. గత మూడు రోజులుగా భారీగా కూరుతున్న వర్షాల కారణంగా పురాతన మూడంతస్తులు భవనం కూలినట్లు ప్రాథమికంగా నిర్థారించారు. అలాగే ప్రమాదం స్థలానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన జేడీ లక్ష్మీనారాయణ, మాధవ్‌లతో పాటుగా ఇతర నాయకులు చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

**విషాదంలో రామజోగిపేట**

పండుగ పూట విశాఖ నగరంలో ఎవరూ ఊహించని విధంగా జరిగిన ఘోర ప్రమాదం కారణంగా రామజోగిపేటలో విషాద చాయలు అలముకున్నాయి. మూడంతస్తుల బిల్డింగ్ ఉన్నట్టుంది పేక మేడలా కుప్పకూలిపోవడంతో అల్లారు ముద్దుగా పెంచుకొంటున్న ఇద్దరి పిల్లలను మృత్యువు కబలించిదంటూ అదే ప్రమాదంలో గాయపడి బయటపడిన తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు.

ఈ దుర్ఘటన మృతుల్లో ఒకరైన అంజలి పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్న గంటలోనే ప్రమాదం జరగడం. సోదరుడితో కలిసి ప్రాణాలు కోల్పోవడం స్థానికుల్ని తీవ్రంగా కలిచి వేసింది. అలాగే పొట్ట చేతిని పట్టుకొని బీహార్ నుండి విశాఖ గంటలో ప్రమాదం జరగడం, సోదరుడితో కలిసి ప్రాణాలు కోల్పోవడం స్థానికుల్ని తీవ్రంగా కలచివేసింది. అలాగే పొట్ట చేతిని పట్టుకొని బీహార్ నుండి విశాఖ వచ్చి జీవిస్తున్న మున్నా కూడా ఈ ప్రమాదంలో మరణించాడని సమాచారం తెలుసుకొన్న అతని బంధువులు కూడా కన్నీరుమున్నీరయ్యారు.

# రెడీ అవుతున్న పోలవరం

≫ గుంతలు ఏర్పడ్డా యన్నారు.అప్రోచ్ చానల్ పనులు కుడా జరుగలే దన్నారు.అసలుస్పిల్‌వే పూర్తి కాకుండా కాఫర్ డ్యాం పనులన్ని ఎలా పూర్తి చేస్తారన్నారు. అసలు బుద్ది ఉన్న వాళ్లేవరైనా ఇలా చేస్తారా? టిడిపి అనాలోచిత నిర్ణయం వల్ల డయా ఫ్రమ్ వాల్ దబ్బతిందన్నారు,దీని వలన రూ.వేల కోట్లు నిధులు అదనంగా ఖర్చు అవుతుందన్నారు. అదీ టిడిపి పోలవరం ఇంజినీరింగ్ అన్నారు. తమ ప్రభుత్వం ఈ సాంకేతిక తప్పిదంశాలను సరిచేసు కుంటూ ప్రాజెక్టు నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టిందన్నారు. పోలవరం విషయంలో టిడిపి ధ్యాసంతా డబ్బు స్వాహాపైనే పెట్టిందన్నారు.చంద్రబాబుకు పోలవరం ఎటీఎం అని స్వయంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తెలి పారన్నారు. టిడిపి హయంలో పోలవరం నిర్మాణం ఒక్క అడుగైనా జరిగిందా అన్నారు.చంద్రబాబు ఆయన దత్తపుత్రుడికి పోలవరం పేరు పలికే అర్హత లేదనా న్నరు.పోలవరం కలల ప్రాజెక్టు అని దివం గత మహానేత వైఎస్సార్ చెప్పారు.పోలవరాన్ని ప్రారంభించింది మా నాన్నే, పూర్తి చేసేది ఆయన కుమారుడైన నేనే అని సిఎం జగన్ అన్నారు. అసలు పోలవరం అంటే వైఎస్ఆర్,వైఎస్ఆర్ అంటే పోలవరం అని సీఎం జగన్ అన్నారు. రివర్స్ టెండరింగ్ ద్వారా రూ.800కోట్లు ఆదా చేసామని సీఎం జగన్ తెలిపారు.తమ ప్రభుత్వహయంలో ఇప్పటికే స్పిల్‌వే, అప్పర్ కాపర్‌డ్యాం పూర్తయింద న్నారు. అంతకు ముందు ప్రశ్నోత్తరాలు, వివిధ అంశాలపై జరిగిన చర్చల్లో శాసనసభ్యులు మధుసూదన్‌రెడ్డి,జోగారావు,కిలారి రోశయ్య తది తరులు మాట్లాడారు,ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. అన్ని రంగాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని పురపాలక పట్టణాభివృద్ధి మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు.30లక్షల మంది పేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించడమే కాకుండా ఇళ్లు నిర్మించి ఇస్తున్నామన్నారు. వ్యవసాయరంగంపై మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ పాలనలో ఎక్కడా కరువు, కాట కాలను ఎదుర్కోలే దన్నారు. వర్షాలుసమృద్ధిగా కురిసాయన్నారు. రూ.6.01లక్షలకోట్ల వ్యవసాయరుణాలు మంజూరు చేసామన్నారు. 3.50లక్షల మంది సన్నకారు రైతు లకు రాయితీలపై స్ప్రేయర్లు,డ్రోనుల ద్వారా పురుగుమందుల పిచికారి చేసేలా చర్యలు,ఆర్బీకెల ద్వారా 10వేల డ్రోనులను రైతులకు అందిస్తామ న్నారు. చిరుధాన్యాలు సమగ్రసాగు విధానం తీసు కుని వచ్చామన్నారు. చిరుధాన్యాల సాగు హెక్టా రుకు రూ.6వేల ప్రోత్సహకం అందిస్తామన్నారు. రాష్ట్రంలో పట్టుపరిశ్రమ ప్రగతి పథంలో ఉందన్నారు.ధరల స్థిరీకరణ నిధి ద్వారా రైతులను ఆదుకుంటున్నామన్నారు. రైతు భరోసాకింద ఇప్పటి వరకు రూ.6940 కోట్లు, ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా 1.61 లక్షలమంది రైతులకు లబ్ది చేకూర్చుతా మన్నారు. మార్కెటింగ్ శాఖ అభివృద్దికి రూ.513, 74కోట్లు కేటాయిస్తామన్నారు.సహకారశాఖకు సంబంధించి రూ.233,71 కోట్లు, సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు అభివృద్దికి రూ.100కోట్లు, ఆహర పరిశ్రమలు ప్రోత్సహాకాలకు రూ.146.41 కోట్లు.ఫుడ్ ప్రాసెసింగ్ కోసం రూ.286,41 కోట్లు కేటాయించామన్నారు. ఆచార్య ఎన్జీరంగా వర్శిటీకి రూ.472.57 కోట్లు, వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యా లయానికి రూ.102.04 కోట్లు, ఆంధ్రప్రదేశ్ మత్స్యవర్శిటీ రూ.27,45కోట్లు,వెంకటేశ్వర పశు వైద్య వర్శటీకి రూ.138.50కోట్లు, వైఎస్సార్ పశునష్టం పరిహారం కోసం రూ.150 కోట్లు, పశువుల వ్యాధి నిరోధక టీకాలకు రూ.42.28 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

2021-22లో జాతీయ స్థాయిలో 10 శాతం వృద్ది ఉందన్నారు, రాష్ట్రం 13.07 శాతం వృద్ది సాధించిందన్నారు.అదే విధంగా 2022- 23లో జాతీయ స్థాయిలో 11.2శాతం వృద్ది నమోదు, రాష్ట్ర వృద్దిరేటు 13,18 శాతం నమో దైందన్నారు. సిఎం జగన్ అధి కారంలోకి వచ్చిన ఈ 44నెలల కాలంలో రైతు పక్షపాతిగా చిరు నవ్వుతో వ్యవసాయ,ఇతర అను బంధ రంగాల కోసం 1,54లక్షల కోట్లు ఖర్చుచేసిన విషయాన్ని ప్రకటిస్తామన్నారు.రైతు భరోసా-పీఎంకిసాన్ కోసం 27062.09కోట్లు,సున్నా వడ్డీ పంట రుణాల కోసం రూ.1442.66 కోట్లు,ఉచిత పంటల భీమా కోసం రూ.6684.84 కోట్లు పంట నష్టపరిహా రంగా రూ.1911.81 కోట్ల విలువగల యంత్ర పరికరాలతో వైఎస్సాఆర్ యంత్ర సేవా పథకంలో కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ల ఏర్పాటుకు రూ.240,67 కోట్లు రాయితీ, ఉచిత వ్యవసాయ విద్యుత్తు రాయితీ,పగటి పూట 9గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తు అందించేందుకు ఫీడర్ల సామర్థ్యం పెంపునకు,గత ప్రభుత్వ విద్యుత్తు బకా యిలతో సహా రూ.53,645 కోట్లు ఇప్పటి వరకు చెల్లించిందన్నారు.

కర్షకదేవా లయాలైన ఆర్‌బికెలు 10,778 కేంద్రాలకుగాను 172 అర్బన్,363 గ్రామీణ సొంత భవనాలు మొత్తం 535 సొంత భవనాలు ఉన్నాయన్నారు. మిగిలిన 10,243 కేంద్రాలు శాశ్వత భవనాలు నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరయ్యా యన్నారు.



గురువారం ఓటు హక్కును వినియోగించుకుంటున్న సిఎం జగన్

# అనూహ్య విజయం

≫ వచ్చిన నాలుగు అదనపు ఓట్లులో రెండు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డిదనే అంశం బహిరంగ రహస్యం కాగా మిగతా ఇద్దరిలో గుంటూరు జిల్లా తాడికొండకు చెందిన ఉండవల్లి శ్రీదేవి, ఎన్టీఆర్/కృష్ణాజిల్లాలకు చెందిన శాసనసభ్యులదో ఒకరిదని భావిస్తున్నారు.వీరి ఓట్లు మొదటి 50 ఓట్లు లెక్కింపు సందర్భంలోనే పంచుమర్తి శ్రీదేవికి ఆరు ఓట్లు వచ్చాయి.అవి రౌండ్‌రౌండ్‌కు పెరిగాయి,ఆయా రౌండ్ల లెక్కింపు పరిధిలో వైఎస్సార్సీ అభ్యర్థులకు రెండవ ప్రాధాన్యత ఓట్లు, పంచుమర్తికి మొదటి ప్రాధాన్యత ఓట్లు రావడం అనుమానాలకు తావిస్తోందని వైఎస్సార్సీ నాయకులు అంటున్నారు.ఈ ఫలితాలు ఇటీవలే మూడు గ్రాడ్యుయేట్ సీట్లు కోల్పోయిన వైఎస్సార్సీకి పెద్ద దెబ్బగా పరిణమించింది. నిజానికి ఆ పార్టీ బలానికి మించిన స్థానాలకు పోటీ చేసి ఒక సీటును కోల్పోయినా ఈ ప్రభావం తాజా రాజకీయాలపై పడే అవకాశం ఉంది.ఈ ఎన్నికల ఫలితాలు వైకాంగ్రెస్ కొంత నిరాశపర్చినా రాష్ట్ర వ్యాప్తంగా ఆ పార్టీ క్యాడర్ విజయోత్సవాలు చేస్తోంది. టిడిపి అయితే సరే సంబరాలు అంబరాలను అంటుతున్నాయి.

# పోలవరం పూర్తి

≫ ఇటీవల ప్రధాని నరేంద్రమోడీని స్వయంగా కలిసి విజ్ఞప్తి చేసారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి మరింత వేగవంతంగా ముందుకు తీసుకునివెళ్లడానికి రూ.10వేల కోట్లు మంజూరు చేయాలని కోరారు. సిఎం జగన్,పోలవరం ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సంకల్పంతో ముందుకు తీసుకుని వెళ్తున్నారన్నారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పోలవరాన్ని జీవనాడిగా సిఎం జగన్ భావిస్తున్నారన్నారు.ఆయన ఎంతో శ్రద్దతో తీసుకుంటున్న చర్యలు కారణంగా ప్రజల చిరకాల ఆకాంక్ష పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కొనసాగుతుందన్నారు.ఈ ప్రాజెక్టు విషయంలో కేంద్రప్రభుత్వం తగిన సహకారం అందిస్తే కొద్దికాలంలోనే ఇది వాస్తవరూపంలోకి వస్తుందన్నారు. ఫలితాలు ప్రజలకు అందుతాయన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తాను సొంతంగా సొంత ఖజానానుంచి రూ.2600.74 కోట్లు ఖర్చు చేసిందన్నారు. గడిచిన రెండు సంవత్సరాలుగా ఇవి పెండింగ్‌లలో ఉన్నాయన్నారు.ఈ బకాయిలను వెంటనే చెల్లించాల్సిందిగా తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.పోలవరం ప్రాజెక్టు అంచనాలను టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ రూ.55,548 కోట్లుగా నిర్ధారించిందన్నారు. వెంటనే దీనికి ఆమోదం తెలపాల్సిందిగా సీఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీని కోరారన్నారు..మంచి నీటి సరఫరా అంశాన్ని కుడా పోలవరం ప్రాజెక్టులో భాగంగా చూడాలని తెలిపారన్నారు.పోలవరం నిర్మాణ పనులు ఇప్పుడు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:23/03/23

DAY - SINGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 439468
2nd Prize Rs.7000/- 28661
3rd Prize Rs.3500/-
04169 19177 23980 30908 41652
47825 51414 60277 77286 84671
4th Prize Rs.200/-
0865 1255 2005 3012 3791 6198 6727
6741 7731 8543
5th Prize Rs.100/-
0234 0242 0904 1164 4056 4238 4599
6612 7328 8254
6th Prize Rs.50/-
0104 1973 3145 4096 6065 7790 9502
0199 2066 3180 4288 6191 7793 9517
0256 2124 3182 4346 6517 7827 9536
0696 2364 3314 4688 6795 8229 9620
0864 2481 3377 4708 6800 8247 9671
0995 2506 3439 4781 6847 8279 9756
1083 2646 3476 4822 6855 8328 9837
1109 2681 3480 5052 6877 8356 9844
1189 2782 3511 5124 7209 8482 9908
1225 2797 3514 5282 7285 8531 9928
1236 2812 3533 5480 7295 9079
1270 2815 3549 5487 7302 9296
1440 2816 3582 5811 7392 9375
1468 3006 3879 5912 7489 9384
1932 3115 3988 5963 7666 9394

DAY - KUIL SERIES Dr No:179
1st Prize Rs.100000/- 131826
2nd Prize Rs.7000/- 34532
3rd Prize Rs.3500/-
13240 24018 35390 46614 53775
73584 85831 88761 93195 98212
4th Prize Rs.200/-
1072 2228 3513 4115 4146 4198 4906
7038 7262 9548
5th Prize Rs.100/-
0162 1226 1448 1547 4297 4306 5126
6355 6533 7040
6th Prize Rs.50/-
0002 1626 3484 4863 6548 7561 9225
0079 1714 3528 4979 6556 7678 9243
0232 1839 3549 5168 6794 7865 9301
0311 1977 3557 5269 6839 8222 9471
0425 2064 3607 5394 6867 8306 9693
0590 2223 3688 5401 6871 8396 9721
0638 2386 3814 5511 6875 8419 9750
0737 2396 3820 5557 6992 8474 9770
0904 2668 3828 5596 7111 8496 9870
1024 2737 3942 5627 7259 8602 9982
1103 2964 4283 5660 7311 8629
1210 2967 4362 5720 7369 8787
1247 3158 4533 5736 7488 8876
1351 3313 4547 5853 7517 9059
1393 3459 4646 6177 7558 9171

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:23/03/23

DAY - ROSA SERIES Dr No:179
1st Prize Rs.100000/- 722732
2nd Prize Rs.7000/- 06332
3rd Prize Rs.3500/-
08430 09979 13836 20713 24145
37053 44598 82469 95270 97918
4th Prize Rs.200/-
0221 0342 0799 0809 2314 2443 2492
3984 7079 7363
5th Prize Rs.100/-
1415 2191 2375 2962 3437 4722 5593
5953 6925 7774
6th Prize Rs.50/-
0014 1320 2613 4063 5173 7246 8725
0148 1404 2719 4303 5203 7323 9009
0158 1418 2826 4371 5205 7398 9029
0252 1493 3178 4415 5459 7596 9057
0412 1626 3204 4520 5513 7644 9075
0530 1686 3224 4538 5544 7765 9397
0660 1912 3342 4551 5624 8135 9407
0774 1966 3377 4679 5629 8167 9491
0833 2011 3481 4797 5632 8267 9887
0870 2053 3535 4841 5897 8270 9930
0938 2216 3628 4900 6138 8290
1091 2255 3633 4908 6631 8312
1110 2270 3771 5023 6680 8322
1197 2274 3927 5030 7061 8345
1203 2557 3983 5035 7107 8435

DAY - DEAR SERIES Dr No:179
1st Prize Rs.100000/- 659137
2nd Prize Rs.7000/- 03653
3rd Prize Rs.3500/-
01673 06193 22781 26907 27096
28943 49705 56069 58713 72432
4th Prize Rs.200/-
1884 4699 5054 6592 6790 7010 7905
8229 8271 8627
5th Prize Rs.100/-
0398 1703 2143 3958 4463 4723 5345
6026 6313 8650
6th Prize Rs.50/-
0000 1575 3331 5029 6811 7733 8674
0031 1849 3340 5205 6836 7770 8827
0222 1889 3520 5259 6840 7811 9104
0275 1913 3559 5260 7011 7846 9204
0454 1921 3587 5398 7028 7939 9248
0624 2165 3735 5659 7107 7993 9370
0725 2279 3784 5865 7158 8102 9709
0873 2351 3995 6029 7289 8110 9778
0898 2454 4023 6128 7323 8125 9791
0903 2498 4070 6181 7425 8146 9925
1040 2959 4071 6202 7452 8175
1144 3078 4373 6442 7534 8346
1281 3084 4412 6516 7570 8385
1517 3139 4575 6633 7603 8559
1539 3320 4735 6708 7629 8614

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:23/03/23

DAY - THANGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 317804
2nd Prize Rs.7000/- 59821
3rd Prize Rs.3500/-
15706 23941 31124 37869 69991
75477 84145 84521 90085 90369
4th Prize Rs.200/-
0208 0962 1849 2293 3294 4743 5033
6003 7008 9981
5th Prize Rs.100/-
0098 0839 3171 7406 7623 7660 8237
8429 8859 9047
6th Prize Rs.50/-
0178 1810 3499 4637 5832 7528 8730
0291 1904 3720 4715 6105 7548 8823
0359 1982 3913 4998 6111 7655 8933
0394 2121 3963 5021 6140 7682 9001
0523 2132 3986 5064 6153 7744 9272
0630 2220 4004 5219 6263 7832 9361
0695 2234 4014 5434 6357 8048 9466
0723 2396 4059 5533 6501 8206 9480
0779 2448 4076 5600 6523 8209 9965
0846 2486 4120 5612 6742 8371 9975
1210 2550 4137 5647 6808 8513
1323 2551 4271 5663 6892 8614
1490 3242 4368 5759 7012 8665
1542 3270 4525 5815 7038 8667
1688 3366 4624 5828 7509 8680

DAY - VAIRAM SERIES Dr No:38
1st Prize Rs.50000/- 923981
2nd Prize Rs.7000/- 90559
3rd Prize Rs.3500/-
11841 19459 22007 26609 62662
75851 84323 94559 96989 97020
4th Prize Rs.200/-
0748 0770 1618 1925 6037 6285 6373
6924 7011 9992
5th Prize Rs.100/-
0068 0254 1567 1827 2381 2777 3676
4721 5138 6244
6th Prize Rs.50/-
0069 1510 3698 4528 6171 8333 9513
0286 1590 3709 4568 6667 8401 9613
0300 1691 3713 4589 6675 8416 9631
0338 1847 3716 4657 6926 8449 9671
0390 1993 3733 4946 7112 8673 9769
0576 2365 3999 4963 7188 8685 9810
0809 2411 4038 5028 7190 8699 9880
0873 2417 4103 5070 7214 8936 9881
0897 2489 4109 5343 7413 8965 9931
1056 2499 4151 5351 7637 9101 9984
1146 2719 4379 5514 7779 9134
1209 2908 4387 5656 8110 9152
1409 3064 4421 5702 8248 9203
1424 3509 4453 5792 8255 9207
1494 3611 4510 5980 8316 9466

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:23/03/23

DAY - NALLANERAM SERIES Dr No:179
1st Prize Rs.50000/- 761528
2nd Prize Rs.7000/- 16917
3rd Prize Rs.3500/-
04573 14808 15484 19085 23087
25235 58680 62950 70768 85736
4th Prize Rs.200/-
0402 1254 2241 4159 4958 6849 7168
7455 7951 9734
5th Prize Rs.100/-
0194 0700 1117 2145 3915 4176 4719
5176 8245 9763
6th Prize Rs.50/-
0111 1722 2803 4215 6084 7488 8569
0157 2001 2998 4236 6117 7629 8729
0196 2020 3017 4243 6126 7730 8946
0201 2072 3085 4696 6157 7798 9151
0292 2108 3099 4715 6174 7824 9448
0736 2128 3172 4726 6311 7839 9623
0762 2131 3265 4882 6458 7988 9653
0816 2256 3315 4923 6662 8052 9758
1064 2351 3371 5027 6683 8209 9898
1343 2355 3662 5296 6723 8332 9994
1376 2507 3809 5378 6749 8397
1417 2510 3883 5402 6782 8405
1506 2635 4160 5467 6874 8406
1578 2684 4180 5505 7194 8531
1651 2732 4200 5639 7348 8560

DAY - MANI SERIES Dr No:38
1st Prize Rs.50000/- 134753
2nd Prize Rs.7000/- 30072
3rd Prize Rs.3500/-
01382 03450 06134 10491 18278
59609 64449 74802 77599 84432
4th Prize Rs.200/-
0443 1372 1980 2542 2952 4750 5108
6063 6227 7639
5th Prize Rs.100/-
0309 0508 1194 2255 3212 3617 4383
6074 8735 9129
6th Prize Rs.50/-
0188 1651 3487 5511 7125 8139 9447
0197 1691 3524 5664 7163 8187 9450
0372 1768 3608 5934 7204 8263 9569
0444 1818 3640 6273 7304 8431 9624
0457 1858 4292 6275 7346 8459 9650
0478 2299 4336 6393 7432 8484 9690
0804 2468 4364 6415 7513 8498 9760
0808 2548 4440 6485 7557 8535 9808
1010 2698 4471 6496 7562 8597 9858
1128 2984 4566 6648 7603 8647 9943
1140 3015 4700 6694 7657 8758
1207 3147 4846 6733 7759 8818
1402 3367 5453 6925 7984 9022
1410 3452 5456 7022 8025 9216
1546 3459 5466 7092 8087 9316

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:23/03/23

DAY - KUMARAN SERIES Dr No:179
1st Prize Rs.50000/- 236185
2nd Prize Rs.7000/- 58871
3rd Prize Rs.3500/-
01311 04554 17036 64040 67954
73869 78118 78145 92643 96738
4th Prize Rs.200/-
0215 1504 1639 2417 3186 4789 5511
6231 7112 9941
5th Prize Rs.100/-
0273 0738 3146 3559 5411 7281 7820
8058 8227 8731
6th Prize Rs.50/-
0072 1335 3678 4913 6046 7455 8889
0170 1336 3714 4928 6135 7461 8987
0187 1588 3767 4949 6240 7492 8989
0242 1645 3927 4969 6246 7497 9037
0299 1895 3943 5071 6483 7639 9371
0338 2363 3945 5137 6575 7651 9404
0369 2640 4142 5204 6599 7695 9469
0390 2710 4205 5261 6783 7757 9496
0631 3029 4257 5435 6851 7844 9522
0679 3170 4290 5497 6926 8081 9559
0689 3199 4307 5512 7037 8300
0835 3508 4331 5570 7040 8341
0900 3528 4354 5986 7083 8422
1125 3618 4557 5991 7140 8523
1274 3655 4571 6038 7144 8673

DAY - VISHNU SERIES Dr No:179
1st Prize Rs.50000/- 442937
2nd Prize Rs.7000/- 36229
3rd Prize Rs.3500/-
03088 06364 14575 27573 34258
47794 63523 69718 69739 89894
4th Prize Rs.200/-
0418 1989 2659 3327 3761 3870 5169
5410 6079 6121
5th Prize Rs.100/-
0527 3398 3711 4995 5092 6618 6772
7358 8380 8858
6th Prize Rs.50/-
0047 1139 2771 3488 5726 7260 9126
0148 1298 2785 3513 5760 7429 9168
0168 1306 2984 3631 5832 7500 9265
0176 1430 3104 3707 5892 7502 9353
0462 1449 3121 3724 5917 7521 9510
0571 1785 3206 3864 6098 7653 9627
0606 1851 3263 3943 6208 7730 9647
0628 1894 3278 4119 6288 7855 9667
0648 2209 3284 4200 6360 7858 9854
0672 2231 3305 4233 6421 7877 9969
0828 2262 3324 4394 6429 7892
0902 2350 3333 4640 6443 8226
0927 2428 3438 5116 6556 8306
0939 2524 3445 5170 6968 8558
0955 2661 3482 5202 7071 8823

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:23/03/23

SWARNALAXMI SERIES Dr No:179
1st Prize Rs.50000/- 672749
2nd Prize Rs.7000/- 68210
3rd Prize Rs.3500/-
13695 14252 24270 35849 38257
46789 63689 71045 88563 90532
4th Prize Rs.200/-
0149 1688 2785 4041 4983 5363 6643
6736 8671 9471
5th Prize Rs.100/-
0559 3153 3226 4134 5027 6047 6762
6912 7181 9454
6th Prize Rs.50/-
0097 2052 3117 4581 5966 7370 9050
0104 2075 3133 4642 6165 7387 9069
0111 2210 3275 4659 6194 7434 9208
0253 2211 3288 4686 6331 7459 9212
0703 2299 3360 4836 6336 7487 9226
0729 2616 3642 4885 6353 7659 9234
0904 2660 3726 5063 6608 7751 9242
1254 2709 3737 5096 6634 7871 9307
1291 2718 3794 5097 6648 8070 9623
1450 2720 3855 5101 6859 8168 9646
1465 2854 4006 5143 6862 8371
1511 2855 4079 5147 7038 8379
1568 2862 4107 5823 7220 8564
1730 2979 4326 5831 7281 8876
1890 3027 4360 5887 7353 8927

DAY - LION SERIES Dr No:38
1st Prize Rs.50000/- 558694
2nd Prize Rs.7000/- 35768
3rd Prize Rs.3500/-
14784 15458 21468 36892 40647
46964 68854 74567 84682 96805
4th Prize Rs.200/-
0566 0679 2307 2360 3848 5643 6924
7195 8124 8664
5th Prize Rs.100/-
0640 1073 3382 3651 4232 4855 5915
7997 8924 9367
6th Prize Rs.50/-
0102 1836 2916 4306 5883 7492 9620
0199 1865 3066 4533 5887 7661 9748
0411 1991 3126 4676 5927 7743 9803
0517 2152 3260 4720 5951 7764 9805
0521 2189 3684 4787 6061 7769 9834
0748 2242 3692 4860 6187 7890 9843
0902 2256 3719 4873 6281 8107 9928
0947 2286 3760 5110 6330 8218 9929
0999 2353 3828 5114 6332 8237 9943
1251 2474 3861 5134 6594 8483 9952
1311 2554 3942 5442 6687 9128
1361 2644 4002 5494 6702 9315
1561 2665 4143 5588 6736 9330
1630 2828 4150 5736 7126 9507
1667 2879 4248 5848 7473 9523

# నిధుల కష్టాలు!

≫ చుట్టింది. ఈ ఫ్లయిఓవర్ పనులు 18నెలల్లో పూర్తిచేయాలని తిరుపతి స్మార్ట్‌సిటీకార్పొరేషన్, తిరుమల తిరుపతి దేవస్థానం సంయుక్తంగా ఒప్పందం చేసుకున్నాయి.ఇందులో తిరుమల తిరుపతి దేవస్థానం వాటాగా 458.28కోట్లు రూపాయలు, స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు నుండి 225.72 కోట్ల రూపాయలు నిధులు ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈఫ్లైఓవర్ నిర్మాణం ఆప్కాన్స్ సంస్థ టెండర్ చేజిక్కించుకుని పనులు మొదలు పెట్టింది.పూర్తిస్థాయిలో వారధిప్రతిపాదనల మేరకు 2020నాటికి ఈ ఫ్లయిఓవర్ తిరుపతి నగరంలో అందుబాటులోకి తీసుకురావలసి వుంది. గత రెండేళ్లు కరోనా ప్రభావంతో పనులు ముందుకు సాగలేదు. టిటిడి వాటాగా అందించాల్సిన నిధులు తాజాగా 25కోట్లు రూపాయలు విడుదల చేస్తూ టిటిడి పాలకమండలి ఆమోదించింది. ఇంకా టిటిడి వాటాలో మరో 100కోట్లు నిధులు విడుదల కావాల్సి ఉందనేది తెలుస్తోంది. ఈపనులపై టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు పర్యవేక్షిస్తున్న తిరుపతి నగరపాలకసంస్థ కమిషనర్ అనుపమఅంజలి పలు దఫాలుగా పరిశీలించారు.

# పశు ఔషధ కేంద్రాలు

≫ పథకంలో లబ్దిదారులుగా గుర్తిస్తామన్నారు. జనరిక్ ఔషద కేంద్రాల ఏర్పాటుకు రూ.4,63, 000 యూనిట్ ఖర్చుగా నిర్ధారించామని వాటిలో 75 శాతం ప్రభుత్వం అందిస్తుందని, లబ్దదారుని వాటగా 25శాతం చెల్లించవలసి ఉంటుందన్నారు. పశు ఔషద కేంద్రాలలో నాణ్యమైన పశువుల మందులను సరసమైన దరలకు అందిస్తునా న్నమన్నారు. ప్రతి జిల్లా పశు వైద్యశాలలో ఔషద కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని ప్రభుత్వమే కేటాయిస్తుందన్నారు.

ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్దిదారులచే పశు ఔషద కేంద్రాల కార్యాకలాపాలు నిర్వహిస్తామన్నారు. పశు వైద్యులు జనరిక్ మందులు మాత్రమే ప్రోత్సహించే విదంగా అవసరమైన సహకారాన్ని అందిస్తారన్నారు. జనరిక్ మందుల ప్రాముఖ్యత వినియోగంపై అవగాహన సదస్సులు నిర్వహించి పశు పోషకులకు, పెంపుడు జంతువుల యజమా నులకు అవగాహన కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం వెటర్నరి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌ను అధికారులతో కలిసి మంత్రి అప్పల రాజు పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ డా.ఆర్.అమరేంద్రకుమార్, అదనపు సంచాలకులు డా.పి. సత్యకుమారి, పశు సంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

**24-3-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తె ఉత్తరాభాద్ర
తదియ రా.07-22, అశ్వని మ.03-41
వర్జ్యం 11-44 ల 01-18
తిరిగి వర్జ్యం రా.01-19 ల 02-55
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్మహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

# డిప్యూటీ కలెక్టర్ల బదలీ

≫ నియమించారు. వెలిగొండ ప్రాజెక్టు భూసేకరణ విభాగం ఎస్‌డిసిగా ఎం.వెంకటేశ్వర్‌రావును నియమించారు. కె.ఆర్ పురం గిరిజన సంక్షేమశాఖ ఎస్‌డిసిగా జి.శ్రీనుకుమార్ బదిలీ అయ్యారు. ఏలూరు ఎపిఐఐసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా కె.బాబ్జి బదిలీ అయ్యారు. పులిచింతల ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్‌గా ఎ.శ్రీరామచంద్రమూర్తి నియమితులయ్యారు. కనిగిరి ఆర్‌డిఒగా టి.అజయ్‌కుమార్‌ను నియమించారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె హెచ్ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఎస్‌డిసిగా కె.సందీప్‌కుమార్ బదిలీ అయ్యారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ యూనిట్-1 డిప్యూటీ కలెక్టర్‌గా జి.మమ్మీ నియమితులయ్యారు. ఒంగోలు కెఆర్‌ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.వరకుమార్ నియమితులయ్యారు. శ్రీలక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం పెనుగంచిప్రోలు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా కె.రమేష్‌నాయుడును నియమించారు. ప్రకాశం జిల్లా డిఆర్‌ఒగా రామిశెట్టి శ్రీలతను నియమించారు. అక్కడ పనిచేస్తున్న బి.చిన్నఓబులేశును జిఎడిలో రిపోర్టు చేసుకోవాలని ఆదేశించారు. శ్రీశైలం ప్రాజెక్టు భూసేకరణ విభాగం స్పెషల్ కలెక్టర్‌గా ఎవి రామ్‌ప్రసాద్‌ను నియమించారు. పి.రోహిణిని మదనపల్లె తిరుమలకు బదిలీ చేశారు. సిహెచ్ రంగయ్యను విశాఖపట్టణం మెట్రోపాలిటిన్ రీజనల్ డెవలప్‌మెంట్ అథారటి సెక్రటరిగా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న టి.వేణుగోపాల్‌ను మాతృ సంస్థ సిసిఎల్ఎలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. బదిలీ అయిన డిప్యూటీ కలెక్టర్లంతా వెంటనే ఆయా పోస్టుల్లో బాధ్యతలు స్వీకరించాలని సిఎస్ బదిలీ ఉత్తర్వుల్లో ఆదేశించారు.

### వార్తాఫలం

**మేషం:** అనుకోని వార్తలు వింటారు. సామాన్య ధన లాభం పొందుతారు.

**వృషభం:** మానసికంగా చింతిస్తారు. ముఖ్యమైన పనుల్లో ఆటకాలుంటాయి.

**మిథునం:** వివాదాలకు అవకాశం. సంయమనం పాటించండి.

**కర్కాటకం:** ఆరోగ్య సమస్యలుంటాయి. కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.

**సింహం:** స్త్రీల వల్ల సమస్యలుంటాయి. ప్రతికూలతలున్నా పనులు పూర్తి చేస్తారు.

**కన్య:** రుణాలు తీరుస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**తుల:** ఖర్చులుంటాయి. మానసికంగా చింతిస్తారు. కుటుంబంలో కలతలు.

**వృశ్చికం:** శుభ కార్యాలకు హాజరవుతారు. మిత్రులతో ఉత్సాహంగా గడుస్తుంది.

**ధనుస్సు:** ధార్మిక చింతన అలవడుతుంది. దంపతుల మధ్య మనస్పర్థలు.

**మకరం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి శుభ యోగం.

**కుంభం:** ప్రముఖులను సందర్శిస్తారు. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**మీనం:** వృధా సంచారం చేస్తారు. ఉద్యోగులకు శుభయోగం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాహుల్‌కు రెండేళ్లు శిక్ష..

≫గాంధీ ఓ అనుచిత వ్యాఖ్య చేశారు. ప్రధాని మోడీతో పాటు లలిత్ మోడీ, నీరవ్ మోడీ వారి పేర్లను ఇందులో రాహుల్ ప్రస్తావించారు. ఈ వ్యవహారంపై ఆ తర్వాత రాహుల్‌పై పరువు నష్టం కేసులు నమోదయ్యాయి. వీటిపై సూరత్ కోర్టులో విచారణ జరిగింది.

ప్రధాని మోడీపై ఇంటిపేరుతో చేసిన వ్యాఖ్యల వ్యవహారం ద్వారా మోడీ ఇంటిపేరున్న తన పరువుకు నష్టం కలిగించారనే ఆరోపణలతో గుజరాత్ మాజీ మంత్రి, బిజెపి ఎమ్మెల్యే పూర్ణేష్ మోడీ ఫిర్యాదు చేశారు. రాహుల్‌పై ఐపిసి సెక్షన్ 499, 500 కింద చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు, సూరత్ కోర్టుకు ఆధారాలు సమర్పించారు. దీనిపై ఇప్పటికే విచారణ పూర్తి చేసిన సూరత్ కోర్టు, గురువారం తుది తీర్పు ప్రకటించింది. ఇందులో రాహుల్ గాంధీని దోషిగా నిర్ధారించిన సూరత్ కోర్టు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ హెచ్‌హెచ్ వర్మ ఆయనకు రెండేళ్ల జైలు శిక్షతో పాటు, రూ.1500 జరిమానా కూడా విధించింది.

మరోవైపు రాహుల్ గాంధీని ఈ కేసులో దోషిగా నిర్ధారించిన సూరత్ కోర్టు, అనంతరం ఆయన అభ్యర్థనపై బెయిల్ మంజూరు చేశారు. దీంతో ఆయనకు తాత్కాలిక ఊరట లభించినట్లయింది. సూరత్ కోర్టు తీర్పుపై రాహుల్ గాంధీ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించే అవకాశముంది.

# 6వ విజయంపై ఇస్రో శాస్త్రవేత్తల ధీమా


షార్ సెకండ్ లాంచ్ ప్యాడ్ వద్ద ఎల్‌విఎం3 రాకెట్

- ఎల్‌విఎం3-ఎం3 ప్రయోగానికి లాంచ్ రిహార్సల్స్
- నేడు షార్‌లో ఎంఆర్‌ఆర్ సమావేశం
- రేపు ఉదయం నుంచి షార్‌లో కౌంట్‌డౌన్
- వన్‌వెబ్ ఇండియా-2 మిషన్‌పై అందరి దృష్టి

**శ్రీహరికోట (తడ), మార్చి 23 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో భారత బాహుబలి రాకెట్ విద్యుత్ వెలుగుల మధ్య అంతరిక్షానికి ఎగిరేందుకు సిద్ధంగా ఉంది. ఇందుకు సంబంధించి గురువారం ఉదయం ఇస్రో శాస్త్రవేత్తలు లాంచ్ రిహార్సల్స్‌ను పూర్తి చేశారు.

శుక్రవారం కీలకమైన ఎంఆర్‌ఆర్ సమావేశం, లాంచ్ ఆథరైజేషన్ బోర్డు సమావేశాలు జరిపి రాకెట్ ఖచ్చితమైన ప్రయోగ సమయాన్ని నిర్ధారిస్తారు. ప్రస్తుతానికి ఆదివారం ఉదయం 9 గంటలకు షార్‌లోని రెండవ లాంచ్ ప్యాడ్ నుంచి రాకెట్‌ను ప్రయోగించాలని అంచనా వేశారు. ఇందుకు 24 గంటల ముందు అంటే శనివారం ఉదయం 9 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభిస్తారు. ఈ కౌంట్‌డౌన్‌లో రాకెట్‌లోని కోర్ స్టేజిలో 110 టన్నుల ద్రవ ఇంధనాన్ని నింపుతారు.

**643 టన్నుల బరువైన రాకెట్**

ఎల్‌విఎం3 రాకెట్ మూడు కీలక దశలను కలుపుకొని ఏకంగా 643 టన్నుల బరువు కలిగి ఉంది. మొత్తం 36 వన్‌వెబ్‌వారి ఉపగ్రహాల బరువు 5805 కిలోలుగా ఉంది. ఈ రాకెట్ ఐదు టన్నులు కన్నా బరువైన ఉపగ్రహాలను అంతరిక్షంలోకి మోసుకెళ్లడానికి భారత శాస్త్రవేత్తలు రూపొందించారు. ఇటువంటి భారీ బాహుబలి రాకెట్లను ఇప్పటికి ఐదింటిని విజయవంతంగా ప్రయోగించి ఉన్నారు. 6వ విజయం కోసం శాస్త్రవేత్తలు ఎల్‌విఎం3-ఎం3 రాకెట్‌గా దీన్ని రూపొందించారు. రాకెట్‌కు బలమైన రెండు ఘన ఇంధన స్ట్రాపాన్ మోటార్లు ఒక్కొక్కటి 200 టన్నులు బరువు కలిగి ఉంది. వీటి మధ్య దశలో ద్రవ ఇంధన మోటారు 110 టన్నులుగా ఉంది. మూడవ దశలో 25 టన్నుల క్రయోజనిక్ దశను ఏర్పాటు చేశారు. 43.5 మీటర్ల పొడవు కలిగిన ఈ ఎల్‌విఎం3 రాకెట్ నిటారుగా అంతరిక్షంలోకి దూసుకెళ్లడానికి అన్ని అవకాశాలు ఉన్నాయి. భారత శాస్త్రవేత్తలు వాణిజ్య లాభాలను కాంక్షించి వన్‌వెబ్ వారితో ఒప్పందం కుదుర్చుకొని ఈ ప్రయోగం చేపట్టారు.

**ఇది వన్‌వెబ్‌కు 18వ ప్రయోగం**

గత మూడేళ్లుగా యూకెకు చెందిన వన్‌వెబ్ సంస్థ ప్రపంచంలోని వివిధ అంతరిక్ష ప్రయోగ కేంద్రాల నుంచి తమ శాటిలైట్లను ప్రయోగించుకుంటోంది. ప్రస్తుతం ఎల్‌విఎం3 ద్వారా ప్రయోగిస్తున్న ఉపగ్రహాల శ్రేణి 18వ సారి జరుగుతుండటం విశేషం. భారత్‌తో ఒప్పందాలు కుదుర్చుకోవడమే ఒక మైల్‌స్టోన్‌గా వన్‌వెబ్‌వారు ఇదివరకే ప్రకటించి ఉన్నారు.

వన్‌వెబ్ జన్1 శాటిలైట్స్ ఇబ్బడిముబ్బడిగా అంతరిక్షంలో చేరి పలు దేశాలకు తమ సాంకేతిక ఫలితాలను కమర్షియల్‌గా అందించనున్నాయి. ఇదిలావుంటే ఈ రాకెట్ ప్రయోగం తర్వాత 1182 సెకన్లకు అంతరిక్షంలో ఉపగ్రహాలను విడిచిపెట్టేలా శాస్త్రవేత్తలు ప్రణాళికలు సిద్ధం చేసి ఉన్నారు. భూమికి 450 కిలోమీటర్ల దూరంలోని సర్క్యులర్ లోఎర్త్ ఆర్బిట్‌లో ఈ ఉపగ్రహాలను మన ఎల్‌విఎం3 రాకెట్ ప్రవేశపెట్టనుంది.



## నీట్ పిజి పరీక్షల్లో రాష్ట్రస్థాయి మూడో ర్యాంకులో డా.సుజి

**రాజవొమ్మంగి, మార్చి 23, ప్రభాతవార్త:** మార్చి ఐదో తేదీన జరిగిన ఆల్ ఇండియా నీట్ పిజి పరీక్షల్లో రాష్ట్రస్థాయి మూడో ర్యాంకును అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రి డా.సేవా సుజి సాధించారు. 2020సం.13 సెప్టెంబరు 13 తేదీన జెడ్డంగి పిహెచ్‌సి వైద్యాధికారిణిగా విధుల్లో చేరి 2సం.దాటి గిరిజనులకు ఆమె వైద్యసేవలను అందించారు. ఒకవైపు వైద్యసేవలు అందిస్తూ మరోవైపు పిజి పరీక్షలను వ్రాయడం జరిగింది. ప్రభుత్వ వైద్యసేవలు అందిస్తూ పిజి పరీక్షల్లో మూడో ర్యాంకు సాధించిన డా.సుజిని రెండో వైద్యాధికారిణి డా.యామినిప్రియదర్శిని, వైద్యసిబ్బంది అభినందనలు తెలిపారు. రాజవొమ్మంగి పిహెచ్‌సి డా.శ్రీదుర్గ, దుప్పిలిపాలెం పిహెచ్‌సి డా.షమలు కూడా నీట్ పిజి పరీక్షల్లో అర్హత సాధించారని సమాచారం. ఈకార్యక్రమంలో జెడ్డంగి హెల్త్‌ఎడ్యుకేటర్ సుధాకర్, యంపిహెచ్‌ఇఒ లక్ష్మణరావు, హెచ్‌వి రమణ, స్టాఫ్‌నర్స్‌లు సత్యవేణి, శిరీష, నాగలక్ష్మి, కంచెం శ్యామూల్ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# గురువుకు షోడశాభిషేకాలు



**శ్రీకాళహస్తి,మార్చి 23 ప్రభాతవార్త:** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు, అభిషేకాలకు అలరారుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారథ్యంలో పూజలు,అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో పరీక్షల కారణంగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు.

**ప్రతి దేవునికి అలంకారాలు,అభిషేకాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు.కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి ప్రదాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది.

**గురువుకు విశేషాలంకరణలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచిపోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది.

**దక్షిణామూర్తికి ప్రత్యేకాభిషేకాలు:**

ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు.ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు.ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారుతాపటం జరిపించారు.అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు,పెరుగు,పంచామృతం,చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో,స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్, ఎపిఆర్‌ఓ శ్రీనాథ్,శ్రీనివాసరాజు, సురేష్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.పూజలు,అభిషేకాలను ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారథ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

## కనకాంబరాలు, గులాబీలతో దుర్గమ్మకు పుష్పార్చనలు

**ఇంద్రకీలాద్రి, మార్చి 23, ప్రభాత'వార్త' :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో గురువారం వసంత నవరాత్రుల్లో రెండవ రోజు సందర్భంగా చిన్ని రాజగోపురం శ్రీ లక్ష్మి గణపతి స్వామివార్ల మందిరం ఎదురుగా అమ్మవారికి కనకాంబరాలు, ఎర్ర గులాబీలతో ప్రత్యేక పుష్పార్చనలు ఆలయ వైదిక సిబ్బంది ఆధ్వర్యములో శాస్త్రోక్తముగా అర్చకస్వాములు నిర్వహించారు. ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, పాలక మండలి సభ్యులు ఈ విశేష పుష్పార్చనలో పాల్గొన్నారు.

**నిత్యాన్నధాన పథకమునకు విరాళాలు :**

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన పథకమునకు తిరువూరుకు చెందిన గుడిమెట్ల లక్ష్మీ రవీంద్ర బాబు మరియు కుటుంబ సభ్యులు ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుకు రూ.1,01,116/-లు విరాళమును, విజయవాడకు చెందిన ఐ పూర్ణచంద్రరావు మరియు కుటుంబ సభ్యులు రూ.1,00,116/-లు విరాళమును ఆలయ అధికారులకు అందచేశారు. దాతలకు దర్శనానంతరం ఆలయ వేదపండితులు వేదాశీర్వచనంతో శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు.

# నీలకంఠేశ్వరుని ఆలయ ఆధునీకరణకు భూమి పూజ


ఆలయ జీర్ణోద్ధారణలోపాల్గొన్న అంజూరు శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మార్చి 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరునికి అనుబంధంగా నిర్వహిస్తున్న శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో గురువారం నీలకంఠేశ్వరస్వామి ఆలయం ఆధునీకరణ పనులకు భూమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రూ.40లక్షలతో నీలకంఠేశ్వరస్వామి ఆలయ జీర్ణోద్ధారణ చేపట్టారు. గత కొంతకాలంగా నిర్లక్ష్యానికి గురైన ఈ ఆలయంను బాగు చేయటానికి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులను పరుగులుతీయించారు. ఈ ఆలయ జీర్ణోద్దారణకు సూచించారు. ఆలయానికి అనుబంధంగా ఉన్న ఆలయాలను జీర్ణోద్ధారణ గావించి కుంభాభిషేకం చేయటానికి ఆయన ఏడాదిగా చర్యలు తీసుకున్నారు.ఈ ఆలయంలో మహా కుంభాభిషేకం నిర్వహించి సుమారు 30సంవత్సరాలు గడిచాయి. ఈ అంశాన్ని ఊరందూరుకు చెందిన అర్చకులు జనార్థన్ శర్మ ధర్మకర్తల మండలి చైర్మెన్ దృష్టికి తెచ్చారు. దాంతో ఆయన జీర్ణోద్ధారణకు ప్రతిపాదించారు.ఈ సమస్యను చైర్మెన్ శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డికి తెచ్చారు.

**ఆలయ ఆధునీకరణ:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఆలయాల జీర్ణోద్ధారణ కుంభాభిషేకాలు ధర్మకర్తల మండలి రెండేళ్ల వ్యవధిలో పూర్తి చేయాలని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు నిర్ణయించుకున్నారు.ఈ నేపథ్యంలో ఇప్పటికే పలు ఆలయాల జీర్ణోద్ధారణ గావించి కుంభాబిషేకాలుజరిపారు. ప్రస్తుతం రూ.4 కోట్లతో వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలను చేపట్టారు. ఆలయం లోపల ఫ్లోరింగ్ వేయటం, ఆలయ పైభాగంలో లీకేజీ నివారించి నూతన శ్లాబ్ ఏర్పాటు చేసారు.అలాగే ఆలయం ముందుభాగంలో ఉన్న ఆరుద్ర ఉత్సవ మండపాన్ని తొలగించి నూతనంగా పునర్నిర్మాణం చేయాలని ప్రతిపాదించారు. ఈ నెల 29న ఆరుద్ర ఉత్సవం దృష్ట్యా ఈ మండపం పనులను ఉత్సవం తరువాత నిర్వహించాలని నిర్ణయించారు. మూఢం రానున్న దృష్ట్యా భూమి పూజకార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుడతామని వివరించారు. ఈ పనులు పూర్తి చేసి పూజలు నిర్వహించుటకు ప్రణాళిక సిద్ధం చేసామన్నారు.ఈ కార్యక్రమాల్లో ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఇ రాజాపవన్ కళ్యాణ్,స్థపతి కుమార్, సబ్‌టెంపుల్ ఇన్‌చార్జి లక్ష్మయ్య, బాలాజి దేవస్థానం అర్చకులు జనార్ధన్‌శర్మ,గిరిస్వామి, గ్రామ పెద్దలు తులసీరాం రెడ్డి, పోలిరెడ్డి, చంద్రారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి,రామిరెడ్డి, కృష్ణయ్య, గోపిగౌడ్, నీలకంఠారెడ్డి, గురవయ్య, ధర్మయ్య, శ్రీనివాసులురెడ్డి, రామచంద్రా రెడ్డి, మురళి, రంగయ్య తదితరులుపాల్గొన్నారు.

## మద్రాసు హైకోర్టుకు తెలంగాణ, ఎపి న్యాయమూర్తుల బదలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి23:** తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ హైకోర్టులకు చెందిన ఇద్దరు న్యాయమూర్తులు బదిలీ అయ్యారు. ఈ మేరకు గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఏపీ హైకోర్టులో పనిచేస్తున్న న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్,తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దేవరాజు నాగార్జునను మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేసింది. అలాగే మద్రాస్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా జ్యుడిషియల్ అధికారి పీ వడమాలైని నియమించింది. ఈ మేరకు కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు ట్వీట్ చేశారు. గత ఏడాది నవంబర్‌లో ఇద్దరు న్యాయమూర్తులను బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది.

# 15యేళ్లు దాటిన ప్రభుత్వ వాహనాలు తుక్కు జాబితాలోకి

**విజయవాడ,మార్చి23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో 15 యేళ్లు దాటిన ప్రభుత్వ వాహనాలు ఏప్రిల్ ఒకటి నుంచి రోడ్డెక్కే పరిస్థితి లేదు.ఇవన్నీ నిబంధనలను అనుసరించి తుక్కు జాబితాలోకి చేరనున్నాయి.కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్ మేరకు రాష్ట్రంలో వచ్చే నెల ఒకటి నుంచి వాహనాల తుక్కు పాలసీ అమల్లోకి తీసుకుని వస్తున్నారు.ఇందులో భాగంగా ముందస్తుగా తొలుత ప్రభుత్వ శాఖల్లో ఉన్న వాహనాలను తుక్కు చేయనున్నారు. ఇలాంటివి ఏపీఎస్ఆర్టీసీతో కలిపి 440 ఉన్నట్లు లెక్క తేల్చారు.15 యేళ్లు దాటిన వాణిజ్య వాహనాలు,20 యేళ్లు దాటిన వ్యక్తిగత వాహనాల ఫిటెనెస్ టెస్ట్‌లో విఫలమైతే వాటిని తుక్కుగా మార్చే విధానాన్ని కేంద్రం అమలులోకి తీసుకుని వచ్చింది.ఇందులో భాగంగా తొలుత 15 యేళ్లు దాటిన ప్రభుత్వ వాహనాలన్నింటిని తుక్కు చేయనున్నారు.ఈ విధానానివీ వివిధ రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాలతో పాటు ఎపి సైతం సమ్మతం తెలిపింది. దీంతో అన్ని శాఖల వద్ద 15 యేళ్లు దాటిన వాహనాలు ఎన్ని ఉన్నాయనేది లెక్కలు తీసారు.రవాణా రికార్డుల ప్రకారం ప్రభుత్వ శాఖలు అన్నింటా కలిపి ఇప్పటి వరకు 37వేల వాహనాలు,15 యేళ్లు దాటాయి.దీనిపై అన్ని జిల్లాల్లో రవాణా శాఖ అధికారులతో పరిశీలన జరిపించారు.ఇందులో ఇప్పటికి 440 రోడ్లపై తిరుగుతున్నాయి దశాబ్దాలుగా వివిధ శాఖలు కొనుగోలు చేసిన వాహనాలను ఏళ్ళ తరబడి వినియోగించి తుక్కు చేసినప్పటికి రవాణాశాఖ వద్ద ఆ వివరాలు నమోదు చేయించలేదు,ఇప్పటి వరకు తెలిన 440 వాహనాల్లో 220 ఆర్టీసీ బస్సులు ఉన్నట్లు గుర్తించారు. ఇవన్ని ఈ నెలాఖరుతో పక్కన పెట్టనున్నారు.ఏపీఎస్ఆర్టీసీలోని కాలం చెల్లిన 220 బస్సుల్లో 8 డిపో గూడ్స్ ట్రాన్స్‌పోర్టు(డీజీటీ)లు ఉన్నాయి.మిగిలిన 212 బస్సుల్లో 93 విజయవాడ నగరంలో తిరుగుతున్న సిటి బస్సులే ఉన్నాయి. ఇవ్వన్నీ జెఎన్ఎన్‌యూఆర్ఎం పథకం కింద గతంలో కొనుగోలు చేసిన సిఎన్‌జీతో నడిచే నడిచే బస్సులే! మిగిలినవి రాష్ట్రంలో వివిధ డిపోల పరిధిలో ఉన్న గ్రామీణ సర్వీసులు పల్లె వెలుగు బస్సు సర్వీసులుగా నిర్ధారించారు.వీటి స్థానంల 12 నుంచి 13 లక్షల కిలోమీటర్లు తిరిగిన వివిధ ఎక్స్‌ప్రెస్,డీలక్స్ బస్సులను సిటీ, పల్లె వెలుగు సర్వీసులుగా మార్చు చేసి నడిపేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. వాణిజ్య, వ్యక్తిగత వాహనాలను తుక్కు పాలసీ ఎప్పటి నుంచి అమలులోకి వస్తుందనే అంశంపై ఇంకా స్పష్టత రావాల్సివుంది.దీనికి కేంద్రం నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంటుందని,ఆ తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తుందని అధికారులు చెబుతున్నారు.



# రాములోరి కల్యాణానికి ముస్తాబవుతున్న ఏకశిలానగరం

## కల్యాణ వేదిక వద్ద వేగంగా పనులు

### భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగినచర్యలు

**ఒంటిమిట్ట, మార్చి23 ప్రభాతవార్త:** ఏప్రిల్ 5నజరిగే సీతారాముల కల్యాణానికి ఏకశిలానగరం ముస్తాబవుతున్నది. ఆందుకు తగిన విధంగా పనులు వేగవంతంగా సాగుతున్నయి. ఈనెల 30నుంచి కోదండరాముని బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతున్నయి. ఏప్రిల్ 9వరకు ఉత్సవాలు జరగనున్నాయి. ఉత్సవాల సందర్బంగా టిటిడి అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. కల్యాణ వేదిక వద్ద బారీగా ఏర్పట్లు చేస్తున్నరు. కల్యాణ వేదిక ముందుగావి విఐపి గ్యాలరీని ఏర్పటు చేస్తున్నారు. వేదిక ముందుబాగంలో క్యూలైన్‌లు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలాగే ఆలయం వద్ద బారీగా చలువ పందిళ్ళిలు ఏర్పటు చేస్తున్నారు.

ఆలాగే ఆలయంలోపల జర్మన్ షెడ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. ఇవివలన ఎంత గాలివీచినా, వర్షం పడినా ఎలాంటి ప్రమాదం భక్తులకు జరగదు. ఆందుకు ప్రత్యేకంగా వీటిని ఆలయంలోపల ఏర్పాటు చేశారు. ఉత్సవాలు ప్రారంభం నుంచి భక్తులకు ఆన్నదాన కార్యక్రమాన్ని మండలానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్, సిద్దవటం మార్కెట్ కమిటి చైర్మన్ ముమ్మడి శ్రీధర్‌రెడ్డి ఏర్పాటు చేస్తున్నారు. ఆలాగే కాల్యాణం రోజున వేదక వద్ద రాజంపేట ఎమ్మేల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి వారి సోదరులు ఆన్నదాన కార్యక్రమన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఆలాగే టిటిడి వారు కల్యాణ వేదిక వద్ద భక్తులకు ప్రసాదాలు, మజ్జిగ, నీళ్ల ప్యాకెట్‌లు పంపిణి చేస్తున్నారు. కల్యాణానికి సుమారు లక్ష మంది భక్తులు విచ్చేస్తారని ఆంచనాతో టిటిడి ఆధికారులు ఆందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలాగే కాల్యాణ వేదికను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా ఆలంకిరించనున్నారు. ఆలయం వద్దకూడా విద్యుత్ దీపాలలో ఆలయాన్ని ఆలంకరిస్తున్నరు.

స్వర్గమే ఒంటిమిట్టకు వచ్చిందా ఆనేవిధంగా ఈ ఏడాది విద్యుత్, వివిధ ప్రాంతాల నుంచి తెప్పిస్తున్న పూలతో ఆలంకరించినున్నారు. ఇప్పటకే టిటిడి ఈవో ధర్మారెడ్డి, జిల్లా కలెక్టర్ విజయ రామరాజు,జిల్లా ఎస్పీఆన్బురాజన్, టిటిడి జెఈవో వీరబ్రహ్మం, జిల్లాలోని పలువురూ ఆధికారులు ఉత్సవాలపై సమీక్ష నిర్వహించారు. తిరిగి శనివారంమరోసారి ఇఒ, కలెక్టర్ తదితర ఆధికారులు ఒంటిమిట్ట ఉత్సవాలపై సమీక్ష చేయున్నట్లు తెలిసింది.ఈ ఏడాది సుమారు 4వేలమంది పోలీసు సిబ్బందితో కల్యాణం రోజున బందోబస్తు ఏర్పటు చేస్తున్నట్లు జిల్లా పోలీసు ఆదికారి ఆన్బురాజన్ తెలిపి యున్నరు. కాల్యాణానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విచ్చేస్తున్నట్లు ఆదికారులు తెలిపారు. ఆందుకుతగిన విధంగా బందోబస్తును ఏర్పటు చేస్తున్నరు.

ఇప్పటికే ఉత్సవాల ఏర్పట్లు దాదాపు 80 శాతం పూర్తి ఆయ్యాయి, మిగిలిన పనులు త్వరలోనే పూర్తి చేస్తామని టిటిడి ఆదికారులు తెలిపారు. ప్రతి రోజు టిటిడి జెఇఒ వీరబ్రహ్మం ఆధికారులతో ఏర్పాట్లు పై చర్చిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది ఉత్సవాలను ఘనంగానిర్వహించేందుకు టిటిడి ఆదికారులుకృషి చేస్తున్నారు.



# 30న శ్రీరామనవమి ఆస్థానం

## 31న పట్టాభిషేకం

**తిరుమల,మార్చి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్రమూర్తి కలియుగంలో శ్రీవేంకటేశ్వరునిగా ఆవిర్భవించారనే పురాణగ్రంధాల ఆధారంగా తిరుమలలో శ్రీరామ నవమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. ఈనెల 30వతేదీ వెంకన్న ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం, 31న శ్రీరామ పట్టాభిషేకం మహోత్సవాలు వేడుకగా నిర్వహించనున్నారు.

30వతేదీ గురువారం ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు రంగనాయకుల మండపంలో శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామ చంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరు మంజనం జరిపిస్తారు. ఇందులో పాలు, పెరుగు,తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేకం చేస్తారు. సాయంత్రం 6.30గంటల నుంచి 8వరకు హనుమంతవాహనసేవ తిరుమ లలో వైభవంగా జరగనుంది. ఆ తరువాత 30వతేదీ రాత్రి 9గంటల నుంచి 10గంటలవరకు బంగారు వాకిలిలో శ్రీరామనవమి ఆస్థానం జరుగుతుంది. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం సహస్రదీపాలంకారసేవ రద్దయ్యింది.31వతేదీ శుక్రవారం రాత్రి 8గంటల నుంచి 9గంటల వరకు బంగారువాకిలిలో ఆలయ అర్చకులు శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తారు.

# చైనాలో అద్దెకు గర్ల్ ఫ్రెండ్స్!

**బీజింగ్, మార్చి 23:** చైనాలో అద్దెకు గర్ల్ ఫ్రెండ్స్‌ను ఏర్పాటు చేసే ఏజీన్సీలు పని చేస్తున్నాయి. ఆ దేశ యువకులు వివాహాలు ఆలస్యంగా చేసుకుంటున్నారు. వారి తల్లిదండ్రులు పెళ్లిళ్ల గురించి ఒత్తిడి చేస్తుండటంతో యువకులు ఈ అడ్డదారిలో వెళ్తున్నారు. ఏజెన్సీల ద్వారా పరిచయమైన గర్ల్ ఫ్రెండ్స్‌ను తమ తల్లిదండ్రులకు చూపిస్తూ పెళ్లిళ్లను వాయిదా వేయిస్తున్నారు. ఓ మీడియా ప్రతినిధి చేపట్టిన స్టింగ్ ఆపరేషన్ ద్వారా ఈ అద్దె గర్ల్‌ఫ్రెండ్స్ వ్యవహారం వెలుగు చూసింది. గర్ల్ ఫ్రెండ్స్‌గా నటించేందుకు అక్కడి యువతులు భారీగానే డిమాండ్ చేస్తున్నారు. రోజుకు దాదాపు 1000 యువాన్లు (145 డాలర్లు) తీసుకుంటున్నారు. చాలీచాలని ఉద్యోగాలు చేసే వేలాదిమంది యువతులు పార్ట్‌టైంగా ఈ సైడ్ బిజినెస్ చేస్తున్నారు.

అమెరికా తర్వాత అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా చైనాకు పేరుంది. అలాంటిచోట యువతులు అద్దెకు గర్ల్‌ఫ్రెండ్స్‌గా నటించాల్సిన దుస్థితి ఏర్పడటం ఆలోచించాల్సిన విషయమే.

# శిశు సంరక్షణ లీవ్‌లలో మార్పులు, మహిళల హర్షం

**విజయవాడ,మార్చి23,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళా ఉద్యోగులకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి మంచివార్తను తెలిపారు.మహిళా ఉద్యోగులకు 180రోజుల చైల్డ్‌కేర్ లీవ్ ఉంటుంది. ఇప్పటి వరకు పిల్లలకు 18 ఏళ్ల వయస్సు వచ్చే వరకు మాత్రమే ఉపయోగించుకోవాలనే నిబంధన ఉంది. ఒక వేళ పిల్లలు దివ్యాంగులైతే,వారికి 22 ఏళ్ల వయస్సు వచ్చే వరకు ఈ లీవ్‌ను ఉపయోగించుకునే సదుపాయం ఉంది.ఇప్పుడు సీఎం జగన్ ఈ నిబంధనను తీసేసింది. సర్వీస్ టైమ్‌లో ఎప్పుడైనా వినియోగించుకునే విధంగా అవకాశం కల్పించాలని సిఎం జగన్ ఆదేశించారు.మహిళా ఉద్యోగులకు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశం సంతోషాన్ని కలిగిస్తోంది. గతంలో 60 రోజులు వున్న శిశు సంరక్షణ సెలవులను సిఎం జగన్ ప్రభుత్వం 180 రోజులకు పెంచింది. అంతేకాకుండా అవివాహితుడు (లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉన్నవారు),భార్య చనిపోయిన పురుషుడు, విడాకులు తీసుకున్న వ్యక్తి, ఒంటరి పురుషఉద్యోగులకు చైల్డ్‌కేర్ లీవ్ మంజూరు చేయబడుతుంది. ఇక ప్రైవేటు పాఠశాలల రెన్యూవల్ ఆఫ్ రికగ్నైజేషన్‌ను ఎనిమిదేళ్లకు పెంచి ఉత్తర్వులు ఇవ్వాలని అధికారులను సిఎం జగన్ ఆదేశించారు. సిఎం జగన్‌ను ఇటీవల ఉపాధ్యాయ ఎమ్మెల్సీలుగా ఎన్నికైన ఎంపీ రామచంద్రారెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి, ఎమ్మెల్సీ కల్పలత, సిఎం జగన్‌నుకలిసి ఈసమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు, వారితోపాటు పలు ఉద్యోగ సంఘాలు సిఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్లారు. ఈసమస్యను పరిష్కరించడంతో పాటుగా తదనుగుణంగా సిఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
LENIN CENTRE, GOVERNORPET, VIJAYAWADA-520002(A.P.)
E Procurement Tender Notice
NIT No. 29/MAU61-USI0TT(SECW)/2/2022-TT 21.03.2023
Name of Work: "Providing Noise barriers on both sides of flyover in VR Siddhartha Engineering College, Kanuru, Vijayawada" ECV - Rs.75,57,200/-.
The bid can be downloaded on AP e-procurement portal from 24.03.2023 to 11.04.2023 up to 14.00 Hrs. Due date for submission of Bid 11.04.2023 up to 15.00 Hrs. Technical bid opening 11.04.2023 @16.00Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in
Sd/- Commissioner, APCRDA,Vijayawada.

వార్త


మనిషి తలదాచుకోవడానికి తాటాకైనా, బంగారు రేకయినా ఒకటే.

-సెనెకా

# అప్రమత్తతే పరమౌషధం!

జాగ్రత్తలు తీసుకోవడానికి, భయపడడానికి చాలా వ్యత్యాసంఉంది. జాగ్రత్తల పేరుతో భయపెట్టడం, భయపడడం ఏ మాత్రం సమంజసంకాదు. ఇప్పటికే మూడు దఫాలుగా యావత్ మానవాళి జీవనాన్ని చిన్నాభిన్నం చేసిన కరోనా రక్కసి నాలుగోసారి దాడిచేసే ప్రమాదం పొంచి ఉన్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయి. దాన్ని ఎదుర్కొనేందుకు అందరూ సంసిద్ధంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరికలు జారీచేసింది. దేశంలో కరోనా కేసులు పెరుగుతుండడంతో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన ఢిల్లీలో అత్యవసర సమావేశం బుధవారం నాడు జరిగింది. గత రెండు రోజుల్లో వెయ్యికిపైగా కేసులు నమోదుకావడం, కరోనా ఉపవేరియంట్‌తోపాటు ఇన్‌ఫ్లుంజియ కేసులు నమోదు అవుతుండడంతో ఆరోగ్యశాఖ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను అప్రమత్తం చేసింది. కొత్తగా 1134 కేసులు నమోదు కావడంతో ప్రస్తుతం భారత్‌లో మొత్తం కేసులు ఏడువేలకుపైగా నమోదయ్యాయి. తాజాగా దేశంలో ఐదు మరణాలు సంభవించాయి. ప్రధానంగా ఛత్తీస్‌గఢ్, ఢిల్లీ, గుజరాత్, మహారాష్ట్ర, కేరళ, తదితర రాష్ట్రాల్లో ఈ వైరస్ మరణాలు చోటుచేసుకుంటున్నాయి. వైరస్ ఉధృతిని కట్టడి చేసేందుకు ఆరోగ్యశాఖ చేపట్టిన విధానాలు, ప్రణాళికపై ప్రధానమంత్రి సమగ్ర నివేదికను తీసుకున్నారు. అయినా వైరస్ పెరుగుతుండడంతో మరింత కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాలని ఆయా రాష్ట్రాలను అందుకు అనుగుణంగా ముందుగానే హెచ్చరించాలని సూచించారు. మాస్క్‌ధారణ వంటి కొవిడ్ ప్రమాణాలు విధిగా పాటించేటట్లు చర్యలు చేపట్టాలని, అవసరమైన వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని కూడా ప్రధానమంత్రి స్పష్టం చేశారు. కొన్ని రాష్ట్రాల్లో డెల్టావైరస్ విస్తరిస్తున్నట్లు కూడా సమాచారం. అయితే కరోనా వైరస్ గతంలోలాగా మళ్లీ ప్రమాద ఘంటికలు మోగిస్తే దాన్ని అడ్డుకునేందుకు అవసరమైన సిబ్బంది కానీ, మౌలిక వసతులు కానీ ఇప్పటికీ లేవనేది కాదనలేని వాస్తవం. ఎందుకోఏమోకానీ స్వాతంత్ర్య వచ్చినప్పటి నుంచి వైద్యరంగానికి పాలకులు అవసరం మేరకు నిధులు కేటాయించి, మౌలిక వసతులు కల్పించడంలోనూ విఫలమయ్యారనే చెప్పొచ్చు. రెండోదశ కరోనా వ్యాప్తి చెందినప్పుడు కనీసం ప్రాణవాయువు అందక ఎందరి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయంటే మనవైద్య వ్యవస్థ ఎలాంటి పరిస్థితుల్లో ఉందో చెప్పకనే చెబుతుంది. వైద్యం సంగతి దేవుడెరుగు. కనీసం వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం కూడా పాలకులు విఫలమవుతున్నారు. కరోనా లాంటి వైరస్‌లే కాదు గుండెజబ్బులు, వీటన్నింటికి మించి కేన్సర్‌వ్యాధి రానురాను ప్రజారోగ్యంపై ఊహించని విధంగా దాడిచేస్తున్నది. కరోనా కంటే ఈ కేన్సర్ వల్లనే ఎక్కువమంది మరణిస్తున్నారని వైద్య నిపుణులే అంగీకరిస్తున్నారు. ఇటీవల గుండెజబ్బులు కూడా బాగా పెరిగిపోయాయి. ఇరవై, ముప్ఫైవయసులో ఉన్న యువకులు కూడా ఈ గుండెపోట్లతో ఎక్కడికక్కడ కూలిపోతున్నారు. సాధారణ ప్రజలకన్నా నిత్యం సిగరెట్లు, బీడీలు, చుట్టా తదితర పొగాకు ఉత్పత్తులను వినియోగించే వారిలోనే కరోనా, కేన్సర్ వ్యాధులు వ్యాప్తిచెంది ప్రాణాలు హరిస్తున్నాయని వైద్యనిపుణులు వివరిస్తున్నారు. కరోనా రాకముందు పొగతాగడం వల్ల ప్రపంచవ్యాప్తంగా యేటా ఎనభైలక్షల మందికిపైగా మరణిస్తున్నారని ప్రపంచఆరోగ్య సంస్థ ప్రకటించింది. పొగతాగేవారేకాదు వారు పీల్చివదిలేసిన సిగరెట్ పొగను పీల్చినవారు అధికసంఖ్యలోనే రోగాలబారినపడి మరణిస్తున్నారు. ఇలా పరోక్షంగాదాదాపు పదిలక్షల మందికిపైగా మరణిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కలే వెల్లడిస్తున్నాయి. ఈ పొగాకు ఉత్పత్తులను పూర్తిగా నిషేధించాలని ఏనాటినుంచో ప్రయత్నాలు జరుగుతున్నా అవి కార్యరూపం దాల్చడం లేదు. అలాని ఈ పొగాకు ఉత్పత్తుల నిషేధంవిషయంలో చర్యలు తీసుకోవడం లేదని చెప్పడంలేదు. చట్టాలు చేస్తున్నారు. కానీ వాటి అమలు గురించి పట్టించుకోవడం లేదు. అసలు చట్టాలు చేసేందుకు ఇలాంటి విషయాల్లో సమగ్రమైన అధ్యయనం చేసి తాము చేసే చట్టాలవల్ల ఎవరికి నష్టం, మరెవరికి ఉపయోగం, నష్టపోయినవారిని ఎలాఆదుకోవాలి? అమలులో సాధకబాధకాలు, సాధ్యాసాధ్యాలు, అసలు ఆ చట్టాన్ని అమలుచేసే సామర్థ్యం, అందుకు తగిన సిబ్బంది ఉందా తదితర అంశాలు పరిశీలించి చట్టంచేయాలి. బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడం నిషేధిస్తూ కేంద్రప్రభుత్వంఏనాడో చేసిన చట్టం ఇప్పటికీ అమలుకు నోచుకోలేదనే చెప్పొచ్చు. భారతదేశానికి సంబంధించి ఇరవైకోట్ల మందికిపైగా పొగాకు ఉత్పత్తులకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువమంది ఉన్నారు. బీడీలు, సిగరేట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్లలోపు వయస్సున్నవారిలోనే ఇది ఆరంభం కావడం ఆందోళన కలిగించేఅంశం. 2030 నాటికి యేటా ఇరవైఐదులక్షల మందికిపైగా ఈవ్యసనానికి బలికాకతప్పదని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. సిగరెట్‌పొగలో 4,800ప్రమాదకర విషవాయువులు ఉన్నట్లు గుర్తించారు. ఇవి అనేక రోగాలకు కారణమవుతున్నాయి. దేశంలో మంచినీరు దొరకని ప్రదేశాలున్నాయేమోకానీ సిగరెట్లు, బీడీలు దొరకని గ్రామాలు లేవు. యేటా పొగాకు పరిశ్రమ పైకోట్లాది రూపాయలు వ్యాపారం జరుగుతున్నది. పొగాకుపై ఆధారపడి దాదాపు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో నాలుగున్నరకోట్ల మందికిపైగా జీవనం సాగిస్తున్నారు. వారికి ముందుగా ప్రత్యామ్నాయం చూపాలి. అవేమీపట్టించుకోకుండా చట్టాలు చేసిచేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు. అంతేకాదు ప్రజల్లో ధూమపానంవల్ల జరిగేనష్టాల గురించి కూడా అవగాహన కల్పించాలి. అలాగే కరోనా, కేన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధుల బారినపడకుండా ప్రజలే స్వచ్ఛందంగా అప్రమత్తంగా ఉండాలి.

నీ ప్రతిమాటను, ప్రతి చర్యను అభినందించేవారు విశ్వసనీయులని భావించకు, నీ లోపాలను అభిమానంతో తెలియచేస్పేవారే నీ అభిమానులని తెలుసుకో.



సోక్రటీస్

మనకు నచ్చినవాళ్లు అన్నిట్లో మంచివాళ్లని, నచ్చనివాళ్లు దేనిలోనూ మంచి వారు కాదని అనుకోవడమే సాధారణంగా అందరం చేసే పొరపాటు.



జార్జిసెవిల్

## ప్రజావాక్కు



### అవగాహన అవసరం

**సామాన్య**ప్రజలు ఇప్పుడు ఎదుర్కొంటున్న అత్యంత సాధారణ సమస్య అప్పుతీసుకోవడం. అప్పు ఇవ్వడం, ప్రామిసరీ నోట్లు వీటిపట్ల ప్రజలకు సరైనఅవగాహన ఉండటంలేదు. గ్యారంటీ, వారంటీ షూరిటీ మొదలైన పదాలను చదువుకున్న వాళ్లు సైతం అర్థం చేసుకోలేకపోతున్నారు. చిట్‌ఫండ్స్ కంపెనీలతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. మోసపోతున్నారు. కోర్టులు తీర్పులుచిత్రవిచిత్రంగా అనిపిస్తూ ఉన్నాయి. గ్రామాలలో నిరక్షరాస్యులుఎవరివద్దనైనా అప్పుగా ధనం తీసుకుంటే లైసెన్సుడ్ లేఖరి అనే వారిచేత ప్రామిసరీ నోటు రాయించి రెవెన్యూ స్టాంప్ అతికించి తీసుకున్న వ్యక్తి వేలిముద్ర లేదా సంతకం చేసినతర్వాత లైసెన్సుడు లేఖరి చదవగా ఇరుపార్టీలు వినాలి. దస్తూరిగా అందరికి అర్థమయ్యే విధంగా రాయాలి. కానీ అలా జరగడం లేదు. సాక్షాలు పనికొచ్చే విధంగా డబ్బులు ఇచ్చి పుచ్చుకునేసందర్భంలో వీడియోలు తీయడం ఆ వీడియోలను కోర్టులకు ప్రొడ్యూస్ చేయడం లాంటివి వాటిపై సరైన అవగాహన కల్పించాల్సిన బాధ్యత పాలకులది.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### రైతులను ముంచిన అకాల వర్షాలు

**తెలంగాణలో** అకాలవర్షాలు మరోసారి రైతులను ముంచాయి. పలు జిల్లాల్లో కురిసిన వర్షాలు రైతులకు నష్టాలు మిగిల్చాయి. గతఖరీఫ్ సీజన్‌లో అకాల వర్షాలతో ధాన్యం తడిచిపోవడంతో అన్నదాతలు నష్టపోయారు. పంటల దిగుబడులుతగ్గిపోవడంతో దిగులుతో ఉన్న రైతులపై రబీ సీజన్‌లో కురుస్తున్న వర్షాలు కంటిమీద కునుకులేకుండా చేశాయి. ఈదురుగాలులతో కూడిన వర్షాలకు కొన్ని చోట్ల భారీ వృక్షాలు నేలకూలాయి. మిర్చి, మామిడి, మొక్కజొన్న వివిధరకాల కూరగాయల పంటలపైఅకాల వర్షాలు తీవ్ర ప్రభావం చూపాయి. ప్రభుత్వం స్పందించి రైతులకు తగిన నష్టపరిహారాన్ని అందించాల్సిన బాధ్యత ఉంది.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### దళిత సొసైటీలు ఏర్పాటు చేయాలి

**డాక్టర్‌బి.ఆర్** అంబేద్కర్ జన్మదినోత్సవం ఏప్రిల్ 14 పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలో దళిత నిరుద్యోగులకు, దళిత యువకులకు ఉపాధి మార్గం, ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి గాను సాంఘిక సంక్షేమ శాఖ, దళిత సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలు వయసు కలిగిన వారిని దళిత సొసైటీలుగా ఏర్పాటు చేయాలి

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ఉద్దానం కిడ్నీ సమస్య

**గతపాతికేళ్లుగా** శ్రీకాకుళం జిల్లా ఉద్దాన ప్రాంతం కిడ్నీ వ్యాధులతో, మరణాలతో సతమతమవుతోంది. ఈ ప్రాంతవాసులు నిత్యంపేదరికంతో పొట్టకూటికోసం దేశవిదేశాలకు వలసపోతున్నారు. కిడ్నీ వ్యాధుల బారిన పడి వేల సంఖ్యలో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అక్కడ ఏ గ్రామాన్ని పలకరించినా ఏడు సంవత్సరాల వయసు నుండి 60 సంవత్సరాలపైబడిన వారి వరకు స్త్రీ పురుష బేధం లేకుండా నిత్యంకిడ్నీ వ్యాధిగ్రస్తులతో అట్టుడుకిపోతోంది. అటు ఇచ్ఛాపురంనుండి ఇటు టెక్కలి మండలం వరకు ఉద్దానం గ్రామాలలో ఈ సమస్య తీవ్రంగా ఉంది. గత 25సంవత్సరాలలో దాదాపు 35వేల మరణాలు సంభవించాయని సర్వేలు చెబుతున్నాయి. ప్రభుత్వం స్పందించి కవిటి, సోంపేట, హరిపురం, పలాస, టెక్కలి, పాలకొండలలో డయాలసిస్‌కేంద్రాలు నెలకొల్పి అక్కడ పూర్తిస్థాయిలో వైద్యులను నియమించాలి. ఈ వ్యాధిబారినపడకుండా తగుచర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.సాయిరుత్విక్, శ్రీకాకుళం

### సజ్జల వ్యాఖ్యలు సరికాదు!

**శాసన మండలి** పట్టభద్రుల నియోజకవర్గాల్లో పరాజయంతో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు అభ్యంతకరంగా ఉన్నాయి. ఓటమి జీర్ణించుకోలేక, హుందాతనం లోపించి ప్రతిపక్ష నేత చంద్రబాబు వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారంటూ మాట్లాడడం ఎన్నికల విధి నిర్వహణలో ఉన్న అధికారులకు బురద పూయడమే. దొంగ ఓటర్ల నమోదు నుంచి ఓటింగ్, లెక్కింపు ప్రక్రియలో జోక్యం చేసుకోవడం, గెలుపొందిన అభ్యర్థికి డిక్లరేషన్ ఇవ్వకుండా అడ్డుపడిన వైనం ఆయనవ్యాఖ్యలతో ధృవపడింది. అధికారంలో ఉన్నామా అన్న అనుమానం కలుగుతుందనడమే వారిదుర్బుద్ధికి అధికార దుర్వినియోగానికి సజీవసాక్ష్యం. ఈపోకడలకు తెరదించకపోతే అధికారంలో ఉన్నవారు తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### విద్యార్థులకు రాగిజావ

**ఎపిలోని** అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా విద్యార్థులకురాగిజావ అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ వారి సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లోని అందరు విద్యార్థులకు వారానికి మూడు రోజులు మంగళ, గురు, శనివారాలలో ఉదయం వేళ 10గ్రాములచొప్పున రాగిపిండి, బెల్లంతో తయారు చేసిన 150 మిల్లీలీటర్ల రాగిజావఅందించనున్నారు. విద్యార్థుల హాజరు శాతం కూడా మెరుగవుతుంది.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మాటల్లోనే గ్రామాల అభివృద్ధి!

**ప్రజలు వ్యక్తిగత ఆదాయం పెంపుకోసం చూస్తూ సామాజిక ఆస్తుల వృద్ధి నాణ్యతపై పెద్దగా చైతన్యం ప్రదర్శించడం లేదు. బడ్జెట్లో సింహభాగం సంక్షేమానికి వెళుతుండడం వల్ల ప్రభుత్వాలు కూడా సామాజిక అభివృద్ధిపై చాలీచాలని నిధులు వెచ్చిస్తున్నాయి. ఈ అసమగ్రాభివృద్ధి దీర్ఘకాలంలో ప్రజల జీవన నాణ్యతపై ప్రభావం చూపుతుంది. సుస్థిర, సమగ్ర అభివృద్ధి కోసం వచ్చే సంవత్సరాలలో పాలకులు అభివృద్ధి పట్ల తమ దృష్టి కోణాన్ని మార్చుకోవాలి. సంక్షేమం పేరుతో అభివృద్ధికి ఆటంకంకలగకుండా చూడాలి. 5జి యుగంలో కూడా ఇంకా పక్కా రోడ్లు, మురుగు నీటి సదుపాయాలు లేవు అంటే ఇది సమగ్ర అభివృద్ధికాదేమో.**



తండా ప్రభాకర్ గౌడ్

తెలంగాణ ఏర్పాటుకు ముందు ఆ తర్వాత కూడా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో జరుగుతున్న సామాజిక అభివృద్ధిలో సరైన దృష్టి కోణం లోపిస్తున్నది. నేడు ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో అభివృద్ధి, పరిశోధన పరుగులు పెడుతోంది. కొత్త ఆవిష్కరణలు నవ్యత, నాణ్యతా ప్రమాణాలు మనదేశంలో కూడా అమల్లోకి వస్తున్నాయి. కమ్యూనికేషన్ల రంగంలో వేగంగా డేటాను సరఫరా చేసే 5జి లేదా ఐదోతరం టెక్నాలజీ 2019లో ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో అమలులోకి రాక 2022 అక్టోబర్ 1న మన దేశంలో ప్రారంభించారు. వాహన కాలుష్యాన్ని తగ్గించే బిఎస్6 ప్రమాణాలను, విద్యుత్, ఇంధన పొదుపు కోసం బిఇఇఫైవ్‌స్టార్ రేటింగ్స్, బ్యాంకుల మూలధన ఆస్తుల నాణ్యత పెంపుకోసం బెసిల్-3 ప్రమాణాలు, బంగారు ఆభరణాల నాణ్యత కోసం బిఐఎస్‌హాల్ మార్కులు, పారిశ్రామిక ఉత్పత్తులకు ఐఎస్ఐ ప్రమాణాలు, వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యతకు అగ్‌మార్క్ వంటినాణ్యతా ప్రమాణాలను ప్రభుత్వాలు ప్రవేశపెట్టి నిర్దిష్టకాలవ్యవధిలో అమలు పరుస్తున్నారు. అదేవిధంగా గృహ వినియోగదారులు వారు నిర్మించుకునే గృహాలను ఆధునిక నాణ్యతా ప్రమాణాల ప్రకారం సకల హంగులతో టెక్నాలజీతో నిర్మించుకుంటున్నారు. గృహాలతోపాటు వినియోగించే అన్నిరకాల వస్తు సేవలలో నాణ్యత, నవ్యతకు పెద్దపీట వేస్తున్నారు. సామాజిక, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఎటువంటి నాణ్యతా ప్రమాణాలను అమలు చేయడం లేదు. రోడ్లు, గ్రామీణ అంతర్గత రహదారులు, మురుగునీటి పారుదల వ్యర్థాల నిర్వహణ, మంచినీటి సరఫరా, ప్రభుత్వ కార్యాలయాల పాఠశాలల ఆధునికీకరణ వంటి అంశాలలో ప్రపంచ వ్యాప్తంగా అనుసరిస్తున్న అభివృద్ధి ప్రమాణాలను స్వీకరించి వెనువెంటనే అమలు చేసే ప్రయత్నం ఏది చేయడం లేదు. సామాజిక అభివృద్ధిలో ఈ రకమైన ద్వంద్వ ప్రమాణాలు మనకు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒకవైపు ప్రైవేట్ రంగం అభివృద్ధిలో ఎప్పటికప్పుడు నిత్యనూతనంగా ముందుకు వెళుతుండగా ప్రభుత్వం చేసే సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు కాలదోషం పట్టిన పాత తరం ప్రమాణాల ప్రకారం ముందుకు సాగుతూఉన్నాయి. ఇటీవల కాలంలో రోడ్ల నిర్వహణ అభివృద్ధిపట్ల దృష్టి సారించకపోవడం వల్ల ఎక్కడ చూసినా గుంతలు కనిపిస్తున్నాయి. అడుగడుగునా గుంతల వల్ల వాహనాల వేగం తగ్గడం, అధిక ఇంధన వినియోగం, కాలుష్యం, వాహనాల ఫిట్నెస్ దెబ్బతినడం, ప్రయాణికులకు వెన్నెముక, ఎముకల సమస్యలు, ఆర్టీసీ బస్సులకు రిపేర్స్ వ్యయం పెరగడం, రోడ్డు, ప్రమాదాలలో మరణాలు వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. రోడ్ల రిపేరు కొత్త రోడ్ల నిర్మాణం నిరంతరం జరగాల్సిన ప్రక్రియ. కానీ నెలలు, సంవత్సరాల పాటు నిర్లక్ష్యం వహించి ఆ తరువాత చేసినా జరగాల్సిన నష్టం అప్పటికే జరిగిపోతోంది. ఇక గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో అంతర్గత



రోడ్ల నిర్మాణం ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురవుతుంది. ప్రతి ఇంటి ముందు రోడ్డు మన హక్కు, ఇంటి నిర్మాణ రుసుము చెల్లించి అన్నిరకాల పన్నులు చెల్లిస్తున్నప్పటికీ ఐదు నుండి పది సంవత్సరాల వరకు కూడా ఆ ఇంటి ముందుకు సిమెంటు రోడ్లు పడటం లేదు. నేటికీ కూడా వేల కిలోమీటర్లు మట్టిరోడ్లు ప్రజలకు వానాకాలంలో నరకం చూపిస్తున్నాయి. ప్రభుత్వం నిర్మిస్తున్న సిమెంట్ రోడ్లలో మంచి కాంట్రాక్టర్లు నిర్మించే రోడ్లు నాణ్యతతో ఉంటున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు చేతివాటం ప్రదర్శిస్తున్న సందర్భంలో ఎలాంటినాణ్యతా ప్రమాణాలు పాటించడంలేదు. సిమెంట్ రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు నవీకరించడం లేదు. కొన్ని చోట్ల కనీసం కంకరతో నింపి చదును చేసి పేపర్ కూడా వేయకుండా నేరుగా సిమెంట్ రోడ్లు వేస్తున్నారు. ఒకటి, రెండు సంవత్సరాలలోనే ఈ రోడ్లు కుంగి గుంతలు పడుతున్నాయి. అందువల్ల ప్రభుత్వం ఒక సమగ్ర సర్వే చేసి రాష్ట్రంలోని గ్రామాలు పట్టణ నగర ప్రాంతాలలో వందశాతం సిసి రోడ్లు నిర్మించడానికి ఎన్నివేల కిలోమీటర్ల రోడ్లు వేయాలి. దీనికి మంచి నాణ్యతా ప్రమాణాల ప్రకారం సిసి రోడ్లు వేయడానికి ఎంత ఖర్చు అవుతుందో అంచనా వేసి వచ్చే బడ్జెట్లో నిధులు కేటాయించాలి. ప్రతి సంవత్సరం సిసిరోడ్ల నిర్మాణం కోసం కొత్త నాణ్యతా ప్రమాణాలను విడుదల చేసిఅన్నిచోట్ల దీన్ని పాటించడం తప్పనిసరి చేయాలి. క్రమంగా సిసిరోడ్ల స్థానంలో తారురోడ్లు వేసేలా ప్రణాళిక రూపొందించి అమలు చేయాలి. అక్కడక్కడ సిమెంటు రోడ్లు వేస్తున్నప్పటికీ పారిశుద్ధ్య కాలువల నిర్మాణం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. ప్రధాన వీధులలో కూడా డ్రైనేజీ కాలువలు కానరావడం లేదు. అన్ని గ్రామాలు, పట్టణాలలో మురుగునీటిపారుదల కాలువల నిర్మాణానికి ఇప్పుడున్న వేగానికి 20 నుంచి 30 సంవత్సరాలు పడుతుంది. నిర్మించిన కాలువలు కూడా పూడిక తీసేవారు లేక దుర్గంధంతో నిండిపోయి ఉంటున్నాయి. ఆ గ్రామం పట్టణ మురుగునీరు ఎటు వెళ్లాలో నిర్ణయించే ప్రణాళికలు లేవు. కాలువల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదు. భూగర్భ మురుగునీటిపారుదలను గ్రామాలలో కూడా ప్రవేశపెట్టి నూరుశాతం గ్రామాలలో డ్రైనేజీ కాలువల నిర్మాణానికి నిధులు కేటాయించాలి. ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా గ్రామమండల జిల్లాస్థాయిలోని కార్యాలయాలు ఆధునికతకు ఆమడదూరంలో ఉంటున్నాయి. ఒకవైపు కార్పొరేట్ కంపెనీలు కార్యాలయాలు ఆధునికరీతిలో నిర్మిస్తూఉండగాప్రభుత్వ కార్యాలయాలు పాతభవనాలు, చెక్కబల్లాలు, కుర్చీలు, పెచ్చులు, ఊడుతున్న స్లాపులు, వాష్‌రూమ్ల కొరత, తదితర అసౌకర్యాలతో కొట్టుమిట్టాడుతున్నాయి. గ్రామీణ రోడ్లు డ్రైనేజీ కాలువల నిర్మాణంలో నగర ప్రాంతాలతో పోలిస్తే అభివృద్ధి అంతరం వివక్షత స్పష్టంగా కనిపిస్తుంది. గ్రామీణ పట్టణ ప్రాంతాల మధ్య ఉండే ఈ అభివృద్ధి వివక్షత గ్రామీణులలో నిరాశ నిస్పృహలకు కారణమై వలసలు పెరుగుతుండడం వల్ల నగరాలపై ఒత్తిడి పెరుగుతున్నది. అందువల్ల ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రజలు వ్యక్తిగత ఆదాయం పెంపుకోసం చూస్తూ సామాజిక ఆస్తుల వృద్ధి నాణ్యతపై పెద్దగా చైతన్యం ప్రదర్శించడం లేదు. బడ్జెట్లో సింహభాగం సంక్షేమానికి వెళుతుండడం వల్ల ప్రభుత్వాలు కూడా సామాజిక అభివృద్ధిపై చాలీచాలని నిధులు వెచ్చిస్తున్నాయి. ఈ అసమగ్రాభివృద్ధి దీర్ఘకాలంలో ప్రజల జీవన నాణ్యతపై ప్రభావం చూపుతుంది. సుస్థిర, సమగ్ర అభివృద్ధి కోసం వచ్చే సంవత్సరాలలో పాలకులు అభివృద్ధి పట్ల తమ దృష్టి కోణాన్ని మార్చుకోవాలి. సంక్షేమం పేరుతో అభివృద్ధికి ఆటంకంకలగకుండా చూడాలి. 5జి యుగంలో కూడా ఇంకా పక్కా రోడ్లు, మురుగు నీటి సదుపాయాలు లేవు అంటే ఇది సమగ్ర అభివృద్ధికాదేమో. ●

# నీటి వృధాను అరికట్టే మార్గాలేవి?

సి.ప్రతాప్

రాయలసీమ రాళ్ల సీమగా మారిందని, గుక్కెడు నీటి కోసం తపిస్తుంటారని, ఉపాధి లేక గ్రామాలకు గ్రామాలు వలసపోతున్నాయని గత ఇరవై సంవత్సరాలుగా కథనాలు వస్తున్నా దిద్దుబాటు చర్యలు చేపట్టకపోవడం విషాదం. తత్ఫలితంగా రాయలసీమలో అభివృద్ధి అనేది నేతిబీర కాయ చందంగా మారింది. రాయలసీమలో సాగుకే కాకుండా తాగడానికి కూడా మంచినీళ్లు దొరకని గ్రామాలు వేల సంఖ్యలో ఉన్నాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతోంది. ప్రతియేటా కృష్ణా, గోదావరి నదుల నుంచి వేలాది టిఎంసిల నీరువృధాగా సముద్రం పాలవుతోంది. కరవు ప్రాంతమైన రాయలసీమ సాగు, తాగునీటి ప్రాజెక్టులు ప్రారంభించి దశాబ్దాలు గడిచిపోతున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ప్రాజెక్టుల పూర్తికి ఒక్క అడుగు కూడా ముందుకుసాగని అధ్వాన్న పరిస్థితి నెలకొంది. నిత్యం కరవు కాటకాలతో అల్లాడే రాయలసీమ జిల్లాల్లోని అనంతపురం, కర్నూలు జిల్లాల పశ్చిమ ప్రాంతాల్లోని పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉంది. అందుకే రాష్ట్రంలో జరిగే రైతుల ఆత్మహత్యలలో అనంతపురం కర్నూలు జిల్లాలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలుస్తాయి. గత వర్షాకాలంలో కృష్ణా నది వరద నీటితోపాటు పెన్నావరద నీరు కూడా (మూడేళ్ల కాలంలో 965 టియంసిలు) సముద్రంపాలు అవుతోందన్న సత్యం కలిచివేస్తోంది. వాతావరణ పరిస్థితులు అంతగా అనుకూలించని నేటి కాలంలో వర్షపు నీటిని వృధా కానివ్వకుండా ఒడిసిపట్టుకొని డ్యాముల ద్వారా నిల్వ చేసుకోవడం అత్యున్నత విధానమని మన శాస్త్రవేత్తలు పదేపదే చెబుతున్నా ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యవైఖరితో ప్రవర్తించడమే విషాదం. వేలాది టియంసిల నీరు సముద్రంపాలు కాకుండా వాటిని ఒడిసిపట్టి నిల్వ చేసుకొనే మినీ జలాశయాలు విరివిగా నిర్మించాలని మూడుదశాబ్దాల క్రితమే మన శాస్త్రవేత్తలు ప్రభుత్వానికి సలహా ఇచ్చారు. అయితే ఇవి ఇప్పటివరకు కార్యాచరణకు నోచుకోలేదు. సకాలంలో చర్యలు తీసుకొని వుంటే రెండేళ్ల కొకసారైనా క్షామపీడిత ప్రాంత ప్రజలు కొద్దిపాటి పంటలు పండించుకొనే అవకాశం లభించేది. ఎప్పుడో కాంగ్రెస్



హయాంలో పెన్నా నదిపై నిర్మించిన మధ్యతరహా జలాశయాలు తప్ప తదుపరి వచ్చిన ప్రభుత్వాలు పెన్నా బేసిన్‌లో కొత్తగాఒక్క ప్రాజెక్టు కూడా నిర్మించలేదు. ఎగువ మహారాష్ట్ర, కర్ణాటకలో పడే భారీవర్షాలతో తరచూ పెన్నానదిలో వచ్చే వరద నీరు పూర్తిగా నిల్వచేసుకొనే వనరులు నేటికీ లేవు. కర్ణాటక నుండిఅనంతపురం జిల్లాలో ప్రవేశించే పెన్నానది ఆఖరుగా నెల్లూరు జిల్లాలో సముద్రంలో కలుస్తుంది. గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వ గణాంకాలప్రకారం ఈ సంవత్సరం నెల్లూరుజిల్లాలోని సోమశిల జలాశయం నుండి 200 వందల టియంసిలు నీరు సముద్రం పాలైనది. ఈనీరు సముద్రం పాలవకుండా మినిడ్యామ్, రిజర్వాయర్ నిర్మించి ఉంటే ఈ నీటిని నిల్వ చేసుకొని సంవత్సరం పొడవునా ఉపయుక్తంగా ఉండేది. అంతేకాకుండా పెన్నా నదిపై దశాబ్దాల క్రితంనిర్మించిన మూడు నాలుగు జలాశయాలు శిథిలావస్థకు చేరుకున్నా వాటిని ఇప్పటివరకు పటిష్ట పరిచే చర్యలు చేపట్టలేదు. ఈ జలాశయాలకింద మెయిన్ కాలువలు డిస్ట్రిబ్యూటరీలు పరమ అధ్వాన్నంగాఉన్నాయి. రిజర్వాయర్‌లలో కొద్దిపాటి నీళ్లు ఉన్నా పొలాలకు పారుదల సదు పాయంలేదు. వేదవతిపై నిర్మించబడిఉన్న భైరవాణితిప్ప జలాశయంలో రెండు టిఎంసిల నీళ్లు ఉన్నా కాలువలు సరిగాలేవని ఇటీవల రైతులు పెద్దఎత్తున ఆందోళన చేశారు. నికరజలాల సంగతి అటుంచితే కనీసం వరద జలాలనైనా నిల్వ చేసే జలాశయాలు సీమలో లేవు. శ్రీశైలం జలాశయం నుండి వందలాది టియంసిలు నీరు సాగర్ తదుపరి కృష్ణబ్యారేజీ చేరితుదకు సముద్రంలో కలిసిపోతున్నాయి. అప్పర్ భద్ర ప్రాజెక్టుతో రాయలసీమకు ముప్పుఉందన్నారు. కర్ణాటకలో నిర్మించ నున్న అప్పర్ భద్ర ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో రూ. 5,300 కోట్లు కేటాయించడం రాయలసీమ నీటివనరులకు తీవ్ర ముప్పు తెచ్చిపెడుతోంది. కర్ణాటకలో త్వరలో జరగనున్న ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు రెండు రాష్ట్రాల్లోని కరవు ప్రాంతాలమధ్య వైష మ్యాలు సృష్టించడానికి కేంద్రం సిద్ధమవడం బాధాకరం. నిత్యంకరవుకు గురవుతున్న రాయలసీమ ప్రజలకుకొంతమేరకైనా సాగు, తాగునీరు అందించే తుంగభద్ర ప్రాజెక్టుపైన నిర్మించే అప్పర్ భద్రతో రాయలసీమ ఎడారిగా మారే ప్రమాదం ఇప్పుడు పొంచిఉంది. వరదరోజుల్లో నీటిని నిల్వచేయడానికి అనుగుణంగా రిజర్వాయర్ల సామర్థ్యం పెంచడంతోపాటు కొత్త రిజర్వాయర్లు మరికొన్ని నిర్మించడానికి రూపకల్పన చేయాల్సి ఉంది. అప్పుడే హంద్రీనీవా సాగు, తాగునీటి ప్రాజెక్టునిర్మాణం కరవు పీడిత రాయలసీమ ప్రయోజనాలను సఫలీకృతం చేయగలదు. ●

# క్షయపట్ల అవగాహన అవసరం

రామకిష్టయ్య సంగనభట్ల

ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 24న నిర్వహిస్తారు. భయంకరమైన అంటువ్యాధైన టిబి(క్షయ) దేశంలో ప్రతి సెకనుకు ఒక్కరిని సోకుతున్నదని, ప్రతిరోజు వెయ్యి మంది క్షయ వ్యాధితో మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. భారత ప్రభుత్వం 1962 నుండి క్షయవ్యాధి నివారణకు ప్రత్యేకమైన చర్యలను తీసుకోవడం ప్రారంభించింది. 1882 మార్చి 24న డా.రాబర్ట్‌కోచ్ అనే శాస్త్రవేత్త క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను మొదటిసారిగా కొనుగొన్నాడు. 1982లో అంతర్జాతీయ క్షయ, ఊపిరితిత్తుల వ్యాధుల వ్యతిరేక యూనియన్, రాబర్ట్‌కోచ్ క్షయవ్యాధికారక సూక్ష్మక్రిములను కనుగొని 120 సంవత్సరాలు కావస్తున్నాయి. ఐరోపాలో క్షయ బ్యాక్టీరియా ఏడువేల ఏళ్లక్రితమే మనుగడ సాగించినట్లు, అత్యంత ప్రాచీన క్షయ కేసులు ఏడువేలఏళ్ల క్రితమే ఉన్నట్లు స్టైగెడ్ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు మురియెల్ మాసన్ పరిశోధనలో వెల్లడైంది. హైపర్ ట్రోఫిక్ పల్మనరీఅస్టియోపతి (హెచ్‌పీవో) అనే వ్యాధికి వేల సంవత్సరాల క్రితం క్షయ కారణమనీ, పురావస్తురికార్డుల్లో నమోదైన వివరాల ప్రకారం గుర్తించారు. ఈ అధ్యయనంలో భాగంగా పరిశోధకులు దక్షిణహంగరీలో ఏడువేల సంవత్సరాల క్రితంనాటి ప్రదేశంలో 71 మానవ అస్తిపంజరాలను పరీక్షించారు. వీటి ఆధారంగా ఇన్ఫెక్షన్లు, జీవక్రియ సంబంధ వ్యాధులకు సంబంధించి పలు కేసులను గుర్తించారు. కొన్ని అస్తిపంజరాల్లో హెచ్‌పివోకు సంబంధించిన సంకేతాలు కూడా గుర్తించడంతో క్షయ అప్పట్లోనే ఉన్నట్లు భావిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రపంచంలో మూడొంతుల మంది క్షయ వ్యాధిగ్రస్తులు భారతదేశంలోనే ఉన్నారు. టిబి కారణంగా ఇండియాలో యేటా 4,80,000 మరణాలు సంభవిస్తున్నాయి. భారత ప్రభుత్వగణాంకాల ప్రకారం క్షయ కారణంగా దేశంలో రోజుకీ 1,300 మంది చనిపోతున్నారు. గత 50 ఏళ్లుగా టిబిని నివారించేందుకు ఇండియా పోరాటం చేస్తున్నప్పటికీ అది అంతం కావడం లేదు. అందుకే ఇప్పటికీ దీన్ని 'సైలెంట్ కిల్లర్' అని పిలుస్తున్నారు. క్షయ అనగానే దగ్గు గుర్తుకురావడం సహజం. తద్వారా కేవలం ఊపిరితిత్తులకు మాత్రమే క్షయ వ్యాధి కలుగుతుందని అనేక మంది భావిస్తుంటారు. కానీ క్షయవ్యాధి అనేది శరీరంలో ఏ భాగానికైనా రావొచ్చు. చర్మం, గర్భాశయం మొదలైనవి. అదే విధంగా మెదడుకు కూడా క్షయవ్యాధి సోకుతుంది. తద్వారా మెదడులోని రక్తనాళాలు వాపునకు గురవడం జరుగుతుంది. దీనిని మేనింజైటిస్ క్షయవ్యాధిగా కూడా పిలుస్తారు. క్షయరోగాన్ని ఒకప్పుడు ప్రాణాంతకమైన వ్యాధిగా పరిగణించేవారు. కానీక్రమేపీ దాన్ని నిరోధించడం, నివారించడం మొదలైంది. మైకో బాక్టీరియా క్షయ అనే బ్యాక్టీరియా వల్ల క్షయవ్యాధి వస్తుంది. ఇది సాధారణంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. అయితే ఇది శరీరంలోని ఏదైనా అవయవానికి కలిగి ఉంటుంది. క్షయ అనేది నయం చేయగల, నివారించగల వ్యాధి. ఊపిరితిత్తుల టిబి, దగ్గు, తుమ్ము




లేదా బిందువుల ద్వారా ఉమ్మివేసినప్పుడు ఇది వ్యక్తి నుండిమరో వ్యక్తికి గాలి ద్వారా వ్యాపిస్తుంది. టిబి ఉన్న వ్యక్తి దగ్గు, నిరీక్షణ, హిమోప్టిసిస్, జ్వరం, రాత్రిచెమటలు, ఆకలి లేకపోవడం లేదా రెండు వారాల కన్నా ఎక్కువ బరువు తగ్గడం వంటి లక్షణాలను కలిగి ఉంటుంది. క్షయవ్యాధి నిర్ధారణ, చికిత్స పూర్తిగా ఉచితం. జాతీయ టిబి ఎలిమినేషన్ ప్రోగ్రామ్ చేత సమన్వయం చేయబడుతుంది. మెదడు క్షయవ్యాధి కారకాలు ప్రధానంగా ఎక్కువ మద్యం సేవించడం, ఎయిడ్స్, రోగ నిరోధకశక్తి తక్కువగా ఉండడం, డయాబిటిస్ మెల్లిటస్ తదితరాలు కారకాలుగా ఉంటాయి. సాధారణంగా ఎక్స్‌రే, గళ్ల పరీక్షలతో 60శాతం నుంచి 70 శాతం కేసుల్లో టిబి అని నిర్ధారించవచ్చు. వీటితో నిర్ధారణ కాకపోతే అప్పుడు సెరోలజీ, పీసీఆర్, మాంలో వంటి పరీక్షలు చేయించాల్సి ఉంటుంది. ఇవేగాక అవసరాన్ని బట్టి సిటిస్కాన్, టోన్స్కాన్, బయాప్సీ వంటి పరీక్షలు చేయించాలి. మొదట క్షయ వ్యాధిని తగ్గించుకునే చికిత్సలో ప్రధాన భాగం ఆహార ప్రణాళికలలో మార్పులు చేయడమే. శరీరంలో రోగ నిరోధక శక్తితత్వాలు పెరిగే కొలదీ, రోగాన్ని ఎదుర్కొనే శక్తిని శరీరం పొందగలదు. కావున ఈ వ్యాధికి గురైన వారు తమ ఆహార ప్రణాళికలో తాజా పండ్లు, కాయగూరలు, ఆరోగ్యకర ప్రోటీన్ నిల్వలు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు డైటీషియన్ సలహా మేరకు తీసుకొనవలసి ఉంటుంది. తద్వారా త్వరగా కోలుకునే అవకాశం ఉన్నది. మెనింజెటిస్ క్షయవ్యాధి సమస్యలు అత్యంత జఠిలంగా ఉంటాయి. కొన్ని సందర్భాలలో ప్రాణాంతకం కూడా కావొచ్చు. చికిత్స సమయంలో ముఖ్యంగా పండ్లనే ఎక్కువ తీసుకోవలసి ఉంటుంది. చికిత్స పూర్తయిన తర్వాత డాక్టర్ సలహా మేరకు పాలను కూడా తీసుకొనవచ్చు. పాలలో అత్యధిక మోతాదులో కాల్షియం నిల్వలు ఉంటాయి. కావున మెదడు క్షయవ్యాధికి గురైన వారికి మంచి ఆహారంగా సూచించబడుతుంది. క్షయవ్యాధి ఉన్న రోగి దగ్గినప్పుడు క్షయక్రిములు గాలి ద్వారా వ్యాపిస్తాయి. క్షయవ్యాధిగ్రస్తుడు దగ్గినప్పుడు అతని ఊపిరితిత్తుల నుండి వచ్చే కఫం ద్వారా ఈ బ్యాక్టీరియా గాలిలో చేరి దగ్గరలో ఉన్న ఆరోగ్యవంతమైన మనిషి పీల్చే గాలితోపాటు అతని ఊపిరితిత్తులోనికి ప్రవేశించి జబ్బుకు పునాది వేస్తుంది. కనుక వ్యక్తిగత శుభ్రత, పరిసరాల శుభ్రత, ఇళ్లలో గాలి, వెలుతురు మొదలైనవి బాగా ఉండేలా చూసుకోవాలి. దగ్గినప్పుడు తుమ్మినప్పుడు చేతిరుమాలు అడ్డంగా పెట్టుకోవాలి. ఎక్కడపడితే అక్కడ ఉమ్మేయకూడదు. ఉమ్మివేయడానికి మూత ఉన్న కప్పు ఉపయోగించాలి. మంచి పోషకాహారం తీసుకొని వ్యాధి నిరోధక శక్తిని పెంపొందింప చేసుకోవాలి. 2025 నాటికి టిబిని అరికట్టడం లక్ష్యంగా చికిత్స మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. దీర్ఘకాలిక సీక్వెల్ ప్రారంభ రోగ నిర్ధారణ, చికిత్స ద్వారా నివారించవచ్చు. క్షయవ్యాధి చికిత్స, వైద్యసేవలు, ప్రాథమిక ఆరోగ్య కార్యక్రమాలలో భాగంగా ఆరోగ్య కేంద్రాలలోనే అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం రివైజ్డ్ టి.బి కంట్రోలు ప్రోగ్రామ్‌నుప్రభుత్వం అమలు పరుస్తోంది. క్రమం తప్పకుండా పూర్తి మోతాదులో మందులు వేసుకున్నట్లయితే క్షయవ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చు. క్షయరోగి క్రమం తప్పకుండా ఆపకుండా కనీసం ఆరునెలలపాటు మందులు వేసుకొనవలసి ఉంటుంది. కొంత మంది రోగులకు ఒక సంవత్సరం పాటు మందులు ఇవ్వవలసి ఉంటుంది. వైద్యులను సంప్రదించిన తరువాతనే వారి సలహా మేరకు మాత్రమే మందులు వేసుకొనడం ఆపివేయాలి. ●



# గుంటూరు వార్త




## విద్య తోనే సామాజిక చైతన్యం: వీసి రాజశేఖర్



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి23, ప్రభాతవార్త: విద్య సామాజిక చైతన్యం సాధించవచ్చని వీసి ఆచార్య పి.రాజశేఖర్ అన్నారు. వర్సిటీ లోని విద్యా విభాగం ఆధ్వర్యంలో ఉన్నత విద్యలో సమ్మిళిత వృద్ధి - సవాళ్ళు -దృక్పదాలు అనే అంశంపై రెండు రోజుల జాతీయసదస్సు గురువారం ప్రారంభమైంది. ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న వీసి మాట్లాడుతూ విద్య అనేది ప్రతీఒక్కరికి ఎంతో అవసరం అన్నారు. విద్య వలన సమాజంలో నెలకొన్న తారతమ్యాలు తొలగి సామాజిక చైతన్యం సాధ్యమౌతుందన్నారు. ఇది సుస్థిర అభివృద్ధికి, తరతరాలకు అభివృద్ధిని అందిస్తుందన్నారు. కీలకోపన్యాసకులుగా పాల్గొన్న ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆచార్య ఎ.రామకృష్ణ మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధికి విద్య దోహదపడుతుందన్నారు. మరొక కీలకోపన్యాసకులుగా పాల్గొన్న కేరళలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీకి చెందిన ఆచార్య ఇస్మాయిల్ తమ్మరస్సేరి మాట్లాడుతూ విద్యా విధానంలో సమూలమార్పులు సుస్థిర అభివృద్ధికి మార్గం చూపుతుందన్నారు. ఈ సదస్సులో ఆంధ్రా యూనివర్సిటీకి చెందిన ఆచార్య టి.షారోన్‌రాజు, ఆచార్య నాగరాజకుమారీ, ఐజిఎన్‌టియు ప్రొఫెసర్ ఆచార్య ఎంటివి నాగరాజు, బీహార్‌లోని మౌలానా నేషనల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆచార్య పట్టేటి ఆడంపాల్, డీన్ డా॥ఎం.ఎస్తేర్ సునీల, డా॥ సరోజలు పాల్గొన్నారు. సదస్సు డైరెక్టర్ డా॥.పి బ్రహ్మాజీరావు సదస్సుకు అద్యక్షత వహించారు. కన్వీనర్ డా॥ యం.వసంతరావు సదస్సు ఉద్దేశాలను వివరించారు. కోకన్వీనర్ డా॥టి.సందీప్ సదస్సుకు 83 పరిశోధనా పత్రాలు వచ్చాయని వెల్లడించారు.

## వర్సిటీలో ఉత్సాహంగా ఉద్యోగుల క్రీడలు ప్రారంభం



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి23, ప్రభాతవార్త: ఉద్యోగ సంక్షేమ సంఘం (వికాస) ఆధ్వర్యంలో రెగ్యులర్, టైంస్కేల్, ఎన్ఎంఆర్, డైలీవేజ్ ఉద్యోగులకు నిర్వహిస్తున్న మూడు రోజులు క్రీడలు గురువారం ప్రారంభమయ్యాయి. పురుషులు, మహిళలకు వేర్వేరుగా ఈక్రీడలు నిర్వహిస్తున్నట్లు వికాస అధ్యక్షుడు టి.అనీల్‌కుమార్ తెలిపారు. క్రికెట్, వాలీబాల్, రన్నింగ్, వాకింగ్, షటిల్, లాంగ్‌జంప్, త్రోబాల్, మ్యూజికల్ చైర్స్, సింగింగ్, టగ్ ఆఫ్ వార్, చెస్, కబడ్డీ పోటీలు జరుగుతాయన్నారు. పోటీలను వీసి ఆచార్య పి.రాజశేఖర్ ప్రారంబించారు. ఉద్యోగులకు క్రీడల ద్వారా మానసిక ఆరోగ్యం, విధుల నుండి ఒత్తిడి తగ్గుతాయన్నారు.

## జర్నలిజంలో సినిమాపై కార్యశాల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి23, ప్రభాతవార్త: వర్సిటీలోని జర్నలిజం విభాగం ఆధ్వర్యంలో సినిమా-సామాజిక అవసరత అనే అంశంపై మూడు రోజుల జాతీయ కార్యశాలను నిర్వహిస్తున్నట్లు కార్యశాల డైరెక్టర్ డా॥జె.మధుబాబు తెలిపారు. ఏప్రిల్1 నుండి 3వరకు వర్సిటీలో ఈ కార్యశాల జరుగుతుందన్నారు. కార్యశాల పోస్టర్‌ను వీసి ఆచార్య పి.రాజశేఖర్ గురువారం ఆవిష్కరించారు. కార్యశాలకు దర్శకులు, నిర్మాతలుగా పేరొందిన బెంగుళూరు నుంచి శ్రీ గిరీష్ కాసరవల్లి, త్రివేండ్రమ్ నుండి పద్మశ్రీ షాజీ ఎన్ కరుణ్, సి.ఉమామహేశ్వరరావు, ఎన్.వి.రఘు, పి.సునీల్‌కుమార్ రెడ్డి, ఆర్.వి. రమణి, బుర్రా సాయిమాధవ్, తెలకపల్లి రవి, రెంటాల జయదేవ్ సబవ శ్రీవిద్యలు పాల్గొంటారన్నారు. సదస్సుకు కోశాధికారిగా డా॥అనిత, వ్యవహరిస్తున్నారన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, డా॥ మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జాతీయ సదస్సు

వర్సిటీలోని ఇంటర్నేషల్ బిజినెస్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ గ్లోబల్ బిజినెస్ అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు సదస్సు డైరెక్టర్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్ తెలిపారు. సదస్సుకు నిష్ణాతులైన ప్రొఫెసర్‌లు హాజరౌతున్నారన్నారు. ఉదయం 10.30గంటలకు కామర్స్ విభాగం సెమినార్ హాల్‌లో సదస్సు ప్రారంభమౌతుందన్నారు.

## విప్లవ వీరుడు భగత్‌సింగ్ 92వ జయంతి

పెదనందిపాడు, మార్చి 23, ప్రభాతవార్త : షహిద్ భగత్‌సింగ్ 92వ జయంతి కార్యక్రమాన్ని గురువారం సిపిఎం పెదనందిపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్‌బాబు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారత దేశ స్వాతంత్ర్య సముపార్జనకు విప్లవోద్యమం అవశ్యకతను గుర్తించి ఆదిశగా పోరాటాన్ని నడిపిన అమరవీరుడు భగత్‌సింగ్ అని తెలిపారు.1931మార్చి 23న భగత్ సింగ్,సుఖదేవ్,రాజ్‌గురులకు బ్రిటిష్ ప్రభుత్వం ఉరిశిక్ష విధించిందని భగత్‌సింగ్ చనిపోయే ముందుకూడా మీరు నన్ను చంపగలరేమో కానీ నా ఆశయాలను చంపలేరని తెలిపారు.నేటి కేంద్ర ప్రభుత్వ మతోన్మాద కార్పొరేట్ అనుకూల ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ముందుగా భగత్‌సింగ్ చిత్రపటానికి ప్రజానాట్యమండల జిల్లా కార్యదర్శి దేవరకొండ శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు,జంపని రామారావు,చుక్కా యానాదులు,భువనేశ్వరీ,మద్దూరి రమణ,కొత్త వెంకట శివరావు,షేక్ సలీం,యశ్వంత్ పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లెళ్లమూడి అమ్మ శత జయంతి



మాచర్ల, మార్చి 23 ప్రభాతవార్తః మాచర్ల పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో గురువారం జిల్లెళ్లమూడి అమ్మ శత జయంతిని పూర్వ విద్యార్థులు జీవీ రంగాచార్యులు, సాగి శివప్రసాద్, కోడెల పూర్ణచంద్రరావుల ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పులిహోర, మజ్జిగ అందజేశారు. జిల్లెళ్లమూడి అమ్మ అన్నార్తులకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జక్కా శ్రీనివాసరావు, రామకృష్ణశాస్త్రి, కనకంటి కోటేశ్వరరావు, మాదిరాజు బాబు, శ్రీనివాసరావు, చెన్న వెంకటేష్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి రంజాన్ మాసం

యడ్లపాడు, మార్చి 23, ప్రభాతవార్త : రంజాన్ అంటే ముస్లింలకు ఎంతో ఇష్ట మైన పండుగ. ఈ మాసంలో ఒక రాత్రి వెయ్యి నెలల కంటే శ్రేష్టమైనదిగా భావిస్తారు. ఒక ఫర్జ్ అరాధన పూర్తి చేసినవారికి 70 ఫర్జ్‌ల పుణ్యఫలం లభిస్తుందని వీరి విశ్వాసం. అందుకే ముస్లింలు రంజాన్ శుభప్రదం. పవిత్రమైన నెలగా భావిస్తారు. శుక్రవారం ఉదయం నుండి రంజాన్ మాసం ప్రారంభం అవుతుందని మత పెద్దలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా మసీదులు ముస్తాబుచేశారు.



ఎందుకంటే ఇది బాహ్య సౌంద ర్యాలకు తావివ్వక అత్మసౌందర్యానికి పట్టం కట్టే అరుదైన పండుగ. ఎద నిండా అధ్యాత్మిక పరిమళాలను వెదజల్లే సంతోషాల పండుగ. వ్యక్తిని అతని వ్యక్తిత్యాన్ని ఉన్నతంగా, ఉత్తమంగా తీర్చిదిద్దే కఠినతర మైన అధ్యాత్మిక మార్గం రోజు(ఉపవాసాలు) ప్రత్యేకత. ఈ పండుగ నెలరోజులు రోజా ఉన్నవారిలో సప్తవ్యసనాలను తొలగించి, ఇతరుల పట్ల దయా,కరుణ, ప్రేమ, వాత్సల్యాలను పెంపొందిస్తాయని ముస్లింలకు నమ్మకం. ఉపవాస దీక్ష మానసిక, శారీరక, అధ్యాత్మిక వికాసానికి దోహదపడుతుంది. ఒక్క మాటలో తెలపాలంటే సాధారణ వ్యక్తి జీవితాన్ని సమాజానికి ఉపయోగ పడే సద్గుణాలను నింపి, సోదర భావాన్ని కలిగిస్తుంది. ఇస్లాం ధర్మం యొక్క ప్రధాన లక్ష్యం ఇదే. రంజాన్ నుండి షవాల్ వరకు పవిత్ర రంజాన్‌లో ముస్లింలు అచరించే ఉపవాస దీక్షలకు పలు విశిష్టతలు ఉన్నాయి. రంజాన్ నెల వంక దర్శనం కలుగకానే మరుసటి రోజు నుంచి షవ్వాల్ నెల వంక కనిపించే రోజువరకు ఉపవాసం ఉంటారు. రోజు వేకున జామున ప్రారంభమైన సహరీ లో దీక్షలు మొదలౌవుతాయి. సూర్యాస్తమయం తదుపరి మగ్రీబ్ నమాజ్ ముందుగా ఇఫ్తార్ లో దీక్షను విమిస్తారు. దైవభక్తి, క్రమశిక్షణ, ఈ

కఠోర దీక్షద్వారా అలవరతాయి. సహరీ నుంచి ఇఫ్తార్ వరకు ఎలాంటి అన్న పానీయాలు తీసుకోరు. ప్రతిరోజు 5పూటలా నమాజ్ అచరించటం తప్పనిసరి. దీంతోపాటు రాత్రివేళలో ప్రత్యేక తరావిహ్ నమాజ్ అచరించడం రంజాన్‌మాసానికే ప్రత్యేకత. పవిత్ర ఖురాన్‌లోని 30 భాగాలలో రోజు ఒక భాగాన్ని 20 రకాతులుగా విభజించి తరావిహ్ నమాజ్‌లో పఠించటం విశేషం. ఈ విధంగా ముస్లింలు అచరించటం చాలా గొప్పవిషయం. ప్రతి గ్రామంలోని మసీద్‌లు రోజు అయిదు పూటలా నమాజ్‌తో నిండి పోతున్నాయి. శుక్రవారం నుండి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానున్న సందర్భంగా ఉపవాస దీక్షలకు ప్రారంభించనున్నారు. అనంతరం మసీద్‌లలో ప్రత్యేక నమాజ్ నిర్వహించుతారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్ ప్రారంభం

గుంటూరు విద్య, మార్చి 23, ప్రభాతవార్త : గుంటూరు సమీపంలోని కాళీ గార్డెన్స్ ప్రాంగణంలో గురువారం బ్యాంక్ ఆఫ్ బరోడా డిజటల్ బ్యాంకింగ్ యూనిట్ నంబూరు బ్రాంచ్ ప్రారంభమైంది.కాళీ గార్డెన్స్ అశ్రమాధిపతి కాళీ శ్రీవనశ్రమం యోగిని శ్రీచంద్ర కాళీ ప్రసాద మాతాజీ చేతుల మీదుగా డిజిటల్ బ్యాంకింగ యూనిట్‌ను ప్రారంభించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బ్యాంక్ చీఫ్ జనరల్




మేనేజర్ హైదరాబాద్ జోనల్ హెడ్ మన్మోహనగుప్తా హాజరయ్యారు.గుంటూరు బ్రాంచ్ సీనియర్ మేనేజర్ సుధాకర్ నంబూరు సీని యర్ బ్రాంచ్ మేనేజర్ రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.హైదరాబాద్ జోన్ హెడ్ మనో మ్రహన్ గుప్తా మాట్లాడుతూ హైదరాబాద్ రీజియన్‌లో మొదటి డిజిటల్ బ్యాంకింగ్ సేవలను ఖాతాదారులు పూర్తిస్థాయిలో పొందవచ్చని పేర్కొన్నారు.డిప్యూటీ రీజనల్ మేనేజర్ ఎం.విద్యాసాగర్,బ్యాంకు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## వసంత నవరాత్రుల సందర్భంగా రామాయణ సప్తాహం



గుంటూరు విద్య, మార్చి 23, ప్రభాతవార్త : స్థానిక సంపత్‌నగర్‌లోని శ్రీ సీతారామాంజనేయస్వామి దేవస్థానంలో 16వ శ్రీరామనవమి వసంత నవరాత్రుల్లో భాగంగా మొదటి రోజు పి.వి.గౌరీశంకర్ శ్రీమద్రామాయణం ప్రవచనం జరిగింది.తిరుమల తిరుపతి దేవస్థానములు ధర్మప్రచార పరిషత్,గుంటూరు జిల్లా శాఖ సౌజన్యంతో ఈ కార్యక్రమం జరిగింది.తెలుగు ఉభయ రాష్ట్రాల్లో జిల్లాకు ఒక కేంద్రంగా ఏర్పాటుచేసే ఈ సప్తాహం 7రోజులపాటు లబ్ది ప్రతిష్టుల ప్రవచనాలతో ఏర్పాటు చేయడం జరిగింది.పి.వి.గౌరీశంకర్ తమ ప్రవచనాన్ని ప్రారంభిస్తూ జగత్తుకు,వసంత రుతువులకు సకల రుచులను ఆ నారాయణుడు ప్రసాదించారన్నారు.ఉగాది అనంతరం నవరాత్రుల్లో వాల్మీకి రామాయణం ప్రవచనం విశేషమన్నారు.శ్రీరామాయణం మానవ జాతికే వెన్నెముక లాంటిదన్నారు.కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి ముట్టి శ్రీనివాస రామారావు నిర్వహించారు.

## సీఎంఎ ఫలితాల్లో మరోసారి మాస్టర్‌మైండ్స్ ఆలిండియా టాపర్



గుంటూరు విద్య, మార్చి 23, ప్రభాతవార్త : ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా 21న ప్రకటించిన సిఎంఏ ఫలితాల్లో ప్రముఖ విద్యాసంస్థ మాస్టర్ మైండ్స్ విద్యార్థులు అఖిల భారతస్థాయిలో ప్రభంజనం సృష్టించారని మాస్టర్ మైండ్స్ అడ్మిన్ అడ్వైజర్ మోహన్ తెలిపారు.సీఎంఏ ఇంటర్ మొదటి 50ర్యాంకుల్లో ఆలిండియా 6వ ర్యాంకుతోపాటు ఇతర ర్యాంకులు సాధించిన విద్యార్థులు 14మంది ఉన్నారని మాస్టర్ మైండ్స్ అడ్విన్ అడ్వైజర్ మోహన్ తెలిపారు.సీఎంఏ ఫలితాల్లో సమానమైన మార్కులు వచ్చినటువంటి విద్యార్థులు ఉంటే ఒకే ర్యాంకును ఇద్దరూ లేదా ముగ్గురు విద్యార్థులకు కూడా ప్రకటిస్తారు.మొదటి యాభై ర్యాంకుల్లో 28 ర్యాంకులు కైవశం చేసుకున్నటువంటి ఏకైక విద్యాసంస్థ మాస్టర్ మైండ్స్.ఈ విజయం ద్వారా మాస్టర్ మైండ్స్ మరి ఇతర విద్యాసంస్థకు అందనంత ఎత్తుకు ఎదిగినట్లుగా భావిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## తెదేపా ఎమ్మెల్సీ గెలుపు ప్రభుత్వ ప్రజావ్యతిరేకతకు నిదర్శనం: బ్రహ్మారెడ్డి



రెంటచింతల, మార్చి 23 ప్రభాతవార్తః శాసనసభ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి అనురాధ గెలుపు హర్షణీయమని, ఈ గెలుపు ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకతకు నిదర్శనమని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జెట్టిపాలెంలో మున్న లింగయ్య కుమార్తె వివాహ రిసెప్షన్, మిట్టగుడిపాడులో గొట్టం శ్రీనివాసరెడ్డి కుమార్తె పుష్పలంకరణ కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రానున్న రోజుల్లో వైసీపీ పతనం తప్పదన్నారు. శాసనసభ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ నేతలు కూడా టీడీపీ అభ్యర్థికి ఓటు వేశారని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల గెలుపును చూస్తుంటే రానున్న ఎన్నికల్లో వైసీపీ నేతలకు భారీ ఓటమి తప్పదన్నారు. ప్రజలంతా అరాచక ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు ఎదురుచూస్తున్నారన్నారు. త్వరలోనే టీడీపీ ప్రభుత్వం వస్తుందని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. ఆయన వెంట టీడీపీ మండల అధ్యక్షుడు చప్పారపు అబ్బిరెడ్డి, ఉపాధ్యక్షుడు నారాయణపురం శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ గొంటు సుమంత్‌రెడ్డి, చపారపు లక్ష్మారెడ్డి, బోయిన మల్లయ్య యాదవ్, బొడపటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 'అమరవీరుల త్యాగాలు మరువలేనివి'



కారంపూడి, మార్చి 23 ప్రభాతవార్తః స్వాతంత్ర్య ఉద్యమంలో అశువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని సీపీఐ మాచర్ల నియోజకవర్గ కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 92వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో వారు చేసిన త్యాగాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి షేక్ సైదా, సూరే హనుమంతురావు, షేక్ సుభాని, జింకల కోటేశ్వరరావు, నక్కా పార్వతమ్మ, శశిదేవి, ఎర్రయ్య, గాలం శ్రీను, నాగేశ్వరావు పాల్గొన్నారు.

## 'విద్యార్థులకు పౌష్టికాహారం అందజేత అభినందనీయం'



మాచవరం, మార్చి 23 ప్రభాతవార్తః ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న చిన్నారులకు పౌష్టికాహారం అందించడం అభినందనీయమని రాష్ట్ర సర్పంచ్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు, సర్పంచ్ అల్లా భక్షు అన్నారు. గురువారం మండలంలోని తురకపాలెం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్టీల్ గ్లాసులను అందజేశారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులకు ఎటువంటి సదుపాయాలు అవసరమైనా తమను సంప్రదిస్తే తక్షణమే ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్నదాతల విజయంపట్ల అవగాహన..హర్షం

గుంటూరు కల్చరల్, మార్చి 23, ప్రభాతవార్త : మహారాష్ట్ర రైతుల లాంగ్ మార్చ్ అన్నదాతల సంఘటిత శక్తికి ప్రతీకగా నిలిచిన రైతులను రక్షించండి దేశాన్ని కాపాడండి కార్పొరేట్లను తరిమికొట్టండి అంటూ రైతులు చేసిన ఉద్యమానికి స్పందించి వారి 15డిమాండ్లను మహారాష్ట్ర ప్రభుత్వం శాసనసభ సాక్షిగా ఆమోదించిందని ఉద్యమిస్తే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఈ రైతుల ఉద్యమం నిరూపించిందని అవగాహన సంస్థ సభ్యులు హర్షం ప్రకటించారు.


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

# బ్యాంక్ ఆఫ్ బరోడా

రీజనల్ ఆఫీస్ స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, విజయవాడ

స్కాన్ చేయగలరు
నియమ నిబంధనల కొరకు

## స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలు క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా **ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు(లు)**లకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్‌డ్ చేయబడి **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క బకాయి మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను **"ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే"** ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తు(లు)/బకాయి మొత్తము/రిజర్వు ధర/ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ చెప్పబడినది.

| వ. నెం. | ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారుల పేర్లు మరియు చిరునామా | స్థిరాస్తి వివరములు | స్వాధీనత స్వభావం: | మొత్తము బకాయి | ఇ-వేలం తేది మరియు సమయం | ఆస్తి తనిఖీ తేది: | రిజర్వు ధర, ధరావతు మరియు బిడ్ పెంపుదల |
|---|---|---|---|---|---|---|---|
| 1. | 1) **ఋణగ్రహీత: 1) మెస్సర్స్ శ్రీ విఘ్నేశ్వర ప్యాకెజెస్, ప్రొప్రయిటర్: శ్రీమతి మల్లిశెట్టి అరుణ,** డి.నెం.619-1, జెడ్.పి.హెచ్. హైస్కూల్ దగ్గర, నాదెండ్ల, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్- 522619. **2) శ్రీమతి మలిశెట్టి అరుణ,** భర్త: మలిశెట్టి రాము, 4-13, పడమటి బజారు, పోలేరమ్మ గుడి దగ్గర, గణపవరం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్- 522619. **3) గందె మల్లికార్జునరావు,** తండ్రి: వెంకటేశ్వర్లు, 9-136-3, రామ్‌నగర్, రామాలయం దగ్గర, గణపవరం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్- 522619. **4) శ్రీమతి గందె శ్రీగౌతమి,** భర్త: శ్రీ గందె మల్లికార్జునరావు, 9-136-3, రామ్‌నగర్, రామాలయం దగ్గర, గణపవరం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్- 522619. | గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, విజిటియం ఉడా, వేణిగండ్ల గ్రామపంచాయితీ, వేణిగండ్ల గ్రామ డి.నెం.371, విజయవాడ లేఅవుట్ ప్లాట్ నెం.184లోని ఎ.11.74 సెంట్ల విస్తీర్ణంలో 400 చ॥గ॥లలో పడమరవైపు 144.7/9 చ॥గ॥ల స్థలం **శ్రీ గందె మల్లికార్జునరావు, తండ్రి: వెంకటేశ్వర్లు గారి** పేరున కలదు. **(డాక్యుమెంట్ నెం.4768/2008, తేది.10-10-2008** ప్రకారం) **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.184లోని నరసంశెట్టి శ్రీనివాసరావు గారి స్థలం కొంతవేర-76.6 అ॥లు, **పడమర:** ప్లాట్ నెం.185-76.6 అ॥లు, **దక్షిణం:** ప్లాట్ నెం.181-17 అ॥లు, **ఉత్తరం:** 33 అ॥ల వెడల్పు రోడ్డు-17 అ॥లు. | భౌతిక | రూ. 87,65,610/- పై. + (అక్షరాల ఎనభై ఏడు లక్షల అరవై అయిదు వేల ఆరు వందల పది రూపాయలు మాత్రమే) + ఇంకా విధించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలైనవి | 12-04-2023 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు (వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును) | తేది. 06-04-2023 ఉ॥11.00 గం.ల నుండి సా॥04.00 గం.ల వరకు | రిజర్వు ధర: రూ.4,34,000/- ధరావతు: రూ.43,400/- బిడ్ పెంపుదల : రూ.10,000/- |
| 2. | **ఋణగ్రహీత: మెస్సర్స్ సుజిత్ ఎంటర్‌ప్రైజస్, పార్ట్‌నర్స్: శ్రీమతి ఎమ్.అరుణ & శ్రీ జి.మల్లికార్జునరావు,** జెడ్.పి.హెచ్.హైస్కూల్ దగ్గర, నాదెండ్ల, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522619. **2) శ్రీమతి యం.అరుణ,** భర్త: రాము, 4-13, పడమటి బజారు, పోలేరమ్మ గుడి దగ్గర, గణపవరం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522619. **3) శ్రీ గందె మల్లికార్జునరావు,** తండ్రి: వెంకటేశ్వర్లు, 9-136-3, రామ్‌నగర్, రామాలయం దగ్గర, గణపవరం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522619. | **ఆస్తి నెం-1:** నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, నాదెండ్ల గ్రామ పంచాయితీ, నాదెండ్ల గ్రామ డి.నెం.637/డి లోని 56.0 చ॥గ॥ల నివాస స్థలం ఆస్తి **శ్రీ గందె మల్లికార్జునరావు, తండ్రి: వెంకటేశ్వర్లు గారి** పేరున కలదు. **(డాక్యుమెంట్ నెం.3629/2012, తేది.23-05-2012** ప్రకారం) **హద్దులు: తూర్పు:** పెదవల్లి విజయలక్ష్మి గారి ఇంటి మధ్య గల ఉమ్మడి గోడ-10 1/2 గ॥లు, **పడమర:** బజార్-10 1/2 గ॥లు, **దక్షిణం:** గల్లి బజార్-6 1/2 గ॥లు, **ఉత్తరం:** చేకూరి వెంకట నారాయణ గారి ఇల్లు మరియు ఈ ఆస్తికి మధ్యగల ఉమ్మడి గోడ-6 1/2 గ॥లు. | భౌతిక | రూ. 96,76,473.65/- పై. + (అక్షరాల తొంభై ఆరు లక్షల డెబ్భై ఆరు వేల నాలుగు వందల డెబ్భై మూడు రూపాయల అరవై అయిదు పైసలు మాత్రమే) + ఇంకా విధించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలైనవి | 12-04-2023 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు (వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును) | తేది. 06-04-2023 ఉ॥11.00 గం.ల నుండి సా॥04.00 గం.ల వరకు | **ఆస్తి నెం.1:** రిజర్వు ధర: రూ.1,29,000/- ధరావతు: రూ.12,900/- బిడ్ పెంపుదల : రూ.10,000/- |
| | | **ఆస్తి నెం-2:** నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, నాదెండ్ల గ్రామ పంచాయితీ, డోర్ నెం.9-51, నాదెండ్ల గ్రామ డి.నెం.613/1లోని 62.5 చ॥గ॥ల నివాస స్థలం. **శ్రీ గందె మల్లికార్జునరావు, తండ్రి: వెంకటేశ్వర్లు** గారి పేరున కలదు. **(డాక్యుమెంట్ నెం.4211/2012, తేది.11-06-2012** ప్రకారం) **హద్దులు: తూర్పు:** పెదవల్లి విజయలక్ష్మి గారి ఇల్లు-10 1/2 , **పడమర:** చేకూరి వెంకట నారాయణ గారి ఇల్లు-6 1/2 గ॥లు, **దక్షిణం:** నల్లమోతు నటరాజేశ్వరరావు గారి ఇల్లు-10 1/2 గ॥లు, **ఉత్తరం:** గల్లి బజార్- 6 1/2 గ॥లు. | లాంఛనాత్మక | | | | **ఆస్తి నెం.2:** రిజర్వు ధర: రూ.10,01,000/- ధరావతు: రూ.1,00,100/- బిడ్ పెంపుదల : రూ.10,000/- |

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్ సైట్ :**https://www.bankofbaroda.in/e-auction.htm** నందలి మాచే ఇవ్వబడిన లింకును చూడండి మరియు **https://ibapi.in** కూడ చూడవచ్చును. అర్హత గల బిడ్డర్లు **అధీకృత అధికారి పేరు : శ్రీ టి. శంకరరావు (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.94942 62993 నందు** సంప్రదించగలరు.

**తేది : 23-03-2023, ప్రదేశం : విజయవాడ** — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

# పల్నాడు జిల్లా వార్త



## పవిత్ర మాసం రంజాన్: ప్రత్తిపాటి



చిలకలూరిపేట, మార్చి23, ప్రభాతవార్త: క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక పవిత్ర రంజాన మాసం అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి అన్నారు. గురువారం రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదర,సోదరిమణులకు రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్‌మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవప్రార్ధనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదరసోదరీమణులంతా నెలరోజులపాలు కఠోర ఉపవాస దీక్షతో నిష్టగా అల్లాను ఆరాదిస్తూ, ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని తెలియచేశారు అల్లా రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తారని, ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తారని, సేవా దృక్పధానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంటుందని తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## 'గోరంట్ల' మృతికి నివాళి



చిలకలూరిపేట, మార్చి23, ప్రభాతవార్త: నాదెండ్ల గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు, గొర్రెలకాపరి గోరంట్ల వెంకట్రావు మృతి చెందారు. కాగా విషయం తెలుసుకున్న మాజీమంత్రి ప్రత్తిపాటి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి అక్కడ శవ పంచనామా నిమిత ం ఉన ్న వెంకట్రావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల గ్రామ నాయకులు నెల్లూరి కోటేశ్వరరావు, నల్లమోతు హరిబాబు, వేములపల్లి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## షేక్ బాషా కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం



చిలకలూరిపేట, మార్చి23, ప్రభాతవార్త: పట్టణంలోని 29వ వార్డుకు చెందిన షేక్ భాషా మరణించారు. విషయం తెలుసుకున్న జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా వారి నివాస గృహనికి వెళ్లి భాషా భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. షేక్ భాషా కుటుంబసభ్యులకు రూ10వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, గొంటు శ్రీనివాసరెడ్డి, పొతవరం సర్పంచ్ భాషా, మానుకొండ శేషిరెడ్డి తదితరులు ఉన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : 'జనసేన' నేత తోట రాజారమేష్

చిలకలూరిపేట, మార్చి23, ప్రభాతవార్త: ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతాంగానికి ఒక ఎకరాకు రూ లక్ష నష్టపరిహారం ప్రభుత్వం అందించాలని జనసేన జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్ డిమాండ్‌చేశారు. గురువారం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పఠాన్ ఖాదర్‌భాషా ఆధ్వర్యంలో కట్టుబడివారిపాలెం గ్రామంలో పంట పొలాలలను జనసేన జిల్లా



కార్యదర్శి తోట రాజారమేష్ పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల వలన, ఈదురుగాలుల వలన చేతికి రావలసిన పంట పూర్తిగా నీట మునిగి, చెట్లు పూర్తిగా నేలకు ఒరిగిపోయాయన్నారు. మొక్కజొన్న రైతులు ఎకరాకు 50వేల రూపాయిలు ఖర్చుపెడితే ఈదురుగాలుల వలన పూర్తిగా పంట నష్టం అయిందన్నారు. నష్టపోయిన పంటలను పరిశీలించడానికి ఇప్పటివరకూ సంబందిత శాఖల అధికారులు, రైతు భరోసా కేంద్రం ఉద్యోగులు, స్దానిక నాయకులు, మంత్రి విడదల రజని గాని రాలేదన్నారు. ప్రభుత్వానికి రైతులుపట్ల చిత్తశుద్ధి లేదని, అందుకు ఇదే నిదర్శనమన్నారు. రైతులు ఆత్మహత్యచేసుకునే పరిస్దితి ఎర్పడిందని, తక్షణమే నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలనిఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, చిలకలూరిపేట మండల అధ్యక్షులు పఠాన్ ఖాదర్‌భాష, మండల నాయకులు శ్రీనివాసారవు, రవి, గంగయ్య, చిలకలూరిపేట నియోజకవర్గ నాయకులు షేక్ మునీర్‌హసన్, లీలాకిషోర్, సూర్య, పసుపులేటి సాయి, మహేష్, రాజశేఖర్, వెంకటేష్, మరియు వీర మహిళ కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రభాతభేరి'ని విజయవంతం చేయాలి : సిపిఐ



చిలకలూరిపేటటౌన్, మార్చి23, ప్రభాతవార్త: భారత స్వతంత్ర్య విప్లవ ధ్రువతారలు సర్దార్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 92 వ వర్ధంతి పురస్కరించుకొని గురువారం సిపిఐ కార్యాలయంలో ప్రభాతభేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా సిపిఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ మాట్టాడుతూ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 92వ వర్ధంతి సందర్బంగా నిర్వహించే కాగడాల ప్రదర్శనలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, మూసాబోయిన వెంకటేశ్వర్లు, ఆరాధ్యుల రామకృష్ణ, భగత్‌సింగ్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు యోగయ , చెంచయ్య, నాయకులు జయరావు, సీనియర్ నాయకులు అక్కులయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గాయని భారతికి 'ఉగాది' సత్కారం



చిలకలూరిపేట, మార్చి23, ప్రభాతవార్త: ఉగాది పర్వదినం పురస్కరించుకొని పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా బుధవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో ప్రముఖ గాయని బెల్లంకొండ భారతి వివిధ భక్తి గీతాలను ఆలపించి ఆహుతులను ఆకట్టుకున్నారు. బెల్లంకొండ భారతిని మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, 10వ వార్డు కౌని ్సలర్ బేరింగ్ మౌలాలి, శానిటరీ ఇన్స్పెక్టర్లు ,షేక్ ఇస్మాయిల్, శ్రీనివాసరావు, మహిళా కౌన్సిలర్లు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## వైకాపా పాలనలో రైతులు, కూలీలు సంతోషంగా ఉన్నారు : ఎమ్మెల్యే గోపిరెడ్డి



రొంపిచర్ల, మార్చి 23 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వ పాలనలో రైతులు, రైతు కూలీలు సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. రొంపిచర్ల గ్రామంలోని బాలత్రిపురసుందరి శంకరస్వామి దేవస్ధానంలో ఉగాది పర్వదిన తిరునాళ్ళ మహోత్సవంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి పాల్గొని మాట్లాడారు. సిఎం వై.ఎస్.జగన్ పాలన ప్రారంభం కాగానే నాలుగేళ్ళుగా వర్షాలు పుష్కలంగా కురిసి సాగునీరు పంటలకు అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. అదే విధంగా ప్రకృతి సహకరిస్తుందన్నారు. ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరను కల్పించిందని తెలియజేశారు. అదే విధంగా చిన్నారుల చదువు కొరకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. అమ్మఒడి, వసతి దీవెన, చిన్నారుల కోసం నేరుగా తల్లుల ఖాతాలకు డబ్బు జమ చేస్తుందన్నారు. అదే విధంగా వాలంటీర్, సచివాలయ వ్యవస్ధల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పిల్లి ఓబుల్‌రెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## సిఎం జగన్‌ను కలిసిన 'పూడా' చైర్మన్ మిట్టపల్లి రమేష్



నరసరావుపేట, మార్చి 23 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని గురువారం పూడా చైర్మన్ మిట్టపల్లి రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ నిర్వహించబోయే కార్యక్ర మాలను ముఖ్యమంత్రి జగన్‌కు వివరిం చారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో పల్నాడు జిల్లాలో పట్టణాభివృద్ధిని వేగవంతం చేస్తామన్నారు. స్ధానిక ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సహకారంతో పూడా భవిష్యత్తులో నూతన జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు తగిన కార్యక్రమాలు అమలు చేస్తామని మిట్టపల్లి రమేష్ తెలియజేశారు.

## ప్రజా వ్యతిరేక పాలనకు ఓటమి తప్పదు : డాక్టర్ అరవింద్‌బాబు




రొంపిచర్ల, మార్చి 23 ప్రభాతవార్త : ప్రజా వ్యతిరేక పాలనకు ఓటమి తప్పదని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. రొంపిచర్లలో నిర్వహించిన తిరునాళ్ళలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలను తెలియజేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశానికి ఓటు వేసిన వారికి శుభాకాంక్షలను తెలియజేశారు. వైకాపా పభుత్వం ఏర్పడిన నాటి నుండి అమలు చేస్తున్న విధానాలు నిరంకుశంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో నియంతృత్వపాలన సాగుతుందన్నారు. నియోజకవర్గంలోనూ ఇదే పరిస్థితి ఉందని తెలియజేశారు. అవినీతి, అక్రమాలు పెరిగాయన్నారు. అధికారపార్టీ అవినీతిపై త్రికోటేశ్వరస్వామి వద్ద బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరితే అధికారపార్టీ భయ పడిందని తెలిపారు. విద్యార్ధులకు ఈ ప్రభుత్వ హయాంలో అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందని డాక్టర్ అరవింద్‌బాబు ఈ సందర్బంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నల్లపాటి రాము, కొల్లి బ్రహ్మయ్య, రత్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇస్సపాలెం రోడ్డులో వైకాపా నాయకుల ధర్నా

నరసరావుపేట, మార్చి 23 ప్రభాతవార్త : మండలంలోని ఇస్సపాలెం గ్రామం వద్ద గురువారం రాత్రి వైకాపా నాయకులు ఆందోళనకు దిగారు. ఇటీవల తెలుగుదేశం, వైకాపా పార్టీల మధ్య బహిరంగ చర్చపై విమర్శలు, ప్రతి విమర్శలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆదివారం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు బహిరంగ చర్చకు కోటప్పకొండకు వెళ్తున్నట్లు ప్రకటించారు. అయితే పోలీసులు అనుమతులు లేవని ఆయనను అరెస్ట్ చేశారు. దీనిపై టిడిపి నాయకులు అధికారపార్టీ చర్చకు భయపడిందని విమర్శలు చేశారు. గురువారం వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి చెందిన నాయకులు తెలుగుదేశం పార్టీ విమర్శలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. బహిరంగ చర్చకు టిడిపి కార్యాలయం వరకు తమను వెళ్లనివ్వాలంటూ ఈ సందర్బంగా వారు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. టిడిపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాగా వైకాపా నాయకుల రాస్తారోకోతో వాహనాలు నిలిచిపోవడంతో పోలీసులు అక్కడకు చేరుకొని వైకాపా నాయకులకు నచ్చజెప్పి రాస్తారోకోను విరమింపజేశారు.

## ఉపవాసాలు ప్రారంభించిన ముస్లిం సోదరులు

నరసరావుపేట, మార్చి 23 ప్రభాతవార్త : మండల కేంద్రమైన నకరికల్లులో గురువారం నెలవంక కనపడటంతో మైనార్టీ సోదరులు శుక్రవారం ఉదయాన్నే ఉపవాసాలు ప్రారంభిస్తారని మత పెద్దలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అదే విధంగా బంగ్లా గడ్డ ముస్లిం యూత్ ఆధ్వర్యంలో దూర ప్రాంతాల నుండి వచ్చే లారీ డ్రైవర్లు,



విద్యార్థులు అందరికీ ఈ సందర్భంగా సేవలందిస్తామని తెలిపారు. ఉపవాసాలు ఉంటున్న ప్రతి ఒక్కరికీ మసీదులో షహారా చేసుకునే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సందర్భంగా మత పెద్ద ఆలీ మాట్లాడుతూ ఉపవాసాలు ఉండటంతో పాటు నిరుపేద కుటుంబాలకు దాన ధర్మాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సలీం, జాను, వాలీ, మస్తాన్‌వలి, హుస్సేన్, సైదా, అమీర్, సుభాని, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీమాఫీ వినియోగించుకొని రూ.కోటి 6 లక్షలు చెల్లింపు



నరసరావుపేట, మార్చి 23 ప్రభాతవార్త : నరసరావుపేట పురపాలక సంఘానికి చెల్లించాల్సిన ఆస్థి పన్నును గురువారం కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయ గుప్తాల ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులకు రూ.కోటి 6 లక్షలను చెక్కు రూపంలో అందజేశారు. వారి నుండి ఇన్‌ఛార్జి కమిషనర్, ఆర్వో అబ్దుల్ జబ్బార్‌లు ఈ మొత్తాన్ని స్వీకరించారు. ఇన్‌ఛార్జి కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్ఎస్ఎన్ కళాశాల యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆస్థిపన్నుపై వడ్డీ మాఫీని వినియోగించుకోవడం జరిగిందన్నారు. పురపాలక సంఘ పరిధిలోని కళాశాలలు, వాణిజ్య సంస్థలు, ఆస్తి పన్నులకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన వెసులుబాటును వినియోగించుకోవాలని కోరారు. పన్నులను పురపాలక సంఘ కార్యాలయంలోనూ, వార్డు సచివాలయంలోనూ ప్రత్యేక మొబైల్ కౌంటర్ నందు, ఆన్‌లైన్‌లోనూ చెల్లించవచ్చని ఇన్‌ఛార్జి కమిషనర్ డి.శ్రీనివాసరావు తెలియజేశారు.

## మున్సిపల్ కార్యాలయంలో బహిరంగ వేలంపాటలు

నరసరావుపేట, మార్చి 23 ప్రభాతవార్త : పురపాలక సంఘ పరిధిలోని వివిధ అంశాలకు 2023-2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బహిరంగ వేలం పాటను గురువారం ఇన్‌ఛార్జి కమిషనర్ డి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో రెవిన్యూ అధికారి అబ్దుల్ జబ్బార్ నిర్వహించారు .కూరగాయల మార్కెట్‌ను నిమ్మిశెట్టి మల్లేశ్వరి రూ.21 లక్ష 21 వేలకు పాడుకున్నారు. చేపలు, మాంసం మార్కెట్‌ను జి.ఏసురత్నం రూ.లక్ష కు, కబేళా-1 రూ.95 వేలకు, కబేళా-2 నాగేశ్వరరావు రూ.2 లక్షలకు పాడుకున్నారు. సంత్రీ మార్కెట్‌కు సంబంధించి ఎవరూ ముందుకు రాకపోవడంతో వాయిదా వేసినట్లు ఇన్‌ఛార్జి కమిషనర్ డి.శ్రీనివాసరావు తెలియజేశారు.

## ఆధ్యాత్మిక సేవా స్రవంతి ఆధ్వర్యంలో సభ

నరసరావుపేట, మార్చి 23 ప్రభాతవార్త : ఆధ్యాత్మిక సేవా స్రవంతి ఆధ్వర్యంలో సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేమన మహేష్ వేమన పద్యాల గురించి తెలియజేశారు. అదే విధంగా ఆయుర్వేద రత్న, ఇ.హెచ్.నారాయణస్వామి పంచాంగ శ్రవణం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు జెల్లి శ్రీనివాసరావు, అధ్యక్షులు మునగా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసరావు, కోశాధికారి వెంకటరత్నం, ఆర్గనైజర్ బండి కొండారెడ్డి, కోఆర్డినేటర్ నాగపద్మిని, డివిఎస్ఎన్ పున్నారావు, చేగు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలి : బిజెపి



నరసరావుపేట, మార్చి 23 ప్రభాతవార్త : అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని బిజెపి నియోజకవర్గ అధ్యక్షులు రంగిశెట్టి రామకృష్ణ కోరారు. గురువారం పంట పొలాలను బిజెపి నాయకులు ఎం.శ్రీనివాసరావు, ఇత్తడి కిరణ్, అమ్మ జిలానీ, కామినేని హనుమంతరావు, చంద్రశేఖర్, సత్యనారాయణ, అంజనారెడ్డి, సుబ్బరాయగుప్తా, వెంకటేశ్వరరావు తదితరులు పరిశీలించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు వి.అంజిరాజు, ప్రధాన కార్యదర్శి వడ్లమూడి వెంకయ్య నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ అకాల వర్షాలకు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు నేలపాలు అయ్యాయన్నారు. పంట నష్టం తీవ్రంగా ఉందన్నారు. ముఖ్యంగా మొక్కజొన్న, మిర్చి పంటలకు నష్టం జరిగిందన్నారు. పెట్టుబడులు కూడా దక్కని పరిస్థితి నెలకొందన్నారు. రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలని ఈ సందర్భంగా బిజెపి నాయకులు విజ్ఞప్తి చేశారు.

## భీమ్ భారత్‌పార్టీ పల్నాడు కార్యవర్గం ఎన్నిక

నరసరావుపేట, మార్చి 23 ప్రభాతవార్త : పట్టణంలోని ఎన్‌జిఓహోంలో భీమ్ భారత్‌పార్టీ జిల్లా కార్యకర్తల సమావేశం జరిగింది. కార్యక్రమానికి బుల్లెబ్బాయి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పి.ప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను సాధించుకునేందుకు ముందుకు రావాలన్నారు. సమాజంలో అసమానతలను తొలగించాలన్నారు. ఓటు ద్వారా చైతన్యం కలిగించాలన్నారు. మహనీయుల అడుగుజాడల్లో నడవాలని ఈ సందర్భంగా కోరారు. జిల్లా కమిటీకి 20 మందిని ఈ సందర్భంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎం.బాబు, జానీబాషా, కృష్ణబాబు, గంటా రామయ్య, పఠాన్ బాజీ, ఏసుపాదం, థామస్, కమలకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఫార్మసీ జట్టు విజయం

నరసరావుపేట, మార్చి 23 ప్రభాతవార్త : ఏఎంరెడ్డి విద్యాసంస్థల ఆవరణలో నిర్వహిస్తున్న ఏఎంఆర్ఇగ్నైటెడ్ మైండ్స్ 2కె23 ఫెస్ట్ సందర్భంగా క్రీడా పోటీలు కొనసాగుతున్నాయి. గురువారం జరిగిన కబడ్డీ పోటీలలో ఏఎంరెడ్డి కళాశాల ఫార్మసీ జట్టు ఫైనల్‌లో విజయం సాధించింది. అదే విధంగా మరొక మ్యాచ్‌లో నరసరావుపేట ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల విజయాన్ని సాధించింది. విద్యాసంస్థల సెక్రటరీ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలలో ప్రతి విద్యార్థి పాల్గొనాలని సూచించారు. విద్యార్థులలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు వెలికితీస్తాయన్నారు. అదే విధంగా విజేతలుగా నిలిచిన ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాల జట్టును సెక్రటరీ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జయకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందుకు బియ్యం విరాళం



నరసరావుపేట టౌన్, మార్చి 23 ప్రభాతవార్త : పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్ష చేపట్టే ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు భోజనాల ఏర్పాటు కొరకు నబి అబ్దుల్లా చారిటబుల్ సొసైటీ తరపున వ్యవస్థాపకులు షేక్.నబి బాజీ 25 కేజీల బియ్యం బస్తాను గురువారం అందించారు. పట్టణంలోని మార్కెట్ సెంటర్ నందు ఎంఐఎం పార్టీ జిల్లా నాయకులు షేక్.మస్తాన్‌వలికి బియ్యం బస్తాను అందజేశారు. ఈ సందర్భంగా నబీ బాజీ మాట్లాడుతూ తమ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది బియ్యం బస్తాను అందించడం జరుగుతుందన్నారు. పవిత్ర రంజాన్‌మాసంలో ముస్లింలు ఉపవాసదీక్షలు చేస్తుంటారన్నారు. అల్లా దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో షేక్.నబి అబ్దుల్ ఖాజా గఫార్, నబి ఆజాద్, తూములూరు ఖాశింవలి, నబి ఖాదర్ వలీ, మహబూబ్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 92వ వర్ధంతి

నకరికల్లు, మార్చి 23 ప్రభాతవార్త : భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 92వ వర్ధంతిని మండల కేంద్రమైన నకరికల్లులో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశభక్తుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశం కోసం చిన్నతనంలోనే ప్రాణత్యాగం చేసిన వారి జీవితాలు అందరికీ ఆదర్శనీయమని ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి.పిచ్చారావు, షేక్.మస్తాన్‌వలి, కోట నాయక్, గాదె కుమారి, చిన్న, మార్తమ్మ, సుభాని తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ కార్యాలయంలో భగత్‌సింగ్ వర్ధంతి

నరసరావుపేట టౌన్, మార్చి 23 ప్రభాతవార్త : సిపిఐ కార్యాలయంలో సర్దార్ భగత్‌సింగ్ 92వ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దుకూరి అశోక్‌కుమార్, కాసా రాంబాబు, వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, అంజిరెడ్డి, నాగేశ్వరరావు, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడారు సుఖదేవ్ వంటి వారిని, చంద్రశేఖర్ ఆజాద్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు.

## అకాల వర్షం: మిర్చి రైతుల్లో అయోమయం



యడ్లపాడు, మార్చి 23, ప్రభాతవార్త : గత రెండు రోజుల నుండి ఏదోక సమయంలో వర్షం రావటం వల్ల రైతులలో అయోమయం పడి పరుగులు పెడుతున్నారు. పొలంలో ఉన్న మిర్చి కోతలు కోయటానికి ఇబ్బందులు పడుతున్నారు. మరో వైపు అరబోసిన మిర్చిని తడవ కుండా జాగ్రత్తలు తీసుకోవల్సి పరిస్తితులు నెలకుంటున్నాయి. ఉరుములు, మెరుపులతో, గాలులతో కూడిన అకాల వర్షం కారణంగా రైతులకు ఇబ్బందులు తప్పటం లేదు. దీనితోపాటు కోతకు వస్తున్న శనగపైరు రైతులు అవస్తలు పడవల్సి వస్తుంది. పంట తడిచిపోవటం వల్ల గింజలు దెబ్బతినే అవకాశాలు ఉంటాయని అంటున్నారు. మండల పరిధిలోని జగ్గాపురం, జాలాది, తుర్లపాడు, సందెపూడి, యడ్లపాడు ప్రాంతాలలో మిర్చి పంటను మిగిలిన గ్రామాలలో సుమారు 2వేల హెక్టార్లలలో సాగు అవుతుందని వ్యవసాయాధికారులు తెలుపుతున్న అంచనాలను బట్టి తెలుస్తుంది. శనగ పైరు కొన్ని గ్రామాలలో తుది దశకు చేరుకున్నదని, కొన్ని గ్రామాలలో పీకి నూర్పిడికి పొలంలో సిద్ధంగా ఉన్న సమయంలో జల్లులు పడటంతో వాటిని కాపాడవల్సిన అవసరం ఉందన్నారు. రైతులు ప్లాస్టిక్ పట్టాలసహాయంతో కాయలను తడవకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

## సమస్యలు పరిష్కారం అయ్యేదాకా వర్క్ టూ రూల్ ప్రకారం విధులు



యడ్లపాడు, మార్చి 23, ప్రభాతవార్త : ప్రభుత్వ ఉద్యోగుల సమస్య సాధనలో భాగంగా వర్క్ టూ రూల్ ప్రకారం సాయంత్రం 5.30 గంటల వరకు విధులు ముగించుట జరుగుతుందని అందులో భాగంగా గురువారం రెవిన్యూ అధికారులు విధులు ముగించి కార్యాలయం నుండి బయటకు విచ్చేయటం జరిగిందని తెలుపుతున్నారు. ఈ విధానం ప్రభుత్వం సమస్యల పరిష్కారం అయ్యే వరకు ప్రతిరోజు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎన్ నాగమల్లేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దార్ శ్యామలత, సర్వేయ్ రాంబాబు, సర్వే మరియు కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# ప్రతి ఇంటికీ తెదేపాను చేరువ చేయడమే లక్ష్యం

## - రాష్ట్ర అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం..
## -ఆడపడుచులకు చీర,సంచి.కరపత్రాల పంపిణీ

బాపట్ల.మార్చి23,ప్రభాతవార్త : ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా మీ మాట మా బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నేరే ంద్రవర్మ తెలిపారు.పిట్టలవానిపాలెం మండలంలోని కొత్తపాలెం గ్రామంలో మీ మాట నా బాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,ద్విచక్రవాహన ర్యాలీని నిర్వహించి భాణా సంచారతో స్వాగంతం పలికారు.ఈసందర్భంగా వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ ఉమ్మడి అంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో



మీ మాట మా బాట కార్యక్రమంలో బాగంగా మహిళలకు చీర,సంచి,కరపత్రాలను పంపిణీ చేస్తున్న వేగేశన నరేంద్రవర్మ



అభివృద్ధి చేసి అగ్రభాగాన నిలిపిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు విజన్,పరిపాలనదిశగా ప్రతి ఒక్కరికి చేరువ చేయడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. బాపట్ల నియోజకవర్గంలో గత 8 సంవత్సరాలుగా రాజకీయాలకు అతీతంగా వేగేశన ఫౌండేషన్ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించటం జరిగిందన్నారు. మంచినీటి ఎద్దడి ఎక్కువగా ఉన్న తీర ప్రాంత వాసుల కష్టాలను తెలుసుకుని మంచి నీటి ప్లాంటును ఏర్పాటుచేసి వారందరి చౌక దరకే నేరుగా ఇంటికి మంచినీటిని సరఫరా చేస్తున్నామన్నారు. బాపట్ల నియోజకవర్గ అభివృద్ధికి తన వద్ద అనేక మైన అలోచనలు ఉన్నాయని తనను శాసన సభ్యునిగా గెలిపిస్తే బాపట్ల ను మరింత గా ఏవిధంగా అభివృద్ధి చేస్తాననే విషయాన్ని ఇంటింటికి తిరిగి వివరిస్తానన్నారు .రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సినఅవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రజలు తనను సోంత మనిషిలా బావించి స్వాగతం పలుకుతుంటే చాలా అనందంగా ఉందాన్నరు. అనంతరం కొత్తపాలెంలో ఇంటింటి తిరిగి మహిళలకు చీర,సంచి, కరపత్రాలనుఅందించి తెలుగుదేశం పార్టీని తనను అశీర్వదించాలని ఆయన కోరారు.అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి మిఠాయినలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా విద్యాలయాల్లో ప్రవేశానికి దరఖాస్తులు

బాపట్లరూరల్,మార్చి23,ప్రభాతవార్త : బాపట్ల జిల్లాలోని కసూ ్తర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో 6,11 తరగతులలో ప్రవేశం కోసం మరియు 7,8,9 తరగతులల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం ధరఖాస్తులుస్వీకరిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి,ఎక్స్ అఫిసియో ప్రాజెక్ట్ కోఅర్డినేటర్ పివిజే రామారావు తెలిపారు. స్దానికి జిల్లా విద్యాశాఖాధికార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమగ్రశిక్ష బాపట్ల జిల్లా అధ్వర్యంలో ఉన్న 4 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో 2023-24 విద్యాసంవత్సరానికి గానూ అన్‌లైన్‌లో దరఖాస్తులు అహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 27 నుంచి ఏప్రియల్ 20వ తేది వరకు దరఖాస్తులు స్వీకరించటం జరుగుతుందన్నారు. అనాధలు,బడి బయట పిల్లలు,బడిమానివేసిన పిల్లలు,ఎస్టీ,ఎస్సీ,బీసి మైనార్టీ,బిపిఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. అన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను మాత్రమే అడ్మిషన్‌ల కోసం పరిగనించబడుతుందన్నారు. అన్‌లైన్ ద్వారా ఎంపికైన విద్యార్ధులకు ఫోన్ మెసెజ్ ద్వారా సమాచారాన్ని అందించటం జరుగుతుందన్నారు.సమాచారం కోసం 9502877357ను సంప్రదించాలని ఆయన కోరారు.

# వీరపుత్రుడు భగత్‌సింగ్

బాపట్లరూరల్,మార్చి23,పభాతవార్త: దేశంకోసం చిరునవ్వుతో బలిపీఠమెక్కిన భరతమాత వీరపుత్రుడు భగత్ సింగ్ అని ఫోరంఫర్‌బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు చెప్పారు. గురువారం భగత్ సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా స్ధానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని ఆయన విగ్రహానికి బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయిబాబు మాట్లాడుతూ చిన్న వయస్సులో



ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ భారతీయులకు సర్వదా చిరస్మరణీయుడన్నారు. ఆయన త్యాగానికి జోహార్లులర్పించటం మన కనీస కర్తవ్యమన్నారు. లాలా లజపతిరాయ్ వంటి గొప్ప నాయకుల మరణానికి కారకులైన బ్రిటీష్ సైనికులపై ప్రతీకారం తీర్చుకోడానికి భగత్‌సింగ్ విప్లవ పంధానుసరించాడన్నారు. వెలుగు ఎపిఎం బి.సురేష్,న్యాయవాది జమ్రుద్‌బాషా.తమలపాకుల భాస్కరరావు,కోరే ్నలు,నాగేశ్వరరావు,సురేష్,లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

బాపట్ల.మార్చి23,ప్రభాతవార్త : ఉద్యోగుల పెండి ంగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని జిల్లా అర్గనైజింగ్ సెక్రటరీ సురేష్‌బాబు తెలిపారు. . ఏపి జేఏసి అమరావతి ఉద్యమ కార్యాచరణలో బాగంగా 15 రోజు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా అడిట్ కార్యాలయం ఎదురుగా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్ సురేష్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అందరూ ఉద్యమ కారా ్యచరణ మేరకు వర్క్ టూ రూల్ పాటిస్తున్నామన్నారు.రాష్ట్ర




ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేసి సిపిఎస్ పెన్షన్ పదకాన్ని రద్దు చేసి రాష్ట్ర ఉద్యోగులందరికి ఒపిఎస్ పెన్షన్ పదకాన్ని అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు కేటాయించిన బడ్జెట్‌లోని మొత్తాలను ప్రభుత్వం మాకు సకాలంలో ఎందుకు చెల్లించటం లేదన్నారు. భద్రతగా ఉంటుందని దాచుకున్న నగదును కూడా ప్రభుత్వ మాకు ఇవ్వకుండా నిర్లక్ష్య వైఖరీ అవలంబిస్తుందని అవేదన వ్యక్తం చేశారు.ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఈ నెల 21వ తేది నుంచి ఏప్రియల్ 5వ తేది వరకు వర్క్‌టు రూల్ పాటిస్తామన్నారు. దీనిలో బాగంగా ఉదయం 10,30 నుంచి సాయి ంత్రం 5 గంటల వరకు మాత్రమే విదులు నిర్వహిస్తామన్నారు. ఉద్యోగులందరూ స్వచ్ఛందంగా తిరిగి ఉద్యమం లో పాల్గొని ప్రతి రోజూ సాయింత్రం 5 గంటలకు పనులు నిలిపివేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్,జెసి కె.శ్రీనివాసరావులకు మెమోరండం అందించారు.ఈ కార్యక్రమంలో ఎపి రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కలెక్టరేట్ యూనిట్ ప్రధాన కార్యదర్శి ఆర్‌సుమంత్,రేపల్లె డివిజన్ ప్రసిడెంట్ చంద్రశేఖర్,ఆర్‌డబ్ల్యూయస్ యూనియన్ నాయకులు దీలిప్ కోశాధికారి ఓంకార్,శ్రీనివాసరావు,ఆర్జున్,తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



# క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహిస్తే సహించేది లేదు

## - సరదాగా ప్రారంభమైన అన్‌లైన్‌గేమ్స్, బెట్టింగ్‌లకు యువత బానిస
## -అన్‌లైన్ గేమ్స్‌క్రికెట్ బెట్టింగ్‌లపై నిషేధం: ఎస్పీ వకుల్ జిందాల్



బాపట్లరూరల్,మార్చి23,ప్రభాతవార్త : అన్‌లైన్ గేమ్స్,క్రికెట్ బెట్టింగ్స్‌కుయువత దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్ధానిక జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ అన్‌లైన్ గేమ్స్,క్రికెట్ బెట్టింగ్ మోసాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. సరదాగా ప్రారంబమైన ఆన్‌లైన్ గేమ్స్,క్రికెట్ బెట్టింగ్‌లకు యువత బానిసలవుతున్నారన్నారు. అన్‌లైన్‌లో రోజుకు ఒకరకమైన క్రికెట్ బెట్టింగ్ యాప్‌లు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. అఫర్స్ ,బెట్టింగ్ ఫ్రీ అంటూ యువతను అకర్షించి వారి జివితాలను నాశనం చేస్తున్నారన్నారు. సరదాగా ఒక సారి అడిచూద్దాం అని ప్రారంబించి అ ఊబిలోనుంచి బయటకు రావడం కష్టతరమని ఆయన తెలిపారు. బెట్టింగ్స్‌కు అలవాటు పడిన వారు అప్పుల పాలు కావడమే కాకుండా అప్పు తీర్చలేని పరిస్ధితిలో అత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఈ నెల 31వ తేది నుంచి ప్రారంబమవుతున్న ఐపిఎల్ అసరాగా తీసుకుని క్రికెట్ బెట్టింగ్ ముఠాలు క్యాష్ చేసుకోవడానికి సిద ంగా ఉంటారన్నారు. క్రికెట్ బెట్టింగ్ అరికట్టెందుకు ముందుగా ప్రజల్లో అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. బెట్టింగ్ కుపాల్పడిన వారి కదలికలపై నిఘా ఉంచామన్నారు. క్రికెట్ బెట్టింగ్‌లు అడేవారు.ప్రోత్సహించే వారు కూడా చట్టపరమైన శిక్ష అనుభవించక తప్పదన్నారు.యువత చెడు మార్గంలో వెళ్ళకుండా చూడాల్సిన భాద్యత తల్లిదండ్రులదే నన్నారు. ఏవరైనా అన్‌లైన్ గేమ్స్,క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే కంట్రోల్ రూమ్ హెల్ప్‌లైన నెంబర్ 8333813228 నెంబర్‌కు అదే విధంగా టోల్‌ఫ్రీ నెంబర్ 14500కు కా్ చేసి సమాచారాన్ని అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచటం జరుగుతుందన్నారు.

# ఎండబ్ల్యూప ఆధ్వర్యంలో ఇమామ్‌కు ఘన సన్మానం



బాపట్లరూరల్,.మార్చి23,ప్రభాతవార్త : నేషనల్ మాస్టర్ అధ్లటిక్స్ అసోసియేషన్ అద్వర్యంలో బాపట్ల ఖ్యాతిని ఇనుమడింప చేసిన మాస్టర్ అధ్లటిక్ ఇమామ్‌ను సన్మానించటం అభినందనీయమని ఎండబ్ల్యూఏ సంఘం నాయకులు రహీం జానీ తెలిపారు.స్ధానిక ఇస్లాంపేటలో ఎండబ్ల్యూఏ అధ్వర్యంలో ఇమామ్‌కు పూలమాలలు,దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హార్యానా రాష్ట్రంలోని కురుక్షేత్రంలో జరిగిన నేషనల్ మాస్టర్ అద్లెటిక్ పోటీలలో బాపట్ల ఇస్లాంపేటకు చెందిన షేక్ ఇమామ్ 45 సంవత్సరాల విభాగంలో 4.400 రిలే పరుగు పందెంలో సిల్వర్ మెడల్ సాధించటం జరిగిందన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో ఎండబ్ల్యూఏ సభ్యులు అరిఫ్,షేక్ నిస్సా ర్,సిరాజ్,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని అనూరాధ విజయంపట్ల పార్టీశ్రేణుల సంబరాలు




కొల్లిపర,మార్చి 23 ప్రభాతవార్త: ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్ధి పంచుకమర్తి అనూరాధ విజయం సాధించడంతో కొల్లిపర మండల టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేసారు.మండల టీడీపీ అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి ఆద్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నాయకులు స్వీట్లు పంపిణీ చేసి టపాసులు కాల్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి,టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు,టీడీపీ నాయకులు ఆరిమండ శివనాగమల్లీశ్వరరెడ్డి,బొంతు చంద్రిక,షేక్ రఫీ,ఎన్ఆర్ఐ వెంకటేశ్వరరావు,వల్లభాపురపు బసవయ్య,ఆరే శేఖర్,చిమటా సూర్య ప్రకాష్,మండ్రు మాణిక్యాలరావు,కంచర్ల శ్రీకాంత్,గుండాబత్తుని చంటి పాల్గొన్నారు.

# కొల్లిపరలో సినిమా షూటింగ్

కొల్లిపర,మార్చి 23 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల్లో సినిమా షూటింగ్ జరపటం ఆనందంగా ఉందని ఏపి పిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ పెఢరేషన్ అద్యక్షుడు తోరం రాజా పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రం కొల్లిపర పరిధిలోని అడ్డరోడ్డు సమీపంలో శ్రీఅభయాంజనేయస్వామి ఆలయం వద్ద నూతన



నటీనటులతో సాధన పిలిమ్స్ ప్రొడక్షన్స్ నెంబర్ వన్ చిత్రాన్ని ప్రారంభించారు.ఫెడరేషన్ అద్యక్షుడు తోరం రాజా క్లాప్ ఇవ్వగా మూవీ ఆర్టిస్ట్ అసోషియేషన్ ఉపాద్యక్షుడు ముద్దన సుభాషిణి కెమెరా స్విచ్ ఆన్ చేసారు.ఈ చిత్రంలో హీరోగా చెర్రి,హీరోయిన్‌గా శృతి నటిస్తున్నట్లు దర్శకుడు నిర్మాత గల్లె నాగేశ్వరరావు తెలిపారు.

# 'ఉర్దూ మాద్యంలోనే బోధన కొనసాగించాలి'



కొల్లిపర,మార్చి 23 ప్రభాతవార్త: విద్యార్ధులకు తప్పకుండా ఉర్ధూ మాద్యంలోనే బోధన కొనసాగించాలని,ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేయా లని జిల్లా ఉప తనిఖీ అధికారి ఎండీ ఖాసీం అన్నారు.గురువారం మండల పరిధిలోని మున్నంగి,కొల్లిపర,పిడపర్రు,దావులూరు ఉర్దూ పాఠశాలలను ఎంఇఓ లక్ష్మీనారాయణతో కలసి ఆయన తనిఖీ నిర్వహించారు. రికార్డులను. .మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి ఉపాధ్యాయులకు తగిన సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఖాసీం మాట్లాడుతూ ఉర్ధూ పాఠశాలలో విద్యార్ధుల సామార్ధ్యాన్ని పెంచాలన్నారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎస్‌కె కరీమూన్, ఖాళీషావళి, జరీనా,మహీదాబేగం,సీఆర్పీలు పిడపర్తి రమేష్‌బాబు,మురళి,అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# 'ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి విజయం వైకాపా పతనానికి సూచిక'



అమృతలూరు, మార్చి 23, ప్రభాతవార్తః ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం వైసిపి పతనానికి నాందిగా చెప్పవచ్చని టిడిపి జిల్లా కార్యనిర్వాహకకార్యదర్శి గొట్టిపాటి భానుగంగాధర్, మాజీ ఎంపిపి పూర్ణకుమారిలు అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు టిడిపి పక్షాన నిలిచి విజయాన్ని అందించటం హర్షణీయమన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్ధి పంచుమర్తి అనురాధ విజయం సాధించటం శుభపరిణామం అన్నారు. రాష్ట్ర ప్రజలు టిడిపి పక్షాన మొగ్గుచూపుతున్నట్లు ఈ ఎన్నికలద్వారా స్పష్టం అయిందన్నారు. వైసిపి ఎమ్మెల్యేలే ఆ పార్టీ అభ్యర్థికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయకపోవటం సిగ్గుచేటన్నారు. వైసిపి నేతలు ఇప్పటికైనా అరాచకాలు తగ్గించి ప్రజలకు మేలు చేస్తే మంచిదని హితవు పలికారు.

# తెదేపా ఎమ్మెల్సీ కైవసంతో సంబరాలు

పొన్నూరు, మార్చి 23,ప్రభాతవార్త: ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా టిడిపి తరపున పంచుమర్తి అనూరాధ 23ఓట్లతో గెలుపొందడంతో పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద గురువారం రాత్రి టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకొన్నారు. వైకాపా ప్రభుత్వంపై



వ్యతిరేకత ప్రారంభమైందని, అందుకే ప్రజలు, విద్యావంతులు, చివరికి ఎమ్మెల్యేలు కూడా టిడిపికి సపోర్టుగా ఉన్నారన్నారు. ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో విజయం సాధించడంతోపాటు, ప్రస్తుతం ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా టిడిపి విజయం సాధించిందని పలువురు నాయకులు చెప్పారు. ఇక వైకాపాకు గ్రాఫ్ తగ్గుముఖం పట్టిందని, రానున్న 2024ఎన్నికల్లో టిడిపి గెలిచి సుపరిపాలన అందించడంతో పాటు రాష్ట్రాభివృద్ధిలో తమకొంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చే విధంగా పాలన అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులరి ్పంచారు. స్వీట్లు పంచుకొని పంచుమర్తి అనూరాధకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణాధ ్యక్షులు బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, సముద్రాల ఆశీర్వాదం, మాదల వెంకటేశ్వరరావు, తోటకూర నరేష్, బొర్రు రామారావు, లక్ష్మీనారాయణచౌదరి, చలమశెట్టి సీతారామయ్య, కత్తుల రవికిరణ్, అనిశెట్టి వీరబాబు, ఆరె వరప్రసాద్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్ తదితరులున్నారు.

# పంచాయతీరాజ్ స్థలాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ గీతాంజలిశర్మ

పొన్నూరు, మార్చి 23,ప్రభాతవార్త: తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ గురువారం పంచాయితీరాజ్, ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ వద్ద ఉన్న స్థలాన్ని పరిశీలించారు. ముగ్గురు రైతులు తమ పొలాలకు ప్రభుత్వ స్థలాలు అయిన ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్, పంచాయితీరాజ్ గెస్ట్ హౌస్‌ల పక్క నుంచి దారి కావాలని దరఖాస్తు చేసుకొన్నారు. దీనిపై ఇప్పటికే స్థానిక అధికారులు స్థలాన్ని పరిశీలన చేసి ఉన్నతాధికారులకు పంపించినట్లు తెలిసింది. సంబంధిత రైతుల అర్జీలను, స్థానిక అధికారుల నివేదికను పరిశీలించి సబ్ కలెక్టర్ స్థలాన్ని పరిశీలించేందుకు వచ్చారు. అయితే సంబంధిత రైతులకు



సంబంధించిన స్థలాలకు జగన్నాథస్వామి ఆశ్రమం, వినాయకస్వామి దేవాలయం పక్కనుంచి ఉన్నటువంటి దారిని కూడా సబ్ కలెక్టర్ పరిశీలించారు. ఇటువైపు నుంచి దారి ఉన్నప్పుడు ప్రభుత్వ అతిథి గృహాల మధ్య నుంచి దారి ఎందుకని ప్రశ్నించినట్లు తెలిసింది.సబ్ కలెక్టర్ వెంట మండల సూపరింటెండెంట్ నేలబొట్ల వాసు, మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, విఆర్వోలు ఉన్నారు.

# రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొన్న ఎన్‌సీసీ విద్యార్థులకు సన్మానం

పొన్నూరు, మార్చి 23,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ తరుపున న్యూఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొన్న ఇద్దరు ఎన్‌సీసీ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను గురువారం ఘనంగా సన్మానించారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీకి చెందిన షేక్ అస్విల్ అహ్మద్(బీసీఏ-మూడో సంవత్సరం), చాగం రాఘవి(బీబీఏ ఎల్ఎల్‌బీ-రెండో సంవత్సరం) అనే విద్యార్థులు ప్రధానమంత్రి ర్యాలీతోపాటు, ఫ్లాగ్ ఏరియా కాంపిటీషన్ అనే రెండు విభాగాలలో



పాల్గొని సత్తాచాటారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గుంటూరులోని 25వ బెటాలియన్ లెఫ్టినెంట్ కల్నల్ సీఎస్ సిద్దు మాట్లాడుతూ రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొనే వారికి కఠోర శిక్షణ ఇవ్వడంతోపాటు పలు దఫాలుగా నిర్వహించే క్యాంపులలో ఉన్నత ప్రతిభ చూపిన విద్యార్థులను మాత్రమే ఎంపిక చేస్తామన్నారు. గ్రూప్ పోటీలు, వ్యక్తిత్వ, బృంద స్థాయిలో పోటీలు నిర్వహిస్తామనానరు. విజ్ఞాన్ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ తమ యూనివర్సిటీకి చెందిన ఇద్దరు విద్యార్థులు రిపబ్లిక్ డే పరేడ్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనపరచడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎన్‌సీసీ కార్యక్రమాల్లో విద్యార్థులందరూ చురుగ్గా పాల్గొనాలన్నారు. ఎన్‌సీసీ వలన క్రమశిక్షనతోపాటు కలిసి మెలిసి ఉండడం, ప్రజలకు సామాజిక సేవ చేసే అవకాశం దొరుకుతుందన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వీసీ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, వర్సిటీ ఎన్‌సీసీ ఆఫీసర్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొని రిపబ్లిక్‌డే పరేడ్‌లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.

# క్షయ వ్యాధిపట్ల అవగాహన అవసరం

పొన్నూరు, మార్చి 23,ప్రభాత వార్త: క్షయవ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రావణబాబు సూచిం చారు. ప్రపంచ క్షయవ్యాధి నిర్మూలనా దినోత్సవం సంద ర్భంగా నిడుబ్రోలు ప్రభుత్వా సుపత్రి నుంచి అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణబాబు మాట్లాడుతూ




ప్రపంచంలో నేడు ఎక్కువ మంది టిబి వ్యాధితో చనిపోతున్నారన్నారు. దీనికి ముఖ్య కారణం మైకో బ్యాక్టీరియం ట్యూబర్‌కిలోసిస్ అనే బ్యాక్టీరియా ద్వారా ఇది ఒకరి నుంచి ఒకరికి దగ్గినప్పుడు, నోటి తుంపరల ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. క్షయ వ్యాధి వచ్చిన వ్యాధిగ్రస్తులు తగ్గేటప్పుడు ఇతరుల ముందు దగ్గకుండా, నోటికి గుడ్డ అడ్డము పెట్టుకొని దగ్గాలని సూచించారు. తొలుత ర్యాలీ ఐలాండ్ సెంటర్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రత్నమోహన్, సిహెచ్‌ఎన్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ షేక్ రేష్మా, మన్నవ, పాండ్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ బి.శివగోపాల్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఆదిల్, సూపర్ వైజర్ వేణు, పొన్నూరు నర్సింగ్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యువతరానికి ఆదర్శం భగత్‌సింగ్

పొన్నూరు, మార్చి 23,ప్రభాతవార్త: దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాటం నడిపి దేశంలో ఉన్న యువతరానికి భగత్‌సింగ్ ఆదర్శ పాత్రు లయ్యారని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ఆరేటి రామారావు అన్నారు. నేటి యువత భగత్‌సింగ్ మార్గంలో పయనించాలని కోరారు. తొలుత భగత్‌సింగ్ చిత్రపటానికి



పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాజు, కరిముల్లా, పఠాన్‌జానీ, ఏడుకొండలు, బండారు రామారావు, భరత్‌కుమార్, సుబానిబాబు, దేవరకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల హక్కులపై శ్రద్ధ చూపాలి



మాచర్ల, మార్చి 23 ప్రభాతవార్తః వర్కింగ్ జర్నలిస్టుల హక్కులను కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధ చూపాలని ఏపీయూడబ్ల్యూజె మాచర్ల నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు బాలబోయిన పాపారావు, పఠాన్ జాన్‌ఖాన్‌లు డిమాండ్ చేశారు. ఐజేయూ పిలుపు మేరకు గురువారం పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యాన ఆందోళన జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జర్నలిస్టులపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు. ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా ఉన్న మీడియాపై జరుగుతున్న దాడులను అన్ని వర్గాలు ఖండించాలన్నారు. పలు పత్రికల యాజమాన్యాలు రాజకీయ పార్టీలకు వత్తాసు పలుకుతూ వాస్తవాలను ప్రజలకు అందించడంలో విఫలమవుతున్నాయన్నారు. అనంతరం డిప్యూటి తహసీల్దార్ బాషాకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు తుమ్మేపల్లి సాంబశివరావు, రాంబాబు, బూతుకూరి చంద్రారెడ్డి, అక్బర్, వేల్పుల దాసు, పుణ్యమూర్తి వెంకటేశ్వర్లు, కోటేశ్వరాచారి, బాషా, పులుసు శ్రీనివాసరెడ్డి, మాచర్ల దానియేలు, పేరుపోగు బాబురావు, గాజుల ముక్కంటి, మాచర్ల రూబెన్, మల్లికార్జునరావు, అనిల్, సికిందర్, చంద్రశేఖర్, పుల్లారెడ్డి, షేక్ కరిముల్లా, చెన్నారెడ్డి, ఇమామ్, షేక్ నాగుర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మున్సిపల్ కమిషనర్ రమణబాబు జన్మదిన వేడుకలు

మాచర్ల, మార్చి 23 ప్రభాతవార్తః మాచర్ల పురపాలక సంఘ కమిషనర్ రమణబాబు జన్మదిన వేడుకలను గురువారం పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.



మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, పాలకవర్గ సభ్యులు కమిషనర్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణాభివృద్ధికి కమిషనర్ రమణబాబు చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, కౌన్సిలర్లు ఏసోబు, పోలా శ్రీనివాసరావు, మందా సంతోష్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి పథకం పనులను పరిశీలించిన చైర్మన్ రఘురామిరెడ్డి

మాచర్ల, మార్చి 23 ప్రభాతవార్తః పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చేపట్టిన బుగ్గవాగు తాగునీటి పథకం పనులను గురువారం మున్సిపల్ కమిషనర్ బోయ రఘురామిరెడ్డి పరిశీలించారు. ముందుగా



నెహ్రూనగర్‌లోని ఫైర్ స్టేషన్లో నిర్మించిన 10 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన ట్యాంకు నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిల చొరవతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. అనంతరం పైపులైను పనులను పరిశీలించారు. ఆయన వెంట పబ్లిక్ హెల్త్ ఈఈ శ్రీనివాసరెడ్డి, డీఈ రవికుమార్, ఏఈ సామేలు, మున్సిపల్ మాజీ చైర్మన్ తురకా కిషోర్, వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, గట్ల కోటిరెడ్డి, రామాంజిరెడ్డి, పోలా శ్రీనివాసరావు, అల్లి జీవన్ తదితరులు ఉన్నారు.

## నాటుసారా పట్టివేత: పరారీలో నిందితులు



మాచర్ల క్రైం, మార్చి 23 ప్రభాతవార్తః వెల్దుర్తి మండలం రామచంద్రాపురం వద్ద నాటుసారాను గురువారం ఎస్‌ఈబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను సాయంత్రం పట్టణంలోని ఎస్‌ఈబీ కార్యాలయం వద్ద సీఐ ప్రసాద్‌రెడ్డి వివరించారు. తమకు అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి రామచంద్రాపురం తండా సమీపంలోని అటవీ ప్రాంతంలో గాలింపు చేపట్టామన్నారు. 30 క్యాన్లలో ఉంచిన 600 లీటర్ల నాటుసారాను గుర్తించి పట్టణంలోని ఎస్‌ఈబీ కార్యాలయానికి తరలించామన్నారు. తమ రాకను గమనించిన నిందితులు అక్కడి నుంచి పరారయ్యారన్నారు. తెలంగాణ వైపు నుంచి పడవలో ఈ నాటుసారాను తరలించినట్లు తెలుస్తుందన్నారు. నిందితులను అరెస్ట్ చేసి చర్యలు తీసుకుంటామని సీఐ ప్రసాద్‌రెడ్డి తెలిపారు.

## జగనన్న కాలనీలో శుద్ధజలం ప్లాంట్ ఏర్పాటు



దాచేపల్లి, మార్చి 23, ప్రభాతవార్త: దాచేపల్లి నగరపంచాయితీ పరిధిలోని జగనన్న కాలనీలోని ప్రజలకు మెరుగైన మంచినీరు అందించేందుకు రూ.3 లక్షలతో శుద్ధజలం ప్లాంట్‌కు నిధులు మంజూరు అయ్యాయని కమీషన్ అనెశెట్టి శ్రీవిద్య అన్నారు. గురువారం జగనన్న కాలనీలోని బోరు వద్ద శుద్ధజలం ప్లాంట్ నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని కమీషనర్, ఛైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మసాంబయ్య సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలోని ప్రజలకు శుద్ధజలం అందించేందుకు ప్రభుత్వం రూ.3లక్షలు మంజూరు అయ్యాయని త్వరలోనే శుద్ధజలం ప్లాంట నిర్మాంణం చేపట్టనున్నట్లు వారు తెలిపారు.

## అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు

దాచేపల్లి, మార్చి 23, ప్రభాతవార్త: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ ట్రూ సర్వీస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తంగెళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక బొడ్రాయి సెంటర్‌లో బుధవారం రాత్రి షేక్ మస్తాన వలి టిచర్ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానే



ఆకట్టుకొన్నాయి. స్వామి వివేకానంద, రాణి రుద్రమదేవి, రూథర్‌పర్డ్, అల్లూరిసీతారామరాజు ఏక పాత్రాభినయం చిన్నారులచే నృత్య గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం విద్యార్థులందరికి ఉగాది సందర్భంగా గిఫ్టులను తంగెళ్ళ బహుకరించారు.

## నేడు నగరపంచాయతీ కౌన్సిల్ సమావేశం

దాచేపల్లి, మార్చి 23, ప్రభాతవార్త: దాచేపల్లి నగరపంచాయితీ కౌన్సిల్ సమావేశం శుక్రవారం 10:30 నిమిషాలకు దాచేపల్లి ఛైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మసాంబయ్య అధ్యక్షతన జరగనున్నట్లు కమీషనర్ అనిశెట్టి శ్రీవిద్య గురువారం తెలిపారు

## ఘనంగా సేవ్ జర్నలిస్ట్‌డే



కారంపూడి, మార్చి 23 ప్రభాతవార్తః మండల కేంద్రమైన కారంపూడిలో ఐజేయూ పిలుపుమేరకు ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యాన సేవ్ జర్నలిస్ట్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జర్నలిస్టులపై రాష్ట్రంలో జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని, జర్నలిస్టుల హక్కులను కాపాడాలని కారంపూడి మండల ప్రెస్ క్లబ్ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సూరేపల్లి కోటేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టులు మక్బూల్ జానీబాషా, వై కోటేశ్వరరావు, కోటా రవికుమార్, సముద్రాల సాయి, బాణావత్ రాజేష్‌నాయక్, రవితేజ, ఆజేష్, లక్ష్మయ్య, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కౌన్సిల్ సభ్యుడు వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా కార్యాలయం వద్ద సంబరాలు



సత్తెనపల్లి, మార్చి 23 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి పంచుమర్తి అనురాధ 23 ఓట్లతో గెలుపొందారు. ఈ సందర్భంగా సత్తెనపల్లి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ వద్ద టిడిపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. బాణాసంచా కాల్చి స్వీట్స్ పంచి పెట్టి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బత్తుల చంద్రశేఖర్, ముప్పాళ్ళ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ మక్కపాటి రామచంద్రరావు, పట్టణ అధ్యక్షులు కటకం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కమీషన్ ఇస్తేనే కన్వర్షన్!

సత్తెనపల్లి, మార్చి 23 ప్రభాతవార్త : సత్తెనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని తహాశీల్దార్ కార్యాలయాలు పలు ఆరోపణలకు కేంద్ర బిందువులుగా మారాయి. కమిషన్ ఇవ్వనిదే ల్యాండ్ కన్వర్షన్ కావడం లేదు. మామూళ్ళకు అలవాటు పడిన అధికారులు ముక్కుపిండి మరీ వసూళ్ళకు పాల్పడుతూ ఉండటం చర్చనీయాంశమైంది. రిజిస్ట్రర్ కార్యాలయంలో ఎంత ఫీజు చెల్లిస్తే అదే మొత్తంలో కమిషన్ గా ఇవ్వాలని అధికారులు పట్టుబడుతున్నారు. కమిషన్ ఇవ్వకుండా ఆ ఫైల్ ఎన్ని రోజులైనా కదిలే ప్రసక్తే లేదని స్పష్టమవుతుంది.

### కన్వర్షన్ కు అనుమతులు ఇలా...

వ్యవసాయ భూములను, ఇళ్ళ స్థలాలు లేదా రియల్ ఎస్టేట్ వెంచర్లు, పరిశ్రమల స్థాపన తదితర అవసరాల కోసం భూమిని ఉపయోగించుకుంటే రెవిన్యూ అధికారులకు ల్యాండ్ కన్వర్షన్ కోసం ముందస్తుగా రెవిన్యూ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. భూమి విలువలో 5 శాతం మొత్తాన్ని ల్యాండ్ కన్వర్షన్ ఫీజుగా చలానా రూపంలో ప్రభుత్వానికి చెల్లించాలి. అనంతరం చలానా రూపంలో చెల్లించిన నగదు రశీదు, భూమి రికార్డులను తహాశీల్దార్ కార్యాలయంలో అందజేయాలి. తహాశీల్దార్ అనుమతితో సంబంధిత విఆర్‌ఓ భూమి రికార్డులను పరిశీలించి ఎలాంటి వివాదాలు లేవని నిర్ధారించుకోవాలి. ఈ భూమి వివరాలు సర్వేయర్లకు పంపితే వారు ఆ సర్వే నెంబర్‌లోని భూమిని సర్వే చేస్తారు. ల్యాండ్ కన్వర్షన్‌కు ఫీజు చెల్లించిన భూమిని సబ్ డివిజన్ చేసి నివేదికను తహాశీల్దార్‌కు పంపుతారు. తహాశీల్దార్ కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయానికి ఈ ఫైల్ వెళ్తుంది. ఆర్డీవో స్వయంగా భూమిని పరిశీలించి అన్ని సక్రమంగా ఉంటేనే అనుమతులు ఇవ్వాలి.

### ఫీజు ఎంత కడితే అంత మామూళ్ళు ఇవ్వాలని డిమాండ్...

సత్తెనపల్లి సబ్ డివిజన్ పరిధిలో తహాశీల్దార్ కార్యాలయానికి ల్యాండ్ కన్వర్షన్ కోసం ఫైల్ వెళ్తే, ల్యాండ్ కన్వర్షన్ ఫీజుగా ప్రభుత్వానికి ఎంత చెల్లిస్తే అంత మేర, కొన్ని సందర్భాల్లో అంతకంటే ఎక్కువ తమకు కమిషన్‌గా ఇవ్వాలని రెవిన్యూ కార్యాలయ అధికారులు బేరాలు ఆడుతున్నారు. వారు అడిగినంత ఇవ్వకుంటే కావాలని ఈ తరహా ఫైళ్ళను తొక్కి పెట్టేస్తున్నారు. ఇటీవల రియల్ ఎస్టేట్, గృహ అవసరాల కోసం వచ్చిన ల్యాండ్ కన్వర్షన్ చేయకుండా దరఖాస్తు దారులను కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. తమకు అనుకూలంగా మసులుకున్న వారికి భూమి సబ్ డివిజన్ చేయకున్నా గుట్టుచప్పుడు కాకుండా అనుమతులు ఇస్తున్నారు. నూతన జిల్లాలు ఏర్పడిన తర్వాత ల్యాండ్ కన్వర్షన్ దరఖాస్తులు సత్తెనపల్లి సబ్ డివిజన్ పరిధిలో అధికంగానే వస్తున్నాయి. ఆఖరుకు రాజకీయ నాయకులతో సిఫార్సులు చేయించుకున్నా కమిషన్ ఇవ్వకుండా రెవిన్యూ కార్యాలయాల నుంచి ల్యాండ్ కన్వర్షన్‌కు అనుమతులు రాకపోవడం గమనించదగ్గ అంశం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సదరు విషయంపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.

## రాహుల్‌గాంధీపై తీర్పు రాజకీయ కుట్రలో భాగమే



సత్తెనపల్లి, మార్చి 23 ప్రభాతవార్త : రాహుల్ గాంధీపై సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పును యావత్ భారతదేశ ప్రజానీకం తీవ్రంగా ఖండిస్తుంది. ఎన్నికల సమయంలో రాజకీయ విమర్శలు సర్వ సాధారణం. దానిని బూచిగా చూపిస్తూ తీర్పు ఇవ్వటం అన్యాయమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. రాజకీయ విమర్శలను స్వీకరించలేని బిజెపి ప్రభుత్వాల మొండి వైఖరి దురదృష్టకరమన్నారు. 2019లో జరిగిన సాధారణ ఎన్నికలలో రాహుల్‌గాంధీ కర్ణాటకలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ మోడీ ఇంటి పేరు గల నిరవ్ మోడీ, చొక్సింగ్ మోడీ తదితరులు దేశంలోని బ్యాంక్‌లలో లోన్‌లు తీసుకొని దేశాన్ని విడిచి విదేశాలకు వెళ్లిన మోడీ ఇంటి పేర్లు గల ఆర్థిక నేరస్తులను విమర్శించినందుకు ఈ కేసును గుజరాత్‌లోని సూరత్‌లో బిజెపి ఎమ్మెల్యే తప్పుడు కేసు పెట్టారన్నారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నాఉ. ఆర్టికల్ 19 ప్రకారం భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను హరించటమేనన్నారు. ఈ కార్యక్రమంలో మాదంశెట్టి వేదాద్రి, జ్యాన్‌రాజ్‌పాల్, జానీ ఖాజావలి, జెట్టి శేఖర్ తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మోడీ, అమిత్‌షాలను దుయ్యబట్టారు.

## కంటిపూడిలో కాశీనగర్ 1947 సినిమా షూటింగ్



సత్తెనపల్లి, మార్చి 23 ప్రభాతవార్త : శ్రీ గణేష్ దేవి మూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై రాయదుర్గం రమాదేవిరెడ్డి నిర్మాతగా వ్యవహరిస్తున్న కాశీనగర్ 1947 సినిమా షూటింగ్ పతాక సన్నివేశాలను కంటిపూడి గ్రామంలోని శివాలయ ప్రాంగణంలో చిత్రీకరించారు. సెంటిమెంట్ ఆధ్యాత్మిక చైతన్యంతో ఉన్న ఈ చిత్రాన్ని సర్వంగా టాకీ పార్టు శరవేగంగా పూర్తి చేసుకుంటుందని ఈ చిత్ర దర్శకులు చిత్తజల్లు ప్రసాద్ తెలిపారు. ఈ సన్నివేశాలను హీరో దిలీప్ రాథోడ్, హీరోయిన్ ఆరోహి గడిగి (అనురాధ), హీరోయిన్ తల్లి రాయదుర్గం రమాదేవిరెడ్డిలపై గురువారం చిత్రీకరించామన్నారు.

## వీరాపురంలో ప్రత్యేక పూజలు,కుంకుమ బండ్లు ఉరేగింపు

పిడుగురాళ్ళ, మార్చి 23, ప్రభాతవార్త: పిల్నాడు జిల్లా పిడుగురాళ్ళ మండలం వీరాపురం గ్రామంలో కాశీ విశ్వేశ్వరసమేత కనకదుర్గ అమ్మవారికి ఉగాది పర్వదినం సందర్భంగా కుంకుమ బండ్లతో పసుపు కుకుమ,చీర సారెలతో ఘనంగా ఉరేగింపు కార్యాక్రమం జరిగింది. ఈ ఉరేగింపు



గ్రామంలోని సుంకర వసంతరావు ఇంటి నుండి బొడ్రాయి సెంటర్ మీదుగా మహాలక్ష్మీ అమ్మవారి దగ్గరకు గ్రామంలోని మహిళలందరూ సామూహికంగా ఉరేగింపు నిర్వహించారు. ఉగాది పండుగ సందర్బంగా దేవస్థానం నందు ప్రత్యేక అభిషేకములు కుంకుమ పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదములు పంచిపెట్టారు. ఈ కార్యాక్రమంలో వీరాపురం గ్రామ సర్పంచ్ విజయరామారావు తోపాటు గ్రామ పెద్దలు సుంకర వసంతరావు, మాజీ సర్పంచ్ సుంకర రామచంద్రరావు, సుంకర పాపయ్యచౌదరి, సజ్జా సాంబశివరావు, కొత్తపల్లి విద్యాసాగర్, ముప్పా అంకమ్మరావు, మన్నవ వెంకటేశ్వరరావు, గోగినేని రమేష్ తదితర గ్రామస్తులందరూ కలసి ఉరేగింపు కార్యాక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.

## దుర్గి వ్యవసాయమార్కెట్‌యార్డు ఆదాయం రూ.1.60కోట్లు



దుర్గి, మార్చి23, ప్రభాతవార్త :దుర్గి వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆదాయం రూ.1కోటి 60లక్షలు వచ్చినట్లు మార్కెట్‌యార్డు కార్యదర్శి యస్.శ్రీనివాసరావు తెలిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను మార్కెట్ ఫీజు టార్కెట్ కోటి 60లక్షలు ఉండగా మార్చి 1, 2023 నాటికి ఆ టార్గెట్ పూర్తయినట్లు శ్రీనివాసరావు తెలిపారు. సకాలంలో టార్కెట్‌గాను పూర్తి చేసి మార్కెట్‌యార్డుకు ఆదాయాన్ని సమకూర్చిన కార్యదర్శి శ్రీనివాసరావును, సిబ్బందిని యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్‌రావు అభినందించారు.

## 26న కంటి వైద్యశిబిరం

దుర్గి, మార్చి23, ప్రభాతవార్త : దుర్గి సత్యసాయి కళ్యాణమండపంలో ఈ నెల 26న ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పలుచూరి సుబ్బారావు తెలిపారు. పలుచూరి సత్యనారాయణ జానకమ్మ సన్స్, పెద్ద కాకాని శంకర్ కంటి ఆస్పత్రి సహకారంతో వైద్యశిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 9 గంటల నుంచి 1 గంట వరకు వైద్యశిబిరం జరుగుతుందని అవసరమున్న రోగులకు శస్త్రచికిత్సలు ఉచితంగా నిర్వహిస్తానన్నారు.

## స్వచ్ఛ విద్యాలయ పురస్కారంపై అవగాహన



వినుకొండ, మార్చి23, ప్రభాతవార్త: స్థానిక వెల్లటూరు రోడ్డులోని ఎంపిసి ఫంక్షన్‌హాల్ నందు అసిస్ట్, ఐటిసి బంగారు భవిష్యత్ ఆధ్వర్యంలో వినుకొండ, నూజెండ్ల, బొల్లాపల్లి మండల ప్రాధమిక, ప్రాధమికోన్నత పాఠశాలలకు సంబంధించిన హెడ్ మాస్టర్లకు స్వచ్ఛ విద్యాలయ పురస్కార్‌కు సంబంధించిన వర్క్‌షాప్ నిర్వహించారు. అవార్డు ఎంపిక విధానంను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసిస్ట్ సంస్థ డైరెక్టర్ జాస్తి రంగారావు, నూజెండ్ల, శావల్యాపురం ఎండివోలు, ఎంఈవోలు, డాక్టర్ ఎల్ వెంక ట్రావు, అసిస్ట్ డిప్యూటి డైరెక్టర్ టి. రామారావు, అసిస్ట్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ఎం. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కూచినపల్లి గ్రామస్తులు జనసేనలో చేరిక



ఈపూరు, మార్చి23, ప్రభాతవార్త: మండలంలోని కూచినపల్లి గ్రామంలో 25 కుటుంబాలు జనసేన పార్టీలోకి చేరాయి. పార్టీలోకి చేరిన వారికి జనసేన జిల్లా కార్యదర్శి, నియోజకవర్గ నాయకులు నిశ్శంకరావు శ్రీనివాసరావు జనసేన కండువాలు వేసి సాదర ంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో జనసేన అధికారంలోకి రానున్నదని చెప్పారు. అధికార పార్టీ ఆగడాలకు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారికి ఏ సమస్య ఉన్నా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పొనపాల నరసయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లు యువతకు ఆదర్శం



వినుకొండ, మార్చి23, ప్రభాతవార్త: దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లు అని సీపీఐ నాయకులు మారుతీ వర ప్రసాద్ అన్నారు. ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్‌ల ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 92వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా పట్టణ సీఐ అశోక్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం పలువురు సీపీఐ నాయకులు, యువజన సంఘ నాయకులు తదితరులు ప్రసంగించారు.

## స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ



పెదకూరపాడు, మార్చి 23 ప్రభాతవార్త : శ్రీ వివేకానంద విద్యానికేతన్ 75 తాళ్ళూరులో 23 మార్చ్ 2023 స్వామి వివేకానంద విగ్రహ ఆవిష్కరణ జరిగింది. స్వామి వివేకానంద విగ్రహమును ఆత్మ విధానంధజీ మహారాజ్ (రామకృష్ణ మఠం, బెంగుళూరు), స్వామి హృదానందజి మహారాజ్ (రామకృష్ణ మిషన్, విజయవాడ), శ్రీ గోకరాజు గంగరాజు మాజీ పార్లమెంట్ సభ్యులు ముఖ్యఅతిథులుగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మనిషి మనిషిగా జీవించటానికి ఈ ప్రపంచాన్ని మార్చ గలిగిన శక్తి ఇనుప కండలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం ఉన్న వ్యక్తుల వల్ల మాత్రమే సాధ్యమన్నారు. అటువంటి ఉన్నత లక్ష్యాలు, విలువలు కలిగిన విద్యార్థులను తయారు చేయడమే శ్రీ వివేకానంద విద్యానికేతన్ లక్ష్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ దుర్గాప్రసాద్ రాజు, చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీపై పరువునష్టం కేసు వేసిన బిజెపిపై కాంగ్రెస్ ఆగ్రహం



పెదకూరపాడు, మార్చి 23 ప్రభాతవార్త : రాహుల్‌గాంధీపై మోడీ ప్రభుత్వం తప్పుడు పరువునష్టం దావా వేసిందని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంటా గోపి ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మోడీ పాలనలో వ్యవస్థలు దుర్వినియోగం అవుతున్నాయన్నారు. ఈడీ, సీబీఐలను అడ్డుపెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్నారని ఈ సందర్భంగా వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్.బొల్లారం సుభాని, సయ్యద్ జానీ, నియోజకవర్గ యువజన నాయకులు షేక్.అబ్దుల్ రహీం, అష్రాఫ్, పఠాన్ తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మాలపాటి ఆధ్వర్యంలో టిడిపిలో చేరిక



క్రోసూరు, మార్చి 23 ప్రభాతవార్త : మండల కేంద్రమైన క్రోసూరులో గురువారం జరిగిన సర్వ సభ్య సమావేశంలో పలువురు టిడిపిలో చేరారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ సమక్షంలో వైకాపా మండల పార్టీ అధ్యక్షులు వెలది అప్పారావు స్వయానా బాబాయ్ కుమారుడు వెలది హనుమంతరావు టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన హనుమంతరావుకు కొమ్మాలపాటి శ్రీధర్ పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తలకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రోసూరు మండల టిడిపి సర్వసభ్య సమావేశం



క్రోసూరు, మార్చి 23 ప్రభాతవార్త : క్రోసూరు మండల తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ హాజరై మాట్లాడారు. టిడిపి కుటుంబసభ్యులతో మాట్లాడేందుకు ఎంత సమయమైనా వేచి ఉంటానన్నారు. వారంతా తమ కుటుంబసభ్యులని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి క్రోసూరు మండలం మంచి విజయాన్ని ఇస్తుందన్నారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు. పార్టీకి మంచి రోజులు వస్తాయన్నారు. పార్టీ కోసం కష్టపడే వారికి భవిష్యత్తులో మంచి గుర్తింపును ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పంట నష్టంపై అధికారులు సమీక్షా సమావేశం

నకరికల్లు, మార్చి 23 ప్రభాతవార్త : మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జరిగిన పంట నష్టంపై తహశీల్దార్ సురేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామ రెవిన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. తహశీల్దార్ సురేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంట నష్టం వివరాలను సేకరించాలన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలు, గాలుల వలన మండలంలో ఏఏ గ్రామాలలో ఎంత నష్టం జరిగిందో అంచనా వేయాలన్నారు. ఆ వివరాలను కార్యాలయంలో ఉన్నతాధికారులకు అందజేస్తామని తహశీల్దార్ సురేష్ తెలియజేశారు.

# క్వాడ్, ఆకస్ పేరుతో కూటములు

## ప్రచ్ఛన్న యుద్ధాన్ని తలపిస్తున్నాయి : పుతిన్, జిన్‌పింగ్

**మాస్కో, మార్చి 23:** ఆసియా..పసిఫిక్ ప్రాంతంలో అమెరికా, నాటోలు క్వాడ్,ఆకస్ పేరుతో కొత్త కూటములను కట్టడం ప్రచ్ఛన్న యుద్ధాన్ని(కోల్డ్ వార్‌ను) తలపిస్తోందని, ఆ ప్రాంతంలో శాంతి, సుస్థిరతలకు భంగం కలిగిస్తోందని పుతిన్, జిన్‌పింగ్‌లు మాస్కోలో విడుదల చేసిన సంయుక్త



ప్రకటనలో పేర్కొన్నారు. క్వాడ్‌లో అమెరికా,ఆస్ట్రేలియా, జపాన్‌తోపాటు భారత్ కూడా ఉండగా..ఆకస్‌లో అమెరికా, ఆస్ట్రేలియా, యుకె భాగస్వామ్య దేశాలన్నది గమనార్హం. అమెరికా వ్యూహానికి ప్రతిగా స్వేచ్ఛాయుత, సమ్మిళిత భద్రతా వ్యవస్థను నిర్మిస్తామని ఇరువురు నేతలు ఉద్ఘాటించారు. కొత్త శకానికి రష్యా, చైనాలు వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందాన్ని, ఆర్థిక సహకార వృద్ధి ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు పుతిన్, జిన్‌పింగ్‌లు పేర్కొన్నారు. మరోవైపు రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య శాంతికి మధ్య వర్తిత్వం వహిస్తానని జిన్‌పింగ్ ప్రకటించగా..అందులో లోసుగులున్నాయని అమెరికా విమర్శించింది. చైనా, రష్యాలు 2030 వరకు ఆర్థిక సహకార వృద్ధికి కుదుర్చుకున్న ఒప్పందం కింద 16,500 కోట్ల డాలర్ల వ్యయంతో 80 ముఖ్యమైన ద్వైపాక్షిక ప్రాజెక్టులు చేపడ్తాయి. 2030 వరకెల్లా చైనాకు రష్యా 9800 కోట్ల ఘనపు మీటర్ల సహజ వాయువును 10 కోట్ల టన్నుల ఎల్ఎన్‌జిని సరఫరా చేస్తుంది. 2022లో రెండు దేశాల వాణిజ్యం రికార్డు స్థాయిలో 19,027 కోట్ల డాలర్లకు చేరింది.

అమెరికాను ఎదుర్కోవడానికి పుతిన్ ఉపయోగపడ్తారని చైనా అధ్యక్షుడు ఆశిస్తున్నట్లుగా ఉన్నదని అమెరికా జాతీయ భద్రతా మండలి సమన్వయకర్త జాన్‌కర్బీ వ్యాఖ్యానించారు.

జిన్‌పింగ్ రష్యా పర్యటనను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాలు దగ్గరవుతున్నా, ఇంకా కూటమి కట్టలేదని, కేవలం అవకాశవాద పొత్తును ఏర్పరచుకున్నాయని కర్బీ అన్నారు. ప్రపంచంలో మిత్రులను పోగొట్టుకున్న పుతిన్..చైనా అధ్యక్షుడి వల్ల ఏదో ఒరుగుతుందని ఆశిస్తున్నారని కర్బీ విమర్శించారు.

రష్యా, ఉక్రెయిన్‌లు కాల్పులు విరమించి శాంతి చర్చలు ప్రారంభించాలని, అందుకు తాను మధ్యవర్తిత్వం వహిస్తానని జిన్‌పింగ్ అన్నారు. అయితే, జిన్‌పింగ్ ఇంతవరకు ఉక్రెయిన్‌పై రష్యా దాడుల్ని ఖండించలేదని, రష్యా నుంచి చమురు, గ్యాస్ కొంటూనే ఉన్నారని, అలాంటపుడు ఆయన నిష్పాక్షిక మధ్యవర్తిత్వం ఎలా వహించగలరని కర్బీ ప్రశ్నించారు.

# వాయనాడు ఎంపికి పదవీ గండం తప్పదా?

## లక్షద్వీప్ ఎంపిలాగే రాహుల్ గాంధీ కూడా!



**న్యూఢిల్లీ, మార్చి 23:** మోడీ పేరుతో కించపరిచినందుకుగాను గుజరాత్‌లోని మాజీ ఎమ్మెల్యే మంత్రి అయిన పూర్ణేష్‌మోడీ దాఖలుచేసిన పరువునష్టం కేసులో సూరత్ కోర్టు ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలు, 1500 జరిమానా విధించిన సంగతి తెలిసిందే.అయితే ఈ శిక్ష ఖరారయినందున రాహుల్ ఎంపి పదవిపై వేటు పడుతుందా అన్న సందేహాలు వెల్లువెత్తాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీపై ఎన్నికల ప్రచారంలో దొంగల రందరి ఇంటిపేర్లు మోడీగానే ఉంటున్నాయని, లలిత్‌మోడీ, నీరవ్‌మోడీ అంటూ చేసిన వ్యాఖ్యలపై యుపినేత పూర్ణేష్‌మోడీ ఈ కేసును దాఖలుచేసారు. ఇదేవిధంగా గతంలో లక్షద్వీప్ ఎంపి కేసును కూడా ఉదహరిస్తున్నారు. న్యాయ శాఖ పిపి మహ్మద్‌ఫైజల్‌ను హత్యాయత్నం కేసులో దోషిగా తేలడంతో శిక్షను విధించింది. అయితే ఈకేసులో కేరళ హైకోర్టు ఆయనకు ఊరటనివ్వడంతోన్యాయమంత్రిత్వశాఖ ఆయన్ను ఎంపిగా పునర్నియామకం చేసేందుకు సిఫారసుచేసింది. లక్షద్వీప్‌లో ఈ ఎంపి ప్రాథమికంగా శిక్షను ఎదుర్కొన్నారు. వారం రోజుల తర్వాత కేరళ హైకోర్టు ఈ శిక్షను సస్పెండ్‌చేసింది. అలాగే ఆయన లోక్‌సభ ఎంపిగా అనర్హత అనేది కూడా చెల్లదని ఎంపిగానే కొనసాగుతారని సూచించింది. ఈలోపు ఎన్నికల సంఘం ఉప ఎన్నికను కూడా ప్రకటించింది. ఫైజల్ శరద్‌పవార్‌కు చెందిన ఎన్‌సిపి పార్టీనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.ఫైజల్ ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో సవాల్‌చేసారు. దీనితో సుప్రీం ఎన్నికల సంఘం ఉత్తర్వులను రద్దుచేయాలని ఆదేశించింది. ఇపుడు రాహుల్ పరంగా కూడా ఇదే జరుగుతుందా అన్నది చర్చనీయాంశం అయింది. ఆయన కనుక ఈ తీర్పును సవాల్‌చేయనిపక్షంలో ఖచ్చితంగా అనర్హత వేటు ఎదుర్కోనాల్సి ఉంటుంది. ప్రజాప్రాతినిధ్య చట్టం కింద ఏ ప్రజాప్రతినిధి అయినా రెండేళ్లకు తక్కువకాని జైలుశిక్షను ఎదుర్కొంటే ఖచ్చితంగా అనర్హత వేటు ఎదుర్కొంటారు. ఈప్రకారం లోక్‌సభ సెక్రటేరియట్ ఇపుడు రాహుల్ గాంధిని సూరత్‌కోర్టు ఉత్తర్వుల ఆధారంగా అనర్హత వేటువేసి వాయనాడు నియోజకవర్గానికి ఖాళీని ప్రకటించే అవకాశం లేకపోలేదు. అయితే తీర్పు వెలువడిన 30 రోజులవరకూ గడువు ఉన్నందున రాహుల్ వైఖరిని పరిశీలించాల్సి ఉంటుంది. నాలుగేళ్లక్రితంజరిగిన క్రిమినల్ పరువునష్టంకేసులో రాహుల్‌కు రెండేళ్ల జైలుశిక్ష, 1500 జరిమానా విధిస్తూ సూరత్‌కోర్టు తీర్పు వెలువరించింది. బిజెపి ఎమ్మెల్యే, గుజరాత్ మాజీమంత్రి పూర్ణేష్‌మోడీ ఈకేసును దాఖలుచేసారు. అయితే వెనువెంటనే రాహుల్‌కు బెయిల్ మంజూరుచేసారు. 30రోజులపాటు శిక్షను సస్పెండ్‌చేసి ఆయన అప్పీలుకు కోర్టు అనుమతించడం గమనార్హం.

అయితే రాహుల్‌గాంధీ కేసును సెషన్స్‌కోర్టు అవసరమైతే మరింత ఉన్నతస్థాయి కోర్టుల్లో అప్పీలుచేస్తామని కాంగ్రెస్‌నాయకుడు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి వెల్లడించారు. ఈ కేసులో అనేక తప్పులు కనిపించాయని, ఇలాంటి చర్యలు రాహుల్‌ను ఎంతమాత్రం భయపెట్టబోవన్నారు. ఈ ఉత్తర్వులు దిగువస్థాయి కోర్టులోనివని మేం ఈ తీర్పును సెషన్‌కోర్టు, మరింత ఉన్నతన్యాయస్థానాలకుసైతం తీసుకెళతామని ఆయన స్పష్టంచేసారు. ఖచ్చితంగా రాహుల్ నిర్దోషిగా బయటకు వస్తారన్నారు.



# రూ.కోటి జరిమానాలు వసూలుచేసిన రైల్వే టిటిఇ

**న్యూఢిల్లీ, మార్చి 23:** ప్రయాణీకులనుంచి కోటిరూపాయలు జరిమానారూపంలో వసూలు చేసిన మహిళా టిటిఇని రైల్వేమంత్రిత్వశాఖ అభినందించింది. దక్షిణ రైల్వేలోని చీఫ్ టికెట్ ఇన్‌స్పెక్టర్ రోసాలైన్ ఆరోకియా మేరి టికెట్‌లేకుండాప్రయాణించేవారినుంచి రూ.1.03 కోట్లు వసూలుచేసింది. రైల్వేశాఖలో మొట్ట మొదటిసారిగా ఒక మహిళా టిటిఇ కోటి రూపాయలు వసూలుచేసిందని మంత్రిత్వశాఖ, రైల్వేశాఖ ట్విట్టర్ హ్యాండిల్‌పై ఈ టికెట్ తనిఖీ ఉద్యోగిని ప్రశంసించారు. ప్రయాణీకులనుంచి జరిమానా వసూలు ఫోటోతోపాటు ప్రయాణీకుల టికెట్లు తనిఖీచేస్తున్న ఫోటోలను కూడా ట్వీట్‌లో జతచేసింది. ఈపోస్టు వెంటనే వైరల్ కావడంతో దేశం నలుమూలలనుంచి మేరీకి అభినందనలు వెల్లువలా వచ్చాయి. ఒక ట్విట్టర్‌యూజర్ అయితే భారత్ సూపర్‌పవర్‌ఖు ఇలాంటి సవాళ్లతో పనిచేసే మహిళలే కావాలని అదే స్ఫూర్తితో కొనసాగాలని ట్వీట్‌చేసాడు. మరో యూజర్ అయితే నేను నీ స్నేహితుడిని అయినందుకు ఎంతో గర్విస్తున్నాను. మీ అంకితభావడం, చిత్తశుద్ధి, నిజాయితీయే మిమ్మల్ని ఈస్థాయికి చేర్చిందని అభినందించాడు. రైల్వే టిటిఇగా ఆరోకియా మేరీ ఇతర ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలిచారని మంత్రిత్వశాఖ అభినందించింది.

# ప్రతిపక్షనేతలే బిజెపి కుట్రలకు బలవుతున్నారు

## రాహుల్‌గాంధీకి శిక్షపై జార్ఖండ్ సిఎం సోరెన్



**రాంచి, మార్చి 23:** దేశంలో బిజెపియేతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు ఎమ్మెల్యేలేకాకుండా విపక్ష పార్టీల నాయకులు ప్రముఖులు కూడా అధికార బిజెపి చేస్తున్న కుట్రలకు బలి అవుతున్నారని జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్ పేర్కొన్నారు. న్యాయవ్యవస్థపై తనకు సంపూర్ణ విశ్వాసం ఉందని చెపుతూనే బిజెపి కుట్రలఫలితమే మోడీ వ్యాఖ్యలపై దాఖలయిన క్రిమినల్ పరువునష్టం కేసు అని ఆయన పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ నాయకునిపై ఈ నిర్ణయాన్ని మాత్రం వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. మోడీ ఇంటిపేరును కించపరిచారన్న వ్యాఖ్యల ఆధారంగా ఈ కేసు దాఖలయినసంగతి తెలిసిందే. న్యాయవ్యవస్థపై నాకు పూర్తి నమ్మకం ఉందని అయినా కూడా రాహుల్‌గాంధీని శిక్షార్హుడిని చేయడం మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. బిజెపి కుట్రల్లో ఎక్కువగా బిజెపియేతర నాయకులు, మంత్రులు ప్రముఖులేనని ఆయన అన్నారు. ధనతంత్రంలో ప్రజాస్వామ్యానికి విలువ ఎక్కడుంటుందని ఆయన ప్రశ్నించారు. ఈ అంశాన్ని జార్ఖండ్ అసెంబ్లీలో కూడా లేవనెత్తినట్లు తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నిరసనలతో రెండుసార్లు సభ వాయిదా కూడా పడిందని జార్ఖండ్ సిఎం వెల్లడించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1300, మృతి ముగ్గురు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,99,418

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి**

**హైదరాబాద్,మార్చ్23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1300 కేసులు నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,99,418కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,60,997 మంది కోలుకోగా 7605 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,816కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,40,479కి చేరగా,79,90,401 మంది వరకు కోలుకున్నారు.1,48,430మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,32,851కి చేరింది.అందులో 67,59,245మంది కోలుకున్నారు. 71,597 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,75,742కి చేరింది.అందులో 40,34,765 మంది కోలుకున్నారు.40,319మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,95,839కి చేరింది. అందులో 35, 57,309 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# జమ్మూకాశ్మీర్‌పై దాడికి రెచ్చగొడుతున్న హిజ్బుల్ ముజాహిదీన్



**న్యూఢిల్లీ, మార్చి 23:** భారతదేశంలో అంతర్భాగమైన జమ్మూకశ్మీరుపై దాడికి పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ప్రతి కుటుంబం మద్దతివ్వాలని హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థ రెచ్చగొడుతోంది. ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒకరు వచ్చి, ఆయుధం పట్టి, నియంత్రణరేఖ దాటాలని పిలుపునిచ్చింది. ఈ వివరాలను భారతదేశ నిఘా వర్గాలు వెల్లడించాయి. హిజ్బుల్ ముజాహిదీన్, లష్కరే తొయిబా, జైషే మహ్మద్ మనదేశానికి ముప్పుగా పరిణమించిన ప్రధాన ఉగ్రవాద సంస్థలు. ఇవి తమ సామర్థ్యాన్ని మరింత పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఎక్కువ మందిని నియమించుకుంటూ, ఎక్కువ నిధులను సేకరిస్తున్నాయి. జమ్ముకశ్మీర్‌న విముక్తి చేయడం కోసం ఇటీవల కోటాలో హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థ సమావేశం జరిగింది. ఆ తర్వాత నుంచి పెద్ద ఎత్తున నిధులను సేకరిస్తోంది. నియంత్రణ రేఖ వెంబడి కార్యకలాపాలను పెంచాలని స్థానిక కమాండర్లకు హిజ్బుల్ ముజాహిదీన్ ఆదేశాలిచ్చింది. గుర్తు తెలియని వ్యక్తులకు దగ్గరగా వెళ్లవద్దని కూడా హెచ్చరించింది. వేసవి కాలం వస్తుండటంతో చొరబాట్లు పెరిగే అవకాశం ఉందని నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ఈ ఉగ్రవాద సంస్థ చీఫ్ సయ్యద్ సలావుద్దీన్‌ను గ్లోబల్ టెర్రరిస్ట్‌గా ప్రకటించారు. అతను పాకిస్తాన్‌లో కానీ, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో కానీ ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ఉగ్రవాద సంస్థ ఇతర ఉగ్రవాద సంస్థలతో కలిసి కూడా పనిచేస్తోంది. సయ్యద్ సలావుద్దీన్ భారత ప్రభుత్వానికి వాంటెడ్ క్రిమినల్.

# 68.29 కోట్లకు పెరిగిన ప్రపంచ కరోనా కేసులు

## 68.22 లక్షలకు చేరిన వైరస్ మరణాలు

**జెనీవా, మార్చి 23:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఉపవేరియంట్లు, ఇన్‌ఫ్లుయేంజా కేసులు పెరుగుతుండటంతో చిన్నదేశాల్లో మరింత కలవరం వ్యక్తం అవుతోంది. గురువారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 68.29 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.22 లక్షలమంది చనిపోయారు. మరో 40,051 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.58 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. యూరోప దేశాల్లో 24.74 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.26 లక్షలమంది చనిపోయారు. మరో 6449 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.30 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.51లక్షల మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగు తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.54 కోట్లమంఇకికరోనాసోకి వారిలో 16.19 లక్షలమందిచనిపోయారు. మరో 7282 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.09 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.10 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.50 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.39 లక్షలమంది చనిపోయారు. మరో 15,539 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.96 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.82 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.52 లక్షలమందిచనిపోయారు. మరో 10,178 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.ఇ రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,21,105 మందిపరిస్థితి మరింతసీరియస్‌గా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2.58,638 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,69,211 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.39 కోట్లమందికి కరోనాసోకి 26,500 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,26,746 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నట్లు ఆదేశాల ఆరోగ్యశాఖల నివేదికలు తేటతెల్లంచేస్తున్నాయి.

# టూరిస్ట్ వీసాపై యుఎస్ వెళ్లి ఉద్యోగం వెతుక్కోవచ్చు!

## బి1, బి2 వీసాదారులకు సువర్ణావకాశం

**వాషింగ్టన్, మార్చి 23:** అమెరికాలో ఉద్యోగం చేయాలన్నది చాలా మంది భారతీయ యువతకు ఉండే కల. దీని కోసం నకిలీ ఉద్యోగ ఆఫర్ పత్రాలతో అమెరికాకు వెళ్లి అక్కడ ఉద్యోగుం వెతుక్కొనే వారు చాలా మందే ఉన్నారు. కానీ ఇలా దొడ్డిదారిన వెళ్లాల్సిన ఇబ్బంది లేకుండా, రాచమార్గంలో రావచ్చని యుఎస్ సిటిజన్ షిప్ అండ్ ఇమిగ్రేషన్ (యుఎస్ సిఐఎస్) ప్రకటించింది. బిజినెస్ లేదా టూరిస్ట్ వీసాపై అమెరికాకు వచ్చి ఉద్యోగం వెతుక్కోవచ్చని, ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చని పేర్కొంది. బి1, బి2 వీసాదారులకు ఈ అవకాశం కల్పించింది. ఇలా బిజినెస్, టూరిస్ట్ వీసాపై వచ్చే వారు అమెరికాలో ఉద్యోగం పొందినట్లయితే, తమ వీసా స్టేటస్‌ను మార్చుకోవాల్సి ఉంటుందని తెలిపింది. ఉద్యోగాల నుంచి తొలగింపునకు గురైన నాన్ ఇమిగ్రెంట్ వర్కర్‌లు (వలసేతర కార్మికులు) 60 రోజుల్లోపు దేశం వీడి పోవడం మినహా మరో ఆప్షన్ లేదని తప్పుగా అర్థం చేసుకున్నట్లు యుఎస్ సిఐఎస్ పేర్కొంది. ఉపాధి రద్దు అయిన నాటి నుంచి ఈ 60 రోజుల కాల పరిమితి వర్తిస్తుందని, ఒకవేళ అర్హత ఉంటే వారు యుఎస్‌లోనే అప్పటి వరకు ఉండొచ్చని తెలిపింది. ఈ కాలంలో నాన్ ఇమిగ్రెంట్ స్టేటస్‌ను మార్చాలంటూ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని సూచించింది. కొత్త ఉద్యోగం సంపాదించుకోవచ్చని పేర్కొంది. ఉద్యోగ ధృవీకరణకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించింది.

# రూ.1592 కోట్ల లోటుబడ్జెట్‌తో మేఘాలయ

**షిల్లాంగ్, మార్చి 23:** మేఘాలయ వార్షిక బడ్జెట్ 1592 కోట్లతో అసెంబ్లీలోప్రవేశపెట్టారు. ముఖ్యమంత్రి కోన్రాడ్ సంగ్మా గురువారం కొత్త బడ్జెట్‌ను ఎలాంటి పన్నులు లేకుండా ప్రవేశపెట్టారు. అంతేకాకుండా రాష్ట్రాన్ని బిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తామని ప్రకటించారు. రాష్ట్ర స్థూలుత్పత్తి 2023:24 సంవత్సరానికిగాను 46,600 కోట్లుగా ఉంది. 11.5శాతం వృద్ధి నమోదుచేస్తుందని అంచనావేసారు. రాష్ట్ర ఆర్థికలోటు 3.42శాతంంగా ఉంది. జిడిపిలో అంచనాలకు అనుగుణంగానే ఉందని తెలింది. రాష్ట్ర జిఎస్‌డిపి ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో 41,779 కోట్లుగా ఉంది. రాష్ట్రానికి రాబడులు 21,781 కోట్లుగా ఉన్నాయని, రుణాలు 2339 కోట్లు మినహాయిస్తే రాబడులు 19,414 కోట్లుగా ఉంటాయని అంచనావేసారు. అలాగే ప్రభుత్వ వ్యయం 22,022 కోట్లుగా ఉంటుందని వెల్లడించిన ముఖ్యమంత్రి రుణాల చెల్లింపులు 988 కోట్లు మినహాయిస్తే 3140 కోట్లు ప్రభుత్వ వ్యయం పెరిగిందన్నారు. వడ్డీచెల్లింపులకుగాను 1169 కోట్లు, పింఛన్ చెల్లింపులకుగాను 1794 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. 2023:24 సంవత్సరానికిగాను వార్షిక బడ్జెట్ 1592 కోట్లతో ఉంటుందని, జిఎస్‌డిపిలో 3.42 శాతంగా లోటు ఉందని సీఎం సంగ్మా వివరించారు.

# పార్టీ నిబంధనలు సడలిస్తే ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేస్తా

## తమిళనాడు మాజీ ఉప ముఖ్యమంత్రి పన్నీర్‌సెల్వం



**చెన్నై, మార్చి 23:** అన్నాడిఎంకెలో శాశ్వత ప్రధాన కార్యదర్శి జయలలితేనంటూ ఇన్నాళ్లు ప్రకటించిన ఆ పార్టీ బహిష్కృత నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి పనీర్‌సెల్వం మనసు మార్చుకున్నారు. పార్టీ నిబంధనలు సడలిస్తే ఆ పదవికి పోటీ చేస్తానని, అందువల్ల తనకు ఆ అవకాశం కల్పించాలని మద్రాస్ హైకోర్టును అభ్యర్థించారు. అన్నాడిఎంకె ప్రధాన కార్యదర్శి పదవి ఎన్నికలను రద్దుచేయాలని కోరుతూ ఒపిఎస్ మద్దతు ఎమ్మెల్యేలైన మనోజ్ పాండ్యన్, వైద్యలింగం, పార్టీ ప్రముఖుడు జెసిడి ప్రభాకర్ దాఖలు చేసిన పిటిషన్‌పై అంతకుముందు ఒపిఎస్ వర్గం నిర్వహించిన సర్వసభ్యమండలి తీర్మానాలను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కుమరేశ్‌బాబు విచారణ సందర్భంగా ఒపిఎస్ తరఫు న్యాయవాది గురు కృష్ణకుమార్ ఈ మేరకు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన వాదనలు వినిపిస్తూ జయమాత్రమే శాశ్వత ప్రధాన కార్యదర్శి అంటూ గత సర్వసభ్యమండలి సమావేశంలో పార్టీ సమన్వయకర్త, ఉప సమన్వయకర్త సమక్షంలో చేసిన తీర్మానమే శాశ్వతంగా అమలులో ఉంటుందని, అయితే ఆ తీర్మానానికి గండికొట్టేలా మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి వర్గీయులు పార్టీ నిబంధనలు తమకు అనుకూలంగా సవరించుకున్నారని చెప్పారు. ఒపిఎస్1977 నుంచి పార్టీ సభ్యత్వం కలిగి ఉన్నారని, పార్టీలో కీలక పదవులు, ఉప ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి పదవులు కూడా చేపట్టారని, అంతేకాకుండా మాజీ ముఖ్యమంత్రి జయ మృతి తర్వాత పార్టీలో ద్వంద్వ నాయకత్వం సాగేలా పార్టీ నియమావళిని సవరించి 2021డిసెంబర్ ఆరున సమన్వయకర్త, ఉప సమన్వయకర్త పదవులు సృష్టించారని గుర్తు చేశారు. ఈ పదవుల్లో ఒపిఎస్, ఇపిఎస్ 2026 వరకు కొనసాగాల్సి ఉందని, అయితే అర్థాంతరంగా ఒపిఎస్‌ను పార్టీ నుంచి బహిష్కరించారన్నారు. తాత్కాలిక ప్రధాన కార్యదర్శి పదవిని పొందాలన్న కాంక్షతోనే ఇపిఎస్ వర్గీయులు పార్టీ నిబంధనలను తమకు అనుకూలంగా మార్పులు చేసుకుంటున్నారని తెలిపారు. తాజాగా ప్రధాన కార్యదర్శి పదవి ఎన్నికలు ప్రకటించి, పార్టీ కార్యకర్తలు, సీనియర్ సభ్యుల ప్రమేయం లేకుండా ఆ పదవికి ఎన్నిక జరుగుతుందని కొత్త నిబంధనలు చేశారని వివరించారు. 2021 సర్వసభ్య మండలి నిర్ణయం మేరకు ఒపిఎస్ పార్టీ సమన్వయకర్తగా కొనసాగిల్సి ఉందని, ఆ తర్వాతే పార్టీలో కొత్త పదవులకు ఎన్నికలు జరగాలని పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం కూడా పార్టీ సమన్వయకర్త, ఉప సమన్వయకర్త పదవులను గుర్తించిందని, ప్రధాన కార్యదర్శి పదవిని ఇంకా గుర్తించలేదన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

ఒపిఎస్‌ను పార్టీ నుండి తొలగించే సమయంలోనూ పార్టీ నిబంధనలు అతిక్రమించారని, ముందుగా ఎలాంటి సంజాయిషీ కోరకుండానే అప్రజాస్వామిక పద్ధతిలో బహిష్కరించారని తెలిపారు.

ఈ సందర్భంగా ఇపిఎస్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ సర్వసభ్యమండలికే పార్టీలో సర్వాధికారాలున్నాయని, ఆ మేరకు పార్టీ నిబంధనలు సవరించి సమన్వయక్త, ఉపసమన్వయకర్త పదవుల్ని రద్దు చేశామని వివరించారు.

# ఏప్రిల్ నుంచి అమల్లోకి బిఎస్6 కొత్త నిబంధనలు

**న్యూఢిల్లీ, మార్చి 23:** వాహనాలు విడుదల చేసే కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు రెండేళ్ల క్రితం బిఎస్ 6 ప్రమాణాలను ప్రభుత్వం అమలు చేసింది. తాజాగా కేంద్రం ఏప్రిల్ నుంచి బిఎస్ 6 రెండో దశను అమలు చేయనుంది. బిఎస్ 6 2.0గా పిలిచే ఈ దశలో ఆటోమొబైల్ తయారీ కంపెనీలు రియల్



డ్రైవింగ్ ఎమిషన్ ప్రమాణాలను తప్పక పాటించాలి. వీటిని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి రూపొందించింది. తర్వాత వాటిని బిఎస్ 2, బిఎస్ 3, బిఎస్4గా అప్‌గ్రేడ్ చేస్తూ వచ్చింది. 2020లో కేంద్రం బిఎస్ 6 ప్రమాణాలను ప్రవేశపెట్టింది. వీటి ప్రకారం వాహనాలు విడుదల చేసే కార్బన్‌డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోకార్బన్స్, నైట్రోజన్ ఆక్సైడ్ వంటి ఉద్గారాలు పరిమితిని దాటకూడదు. ఇందులో భాగంగా కార్ల తయారీ కంపెనీలు వాహనాలు విక్రయించే ముందు వాటిని ఉద్గారాల విడుదలను ప్రయోగశాలల్లో పరీక్షించాలి. బిఎస్ 6 ప్రమాణాలకు అనువుగా ఉంటేనే సదరు వాహనాన్ని విక్రయించాలి. ఆర్‌డిఇ ప్రమాణాల ప్రకారం కార్లను తయారు చేయడం ఆటోమొబైల్ సంస్థలకు వ్యయంతో కూడుకున్న వ్యవహారం. దీనివల్ల కంపెనీలు కార్ల ధరలను తప్పక పెంచాల్సిన పరిస్థితి. దాంతో మోడల్, ఫీచర్ల ఆధారంగా కొనుగోలుదారుడు సుమారు రూ.50 వేల నుంచి రూ.1 లక్ష వరకు అధిక ధర చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటికే మెర్సిడెజ్, హ్యుందాయ్, టాటా సంస్థలు బిఎస్ 6 రెండో దశ ప్రమాణాలతో వాహనాలను మార్కెట్లోకి విడుదల చేశాయి. మరోవైపు డీజిల్ కార్లలో 2.0 లీటర్ల ఇంజిన్, అంతకన్నా తక్కువ సామర్థ్యం కలిగిన వాహనాలకు అధిక ధర కలిగిన ఈ డివైజ్‌లను బిగించడం ఆటోమొబైల్ సంస్థలకు గిట్టుబాటు కాదని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అందుకే పలు కంపెనీలు 2.0 లీటర్ల ఇంజిన్ సామర్థ్యం కలిగిన కార్ల విక్రయాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. ఈ జాబితాలో హోండా, హ్యుందాయ్, రెనాల్ట్, మారుతి సుజుకి, మహీంద్రా కంపెనీల కొన్ని మోడల్స్ ఉన్నాయి. వీటిలో ఎంట్రీ లెవల్ పెట్రోల్ మోడల్స్ కూడా ఉండటం గమనార్హం. ఏయే మోడల్స్ విక్రయాలు నిలిచిపోతాయే దానిపై పూర్తి స్పష్టత రానప్పటికీ మార్కెట్ వర్గాల సమాచారం ప్రకారం కొన్ని ప్రముఖ కంపెనీల మోడల్స్ ప్రస్తుతం అమ్మకాలునిలిచిపోయే ముప్పు ఏర్పడుతోంది.



# కుమారుడి సమాధిపై క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి వెబ్‌సైట్‌కు అనుసంధానం చేసిన తండ్రి

**తిరువనంతపురం, మార్చి 23:** చిన్న వయసులోనే మృతిచెందిన కుమారుడి జ్ఞాపకాలను పదిలంగా ఉంచేందుకు ఓ తండ్రి వినూత్న నిర్ణయం తీసుకున్నారు. సమాధిపై ఓ క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేసి దానిని కుమారుడి పూర్తి వివరాలున్న వెబ్‌సైట్‌కు అనుసంధానం చేశారు. కేరళలోని త్రిసూర్‌లో జరిగిందీ ఘటన. 26 ఏళ్ల డాక్టర్ ఇవిన్ ఫ్రాన్సిస్‌కు సంగీతంలోను, క్రీడల్లోనూ ప్రావీణ్యం ఉంది. 2021లో ఆయన బ్యాడ్మింటన్ ఆడుతూ ఒక్కసారిగా కుప్పకూలి మరణించారు. కురియాచిరలోని సెయింట్ జోసేఫ్ చర్చిలో అంత్యక్రియలు నిర్వహించారు. తమ కుమారుడు ఆదర్శ జీవితం గడపడంతో అతడి జ్ఞాపకాలను సజీవంగా ఉంచాలని భావించిన తండ్రి ఫ్రాన్సిస్ ఇవిన్ సమాధిపై క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి దానిని అతడి పూర్తి వివరాలున్న వెబ్‌సైట్‌తో అనుసంధానం చేశారు. ఇవిన్ జీవించి ఉన్నప్పుడు వివరాలన్నింటినీ క్యూఆర్‌కోడ్ రూపంలో భద్రపరిచి ఉంచేవాడని, ఇప్పుడు అతడి విషయంలోనూ అదే చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. తన కుమారుడి సమాధిని సందర్శించిన వారికి అతడి పేరు మాత్రమే కాక ఎలా జీవించాలో కూడా తెలియాలన్న ఉద్దేశంతోనే క్యూఆర్‌కోడ్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

# ఎన్నికల నేపథ్యంలో రాజస్థాన్ పార్టీచీఫ్‌ను మార్చిన బిజెపి

## బ్రాహ్మణనేత ఎంపి సిపిజోషి నియామకం



**జైపూర్, మార్చి 23:** రాజస్థాన్‌లో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకోసం బిజెపి కసరత్తులు ముమ్మరంచేసింది. లోక్‌సభ ఎంపి సిపిజోషిని రాజస్థాన్ బిజెపి అద్యక్షుడుగా ప్రకటించింది. రాజస్థాన్‌లో కీలకంగా ఉన్న బ్రాహ్మణుల ఓట్లను రాబట్టుకునేందుకే జోషిని నియమిస్తున్నట్లు ఆపార్టీ సంకేతాలిచ్చింది. రెండు ప్రధాన కులాల్లో సమన్వయం పాటిస్తూ ఈమేరకు బ్రాహ్మిణ్ నేతను నియమించినట్లు తెలుస్తోంది. రాజ్‌పుత్‌లు, జాట్లు రాజస్థాన్‌లో ప్రధానంగా ఓట్లను ప్రభావితం చేస్తారన్నది తెలిసిందే. చితోర్‌ఘర్ ఎంపిగా రెండుపర్యాయాలుగెలిచిన 47 ఏళ్ల సిపిజోషి అత్యంత నిరాడంబరంగా కనిపిస్తారు. ఎన్నికల్లో అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందిన ప్రతిష్ట ఆయనకు ఉంది. రాజస్థాన్ బిజెపిలోని ఏ వర్గానికి చెందని నేతగా ఆయనకు పేరుంది. ప్రస్తుతం జైపూర్‌లోని అంబర్‌నియోజకవర్గం నుంచి ఎన్నికైన ఎమ్మెల్యే సతీష్‌పూనియా బిజెపి చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. మాజీ సిఎం వసుంధరరాజేతో పూనియాకు అంతగా సంబంధాలు లేవని అందువల్లనే ఆయన్ను మార్చాల్సి వచ్చిందన్న వార్తలు కూడా వచ్చాయి. వసుంధరరాజేకు రాజస్థాన్‌లో అభిమానగణం ఎక్కువగానే ఉందన్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది చివరిలోగాని వచ్చే ఏడాదికాని రాజస్థాన్ అసెంబ్లీకిఎన్నికలు జరగనున్నాయి. రాజస్థాన్‌లో తమ ప్రాభవం మరోసారి నిరూపించుకునేందుకు ఈసారి బిజెపి వ్యూహాలను మారుస్తోంది. అంతేకాకుండా పలు రాష్ట్రాల్లో చీఫ్‌లను కూడా మారుస్తోంది.

కొత్తతరానికి ప్రాధాన్య తని స్తోంది. ఒబిసి ఓట్లను అత్యధికంగా రాబట్టుకునేందుకు ఎమ్మెల్సీ సామ్రాట్‌చౌదరిని బీహార్‌యూనిట్ ఛీఫ్‌గా నియమించింది. రాష్ట్ర మాజీ మంత్రి మన్మోహన్‌సమాల్‌ను ఒడిశా ఛీఫ్‌గా నియమించింది. ఢిల్లీ వ ర్కింగ్‌ప్రెసిడెంట్ వీరేంద్ర సచ్‌దేవను పదోన్నతి కల్పించి ఢిల్లీ బిజెపి అధ్య క్షుడుగా నియమించింది.

# పంజాబ్, హర్యానాలకు జలవనరులపై హిమాచల్ సుంకం విధింపు

**ఛండీఘర్, మార్చి 23:** హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వం నదీజలాలపై సుంకం విదించడాన్ని పంజాబ్, హర్యానా అసెంబ్లీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. హైడ్రోపవర్‌ప్రాజెక్టులపై హిమాచల్‌ప్రదేశ్‌ప్రభుత్వం సుంకాలను విధిస్తూ ఆర్డినెన్స్ జారీచేయడంపై ఈ రెండు రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. కేంద్రం వెంటనే ఈ అంశంలో జోక్యంచేసుకుని సుంకాలను ఉపసంహరింపచేయాలని డిమాండ్‌చేసాయి. హిమాచల్‌ప్రభుత్వం మాత్రం తమకు చట్టపరంగా సుంకం విదించే అధికారం ఉందని వాదిస్తోంది. పంజాబ్ జలవనరులశాఖ మంత్రి గుర్మీత్‌సింగ్‌మీత్‌హేయర్ ఈ తీర్మానాన్ని రాష్ట్ర అసెంబ్లీలోప్రవేశపెట్టారు. ఈ సుంకం విధింపువల్ల రాష్ట్రానికి రూ.1200 కోట్ల అదనపు భారం పడుతుందని, ఎక్కువశాతం పంజాబ్‌లోనే ఉన్నందున అధికభారం తమపైనే ఉంటుందని తెలిపారు. అంతర్‌రాష్ట్ర జలవివాదాల చట్టం 1956కు విరుద్ధంగా ఈ సుంకాల విధింపు ఉన్నదని వారు వాదించారు.

హిమాచల్‌ప్రదేశ్ సుంకాలు అక్రమంగా విధిస్తోందని, వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ హర్యానా అసెంబ్లీలోకూడా ముఖ్యమంత్రిమనోహర్‌లాల్ ఖట్టర్ తీర్మానం ప్రతిపాదించి ఆమోదించారు. హర్యానాకు సుంకం విధించాల్సిన అవసరం లేదని హిమాచల్ వెంటనే విత్‌డ్రాచేసుకోవాలని కోరారు.

# జగ్గయ్యపేట మున్సిపాల్టీని ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్‌డి సత్యనారాయణ



**జగ్గయ్యపేట, మార్చి 23, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి గురువారం హఠాత్తుగా విచేసిన రీజనల్ డైరెక్టర్ (ఆర్‌డి) సత్య నారాయణ మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘ వేంద్రతో కలిసి పారిశుధ్య నిర్వహణ, వార్డు సచివా లయాల సిబ్బంది పనితీరులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎర్రకాల్వ కట్ట నివాసిత ప్రాంతవాసులు ఎర్రకాల్వ డ్రైన్‌లో మురుగునీటి పారుదల లేకపోవటం వలన దోమల సమస్యతో తల్ల డిల్లుతున్నట్లు ఫిర్యాదుచేశారు. అయితే మున్సిపల్ పారిశుధ్య విభాగం కార్మికులు ఆర్‌డి విచ్చేసే సరికే ఎర్రకాల్వలోని చెత్త, మురుగు తొలగింపు చేపట్టారు. కమిషనర్ వివి శివకోటేశ్వరరావు, శానిటరీ అధికారి కొండూరి దుర్గాప్రసాదు పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్నారు. కాగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో కౌన్సిలర్లు పలుమార్లు పారిశుధ్య సమస్యలపై ఫిర్యాదుచేసినా సిబ్బందిలో ఏమాత్రం స్పందన లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్ ఆర్‌డికి విన్నవించారు. సచివాలయాల సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వర్తించాలని, పారిశుధ్య నిర్వహణలో తడిచెత్త పొడిచెత్తను విడిగా సేకరించాలని, నిర్లక్ష్యం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్‌డి సత్యనారాయణ హెచ్చరించారు. కాగా ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను ఆలోచనలను అనుసరించి పట్టణంలో రానున్న కాలంలో చేపట్టనున్న అభివృద్ధి పనుల గురించి, నిధుల వెసులుబాటు, పలుశాఖల అధికారుల సమన్వయం గురించి చైర్మన్ రాఘవేంద్ర ఆర్‌డితో చర్చించారు. సాయంత్రం సచివాలయం, మున్సిపల్ సిబ్బందితో కౌన్సిల్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించి దశాదిశ నిర్దేశం చేశారు.

# టిడిపి పడిలేచిన కెరటం, దేవుడు చక్కగా స్క్రిప్ట్ ఇచ్చాడు

## ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, మార్చి 23, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం విజేతలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ టిడిపి పడిలేచిన కెరటం... దేవుడు చక్కగా స్క్రిప్ట్ ఇచ్చాడు. 23 సంఖ్య తమకు కలిసివచ్చేటట్టు చేశాడు... హిందూపురం నుంచి ఇచ్ఛాపురం వరకు ఒకటే గాలి వీచింది...టీడీపీకి ఆకర్షణ పెరిగింది అని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్స్ అని వైసీపీ వారే అన్నారు. సెమీస్‌లో ఓడిపోతే ఇక ఫైనల్స్ స్థానం వుండదు... వైసీపీకి ఇది తీవ్రమైన ప్రతికూల ఫలితాలు రానున్నాయి. జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన ఒక్క ఛాన్స్ అయిపోయిందని స్పష్టమైన తీర్పుకు ఇది సాంకేతం అని వివరించారు. వైసీపీకి పతనానికి ఆరంభం ఇది.... ఎక్కడా సౌండ్ లేకుండా వైసీపీకి రౌండ్ పడిందన్నారు. ఎమ్మెల్సీ అనూరాధాను గెలిపించారు..... సీనియర్ మినిస్టర్లను ఉపయోగించి మాక్ పోలింగ్ నిర్వహించినా ఫలితం లేకపోయింది. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో వరుసగా విజయాలే వస్తున్నాయి...అని అన్నారు. విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ 108 నియోజకవర్గాల నుంచి గ్రాడ్యుయేట్ లు పెద్దెత్తున పాల్గొని టీడీపీని గెలిపించారు. ఆ పార్టీలో వున్న వారు కూడా నేడు టీడీపీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారు. 23వ తేదీన 23మంది ఎమ్మెల్యేలతో టీడీపీ గెలవడం ఒక సందేశం అని అన్నారు. నియంతలా పాలించారు కాబట్టే జగన్‌ను సాగనంపడానికి అందరూ చూస్తున్నారు. సమావేశంలో శాసనసభ మాజీ సభ్యులు దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ మాట్లాడారు ఉత్తర నియోజకవర్గం ఇంచార్జ్ చిక్కాల విజయబాబు కార్పొరేటర్ గొలగాని వీరారావు తెలుగు యువత అధ్యక్షుల పలిశెట్టి తాతాజీ మాజీ కార్పొరేటర్ పైలా ముత్యాలనాయుడు ఈతలు పాక సుజాత విల్లూరి చక్రవర్తి పోడుగు కుమార్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు తినిపించారు.

# 7వ రోజు కొనసాగిన శాసనమండలి సమావేశాలు

**సచివాలయం, మార్చి23, ప్రభాతవార్త:** మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అధ్యక్షతన సభ ప్రారంభం కాగానే ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని చేపట్టారు. తొలుత నిధుల లేమి వల్ల పంచాయతీలలో పారిశుధ్య, అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? 14, 15వ ఆర్థిక సంఘాలు విడుదల చేసిన పంచాయతీ నిధులను విద్యుత్ ఛార్జీల వంటి ఇతర అవసరాలకు మళ్లించిన విషయం వాస్తమేనా? అయితే వాటి వివరములపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉపముఖ్యమంత్రి సమాధానం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన విధులన్నింటినీ గ్రామపంచాయతీలకు సర్దుబాటు చేయడం అయిందని పంచాయతీల కొరకు విడుదల చేసిన నిధులను ఇతర అవసరాలకు మళ్లించలేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మూర్గదర్శకాలు ప్రకారం పారిశుధ్య నిర్వహణ రాబినేటర్ సమకూర్చడం విద్యుత్ బిల్లులు మొదలైన వాటిని చెల్లించే నిమిత్తం గ్రామపంచాయతీల అభివృద్ధి కార్యక్రమాల కోసం ఈ నిధులను వినియోగించడం అవుతుందని మంత్రి సమాధానం ఇచ్చారు. అనంతరం వైఎస్సార్ చేయూత పథకం ప్రధాన లక్ష్యం, లబ్ధి పొందిన లబ్ధిదారుల సంఖ్య, ఖర్చు చేసిన మొత్తం వివరాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉపముఖ్యమంత్రి సమాధానం ఇచ్చారు. 45-60 సంవత్సరాల మధ్య వయసు గల బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సామాజిక వర్గాలకు చెందిన మహిళలకు నాలుగు దశల్లో రూ.75 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించడం వైఎస్సార్ చేయూత ప్రధాన ఉద్ధేశం అన్నారు. ఇప్పటి వరకు ఖర్చు చేసిన వివరాలను మంత్రి వెల్లడించారు.

# కృత్రిమ మేధకు మానవ జీవితాలను మెరుగుపరిచే శక్తి ఉందన్న నిపుణులు

**విశాఖపట్నం, మార్చి 23, ప్రభాతవార్త :**కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైతోంది. అనేక రకాల యంత్రాలు మనుషులు చేసే పనులు పూర్తిగానో లేదా పాక్షికంగానో వందలాది ఏళ్లుగా చేస్తున్నాయి. ఇప్పటి వరకూ మానవుల మేధస్సుతో మాత్రమే సాధ్యమవుతాయనుకున్న కార్యాలను ఇక ముందు కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ ఆధారిత యంత్రాలు చేస్తాయని వార్తలు వస్తున్నాయి. క్రమంగా రూపుదిద్దుకుంటున్న ఈ పరిణామాన్నే కృత్రిమ మేధస్సు (ఏఐ) అని పిలుస్తున్నారు. డ్రైవర్ లేకుండా నడిచే కార్లు, మనుషుల ప్రసంగాలను యంత్రాలు అర్ధంచేసుకోవడం, పూర్తిగా బుద్ధిబలంతో ఆడే చదరంగం వంటి ఆట్లో ఏఐ వినియోగం కంప్యూటర్ (యంత్రం) సాయంతో జరిగే అనువాదం ఇవన్నీ నేడు కృత్రిమ మేధస్సు కింద పరిగణిస్తున్నారు. ఇక ఈఏఐ వినియోగం అన్ని రంగాల్లో పెరిగితే శిక్షణ పొందిన చదువుకున్న మనుషులకు ఉపాధి లేకుండా పోతుందని యా ంత్రాలే ఉద్యోగాలు చేస్తాయేమోనని కొందరు భయపడుతున్నారు. ఇలాంటి భయాందోళనలకు సరైన ఆధారాలు లేవని కొందరు సాంకేతినిపుణులు చెబుతున్నారు. టెక్నాలజీ పుపరోగమించేకొద్దీ ఇది వరకు కృత్రిమ మేధస్సు కింద పరిగణించిన అనేక విషయాలు కాలం చెల్లిన అంశాలుగా మారిపోతాయని కూడా వారు జోస్యం జెబుతున్నారు. ప్రస్తుత కృత్రిమ మేధస్సు దశ రాక ముందు ప్రయాణీకులను టాక్సీలతో అనుసంధానం చేసే కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ వినియోగించడం ఊహకే అందని అంశం . మరి ఈ పనిచేయడం ద్వారా ఊబర్ అనే కంపెనీ ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాపారసంస్థల్లో ఒకటిగా ఎదిగిపోయింది. ఏ సమయంలో ఏఏ ప్రాంతాల్లో జనం టాక్సీల కోసం రోడ్ల మీదకు వస్తారనే విషయాన్ని యంత్రాల్లో జనంటాక్సీల కోసం రోడ్ల మీదకు వస్తారనే విషయాన్ని యంత్రాల ద్వారా కృత్రిమ మేధను ఉపయోగించి తెలుసుకుని ఊబర్ కోట్లాది డాలర్ల వ్యాపారం చేస్తోంది. ఇదే పద్ధతిలో గూగుల్ కూడా ప్రజలు తన ఆన్‌లైన్ సేవలను ఎలా వాడుకుంటున్నారో తెలుసుకోవడానికి ఈ సేవలను మెరుగుపరచబానికి కూడా నేడు కృత్రిమ మేధను వినియోగిస్తోంది గూగుల్ కృత్రిమ మేధలో తొలి కంపెనీగా పనిచేస్తుంది అని 2017లోనే ఈ కంపెనీ సీఈఓ సుందర్ పిచ్చయ్ ప్రకటించారు కంప్యూటరీకరణ ఆరంభంలోనూ జనంలో నిరుద్యోగంపై భయాందోళనలు. 1980 చివర్లో 1990ల్లో బ్యాంకుల్లో ఇతర రంగాల్లో కంప్యూటీకరణ ప్రక్రియ ఆరంభమైనప్పుడు కూడా ఇండియా సహా అనేక వర్ధమాన పారిశ్రామిక దేశాల్లో కంప్యూటర్లు వాడకంతో నిరుదో ్యగం ప్రబలుతుంది.అని ట్రేడ్ యూనియన్ల నేతలు సహా అనేక మంది భయపడ్డారు కాని అలాంటి విపత్తు ఏదీ రాలేదు వాస్తవానికి కంప్యూటర్ సాఫ్ట్ వేర్ విస్తృత వినియోగంతో లక్షలాది ఉద్యోగాలు అదనంగా వచ్చాయి.మూడొందల ఏళ్ల క్రితం పారిశ్రామిక విప్లవం మొదలైనప్పుడు కూడా మనుషులకు పనిలేకుండా పోతుందని అనుమానించారు కాని యంత్రాలు మానవ జీవితాన్ని సుఖమయం చేయడమేగాక కొత్త రం ఉద్యోగాలు సృష్టించడానికి తోడ్పడ్డాయి. కంప్యూటర్ సైంటిస్టుల దశాబ్దాల కృషి వల్ల జీసీటీ వంటి కృత్రిమ మేధ మోడళ్లు ఇప్పుడు వినియోగంలోకి వచ్చాయిని ఏ టెక్నాలజీ హఠాత్తుగా ఊడిపడదని ఐటీ దిగ్గజం మైక్రోసాఫ్ట్ స్థాపకుడుబిల్ గేట్స్ ఇటీవల చెప్పారు. చూడగలిగే చదవగలిగే కనీసం ఆలోచిస్తున్నట్టు కనిపించే యంత్రాలను రూపొందించడానికి కొన్నేళ్లుగా కంప్యూటర్ శాస్త్రవేత్తలు చేస్తున్న పరిశోధనలు ఇప్పుడు ఫలిస్తున్నాయని గేట్స్ ఓ ప్రకటనలో వివరించారు. ఇదేమీ చివరి దశ అభివృద్ధి కాదు కాలంతో పాటు ఏఐ మరింత ముందుకు సాగుతుంది. మానవాళి శ్రేయస్సుకు కృత్రిమ మేధ ఉపకరిస్తుంది. అని ఆయన ఆశాభావం వ్యక్తంచేసారు. కృత్రిమ మేధ ప్రగతితో ఎదురయ్యే సమస్యలపై దృష్టిక కేంద్రీకరరించి వాటిని పరిష్కరించవచ్చు ప్రజల జీవితాలను మెరుగైన రీతిలో మలిచే సామర్థ్యం కృత్రిమ మేధకు ఉందని పలువురు ఐటీ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో మెరిసిన ఆంధ్రప్రదేశ్ తిరుపతి క్రీడాకారుడు డా. జి. దేవిశ్రీప్రసాద్



క్రీడాకారుడు దేవిశ్రీ ప్రసాద్‌ను అభినందిస్తున్న దృశ్యం

**తిరుపతి (క్రీడ), మార్చి 23, ప్రభాతవార్త** ఇప్పటికే జాతీయ స్థాయిలో అనేక పథకాలు సాధించిన రికార్డులు సాధించడంలో మేటి క్రీడాకారుడుగా ఎన్ని కష్టాలు ఉన్నా తల్లి, తండ్రి జి. లోకనాథం, జి. పద్మ, జి. వీణ ప్రభ, స్కేటింగ్ కోచ్ విజి ప్రేమ్‌నాథ్ ప్రోత్సాహంతో తిరుపతి జిల్లా నుంచి అంతర్జాతీయ క్రీడాకారుడిగా సింగపూర్‌లో జరగనున్న ఐస్ స్కేటింగ్ పోటీలకు అర్హత సాధించడం ఆంధ్రప్రదేశ్ తిరుపతి జాల్ల గర్వకారణం. ఇంటర్నేషనల్ ఐస్‌స్కేటింగ్‌కి ఎంపికైన జి. దేవిశ్రీప్రసాద్ మే ఒకటవ తేది నుండి రెండు రోజులు పాటు సింగపూర్‌లో జరిగే ఐస్ స్కేటింగ్ పోటీలలో మొట్టమొదటి సారిగా మన ఆంధ్రప్రదేశ్ నుండి అంతర్జాతీయ ఐస్ స్కేటింగ్‌కి ఎంపిక అయ్యాడు. జి. దేవిశ్రీ ప్రసాద్ పథకాలు సాధించాలని ఆంధ్రప్రదేశ్‌కి మన తిరుపతి జిల్లాకి మంచి పేరు తేవాలని జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ బాలాజీ, జిల్లా స్పోర్ట్స్ అధికారి సెట్విన్ సిఈఓ మురళీకృష్ణ రెడ్డి, శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏవో సయ్యద్, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ పి. అనురాధ, స్కేటింగ్ కోచ్ విజి ప్రేమ్ నాథ్, క్రీడాకారులు అభినందించి దేవిశ్రీ ప్రసాద్‌ను తిరుపతి ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టాలని కోరుతున్నారు. క్రీడాకారులు క్రీడ ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# దక్షిణ మధ్య రైల్వేలో 20 వేలు దాటిన ఖాళీలు

- 219 ఆర్‌ఆర్‌సి నోటిఫికేషన్ ప్రకారం ఉన్న ఖాళీల సంఖ్య 11,195
- ప్రకటన ద్వారా ఎంపికైన వారు 8,433

**గుంతకల్లు రైల్వే, మార్చి 23 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో ఖాళీల సంఖ్య 20వేల మైలురాయిని దాటింది. గ్రూప్-డి నియామకాల ప్రక్రియ డివిజనల్ కేంద్రాల నుంచి ఆర్‌ఆర్‌బి, ఆర్‌ఆర్‌సిలకు బదలాయింపుతో వచ్చిన వినూత్న మార్పులతో దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని రాష్ట్రాలకు చెందిన నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపణలు ఉన్నాయి. స్థానికులకంటే, స్థానికేతరులే (ఇతర రాష్ట్రాలకు చెందిన వారు) దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో అధిక సంఖ్యలో ఉద్యోగాలు పొందడం, అనంతరం తమ తమ ప్రాంతాలకు తరలి పోతున్నందున ఖాళీల సంఖ్య కూడా షేర్ మార్కెట్‌లో సెన్సెక్‌ను తలపించే రీతిలో పెరిగిపోతోంది. రైల్వే శాఖ 2019లో వెల్లడించిన ఆర్‌ఆర్‌సి సెంట్రలైజ్డ్ నోటిఫికేషన్ నెంబర్ ఆర్‌ఆర్‌సి-01/2019 ప్రకారం దక్షిణ మధ్యరైల్వేలో మొత్తం 9,328 సాధారణ ఖాళీలు ఉండగా, రైల్వే యాజమాన్యం ఆధ్వర్యంలో యాక్ట్ అప్రెంటీస్ కోర్సు పూర్తి చేసిన వారికై 1,867 పోస్టులను కేటాయింపుతో కలిపి దాదాపుగా మొత్తం 11,195 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందుకు సంబంధించి సెప్టెంబర్/అక్టోబర్‌లలో ఆన్‌లైన్ పద్దతి ప్రకారం కంప్యూటర్ బేస్డ్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపింది. సిబిటి పరీక్షల నిర్వహణ జాప్యం కావడంతోపాటు, 2020 నుంచి కరోనా మహమ్మారి కారణంగా సిబిటి పరీక్షల నిర్వహణకు బ్రేక్ పడింది. కరోనా కేసుల సంఖ్య తగ్గుముఖం పట్టడంతో రైల్వే శాఖ గత ఏడాది ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 11ల మధ్య రోజుకు మూడు షిఫ్ట్‌లలో సిబిటి పరీక్షలు నిర్వహించింది. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి ఈ ఏడాది జనవరి 12 నుంచి 22 వరకు గట్టి నిఘా నేత్రాల మ ధ్య శారీరక సామర్థ్యం (పిఇటి) పరీక్షలను నిర్వహించింది. వీటిలో అర్హత సాధజంచిన అభ్యర్థులకు ఫిబ్రవరి 07 నుంచి 13 వరకు సర్టిఫికేట్ల పరిశీలన, వైద్య పరీక్షల ప్రక్రియను సైతం పూర్తి చేసింది. ఈ పరీక్షల్లో దక్షిణ మధ్య రైల్వే జోన్ మొత్తం 7,305 మంది అభ్యర్థులతోపాటు మరో 564 మంది రైల్వే యాజమాన్యం ఆధ్వర్యంలో శిక్షణ పొందిన యాక్ట్ అప్రెంటీస్ కోర్సు పూర్తి చేసిన అప్రెంటీస్‌లు కలిపి మొత్తం 7,869 మంది అభ్యర్థులు గ్రూప్-డికు ఎంపికయ్యారు. ఆర్‌ఆర్‌సి-01/2019లో 11,195 ఖాళీల భర్తికి నోటిఫికేషన్ విడుదల చేయగా ఇందులో కేవలం 7,869 మంది అభ్యర్థులు మాత్రమే ఎంపికైనందు, మిగిలిన 3,326 మపోస్టులను ఖాళీల బ్యాంకు ఖాతాలో జమ అయినట్టే. ఈ ఏడాది ఫిబ్రవరి 03న పార్లమెంట్‌లో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, రాజ్య సభ సభ్యుడు మల్లికార్జున ఖర్గే అడిగిన రాతపూర్వక ప్రశ్న(నెంబర్ 302) కు సమాధానంగా దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో మొత్తం 16,829 నాన్ గెజిట్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు రాత పూర్వకంగా వెల్లడించారు. ఈ లెక్కన 2019 ఆర్‌ఆర్‌సి నోటిఫికేషన్‌లో భర్తీకి నోచుకోకుండా మిగిలిపోయిన 3,326 గ్రూప్-డి పోస్టులతోపాటు 16,829 నాన్ గెజిట్ పోస్టులు కలిసి దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 20,105 గ్రూప్-సి,డి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటితోపాటు మరో 65 గెజిటెడ్ అధికారుల పోస్టులు సైతం ఖాళీగా ఉన్నట్లు అభిజ్ఞ వర్గాల సమాచారం.

# జగన్ డౌన్ ఫాల్ మొదలైంది

## ప్రజలే కాదు సొంత పార్టీ ఎమ్మెల్యేలు కూడా నమ్మటం లేదు

## అనురాధకి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్‌లు

**అనంతపురం, మార్చి 23 ప్రభాతవార్త బ్యూరో** సీఎం జగన్ పతనం ఎమ్మెల్సీ ఎన్నికలతోనే ప్రారంభమైందని మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌లు అన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తమ స్వగృహంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయంపై వారు హర్షం వ్యక్తం చేశారు. వెంకటాపురంలో పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. వైసిపికి ఓటమి పరంపర టిడిపికి విజయాల జోరు కొనసాగుతోందని కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్‌లకు కార్యకర్తలు మిఠాయిలు తినిపించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎన్ని ప్రలోభాలు పెట్టినా ఎన్ని క్యాంపు రాజకీయాలు చేసినా పంచుమర్తి అనురాధ గెలవడం ఒక చారిత్రాత్మక విజయమని పరిటాల సునీత, శ్రీరామ్‌లు అభిప్రాయ పడ్డారు. ఆమెకు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. 151 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని గర్వంతో విర్రవీగుతున్న సీఎం జగన్‌కు వరుస ఎదురు దెబ్బలు తగులుతున్నాయని అన్నారు.



నాదెండ్ల గ్రామంలో మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

# మంత్రి రజనీ పర్యటించినా రైతులకు అందని నష్టపరిహారం

## రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు విమర్శ

**నాదెండ్ల (పల్నాడుజిల్లా), మార్చి23,ప్రభాతవార్త:** నాలుగునెలల క్రితం కురిసిన అకాల వర్షాలలో పంట నష్టపోయిన రైతాంగాన్ని పరామర్శించేందుకు, పంట నష్టాలను పరిశీలించేందుకు మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాదెండ్ల గ్రామం వస్తున్నారని తెలిసి హడావుడిగా ఆయా గ్రామాలలో మంత్రి విడదల రజిని జిల్లా కలెక్టర్‌తో కలిసి పర్యటించడం జరిగిందని, అప్పటినుండి ఇప్పటివరకూ రైతులకు ఎటువంటి నష్టపరిహారం అందలేదని, కనీసం నష్టపరిహారం అంచనాలను కూడా తయారుచేయలేదని, మంత్రి పర్యటన ఫోటోలకు, ప్రకటనలకు పరిమితం అయిందని మాజీమంత్రి,రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. గురువారం ఇటీవల కురిసిన అకాలవర్షాలకు తడిచిన మిరి ్చ,మొక్కజొన్న తదితర పంటలను ఆయన పరిశీలించి నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాదెండ్లలో కౌలు రైతు 5 ఎకరాలలో రెండున్నర లక్షల రూపాయిలు మొక్కజొన్నకు పెట్టుబడిగా పెట్టి అకాల వర్షాలు, ఈదురు గాలులు వలన పంట పూర్తినా నేలమట్టం అయిందని, పంట నష్టపరిహారం తయారుచేయమన్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఎకరా పంటకు ఎంత నష్టపరిహారం చెల్లిస్తారో తెలపలేదన్నారు. నాదెండ్ల మండలంలో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు. నష్టపోయిన రైతాంగానికి వెంటనే నష్టపరిహారం అంచనాలు తయారుచేసి,నష్టపరిహారం అందించ వలసినదిగా ప్రత్తిపాటి డిమాండ్ చేశారు.

**ఫొటోలకు, ప్రకటనలకే పరిమితమైన మంత్రి రజనీ: ప్రత్తిపాటి విమర్శ**

మంత్రి విడదల రజిని ఫోటోలకి, ప్రకటనలకే పరిమితమయ్యారని ప్రత్తిపాటి అన్నారు. గత సంవత్సరం నవంబర్, డిసెంబర్ నెలలో కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతాంగాన్ని పరామర్శించేందుకు, పంటపొలాలను పరిశీలించేందుకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారని తెలిసి అప్పటికప్పుడు హడావుడిగా పల్నాడుజిల్లా కలెక్టర్‌తో కలిసి పర్యటించారని, కానీ ఇప్పటివరకు రైతులకు నష్టపరిహారం అందించకపోగా కనీసం పంట నష్టపరిహారం అంచనాలు కూడా తయారు చేయించలేదని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్రనాయకులు, జిల్లా నాయకులు, ముఖ్యనాయకులు, పార్టీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు రైతు సంఘ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో ఘోర రోడ్డు ప్రమాదం

- డివైడర్‌ను ఢీకొట్టిన కారు - ఇద్దరు యువకులు దుర్మరణం



**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)** ప్రతిరోజు ఏదో ఒకచోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ ప్రమాదాలు జరగటానికి ప్రధాన కారణం రోడ్డు భద్రత నియమాలు పాటించకపోటమే ముఖ్యంగా రాత్రిళ్ళు డ్రైవింగ్ చేసే వారు నిద్రలేమి కారణంగా ప్రమాదాలకు కారకులుగా నిలుస్తున్నారు. కనులు మూసుకొంటున్నా స్టీరింగ్ వదలకుండా ఎక్స్‌లేటర్‌ను పెంచుకొంటూ మృత్యువు బాటపడుతుంటారు. వారితో పాటుగా తోటి వారిని కూడా ప్రమాదాలకు బలి చేస్తుంటారు. ఇదే తరహాలో భీమిలి దరి తాళ్లవలస వద్ద వల్లందపేట జంక్షన్‌లో బుధవారం రాత్రి రోడ్డు ప్రమాద సంఘటన చోటుచేసుకుంది. విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం వెళ్తున్న వ్యాగన్ ఆర్ కారు డివైడర్ను ఢీకొట్టడంతో పల్టీలు కొట్టింది. ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మూడు గుళ్ళు సమీపంలో చోటుచేసుకున్న ఈ సంఘటనలో లాడే దుర్గాప్రసాద్ (24), పట్నాల సంతోష్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. నిద్రమత్తులో కారు డ్రైవ్ చేయడం వల్ల డివైడర్ను ఢీకొట్టినట్టు దర్యాప్తులో తేలింది. మృతులిద్దరూ శ్రీకాకుళానికి చెందిన వ్యక్తులేనని పోలీసులు నిర్ధారించారు. సంఘటన గురించి తెలిసిన వెంటనే భీమిలి సిఐ కె.లక్ష్మణమూర్తి అక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఫలించిన చంద్రబాబు వ్యూహం వైఎస్సార్సీ నేతలకు షాక్

**ఆదోని,మార్చి 23,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక శాసనసభ్యుల ఏడు స్థానాలకు సంబంధించి ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీల ఎన్నికల పోలింగ్ గురువారం వెలగపూడి అసెంబ్లీలో జరిగిన విషయం పాఠకులకు,ప్రజలకు విధితమే. ఈ ఎన్నికల బరిలో వైకాపా 7స్థానాల బరిలో తెదేపా తరుపున పంచుమూర్తి అనురాధ 1 స్థానం బరిలో నిలిచి తలపడి కలబడ్డారు. నిజానికి ఈ ఎన్నికల సమరంలో ఎమ్మెల్సీ తరుపున అభ్యర్థిగా నిలిచిన ఒక వ్యక్తి గెలవాలంటే 22మంది ఎమ్మెల్యేలు ఓటు వేయాలి. ఈ కోణంలో మనం చూసుకుంటే 2019ఎన్నికల సమరంలో తెదేపా 23సీట్లు గెలిచినా..నలుగురు ఎమ్మెల్యేలు తెదేపాకు బాయ్ చెప్పి వైసిపిలో ఉన్నారు. అంటే ఇక్కడ 19మంది ఎమ్మెల్యేలు ఉన్నట్లు ఈ మధ్య వైకాపాలో నుంచి ఆనం,కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాలకపక్షం నుంచి బయటకు వచ్చి వైకాపా పాలన పట్ల చట్టసభల్లో అసమ్మతితో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత చూపించారు. ఈ మేరకు తెదేపాకు మరో రెండు కలిసి 21వచ్చినట్లు అనుకున్నా గెలవడానికి మరొక్క ఓటు అవసరం ఇక్కడే తెదేపా అధినాయకుడు చంద్రబాబు పద్మవ్యూహం రచించి..పాలకపక్షం నుంచి చాలామంది ఎమ్మెల్యేలు అసమ్మతితో,పాలనా వైఫల్యంతో ఎంతోమంది ఉన్నారని గ్రహించిన బాబు ఇంకో ఓటు తనకు పడితే ఎమ్మెల్సీ మనదే గెలిచినా..ఓడినా..మనకు పోయేదేమీలేదు..అనే కోణంలో తెదేపా తరపున అభ్యర్థిని నిలిపారు. వైకాపా విషయానికి వస్తే 151+4+1 తెదేపా నుంచి వల్లభనేని వంశీమోహన్,మద్దాలి గిరిధర్,కరణం బలరామకృష్ణమూర్తి,వాసుపల్లి గణేష్ కుమార్,జనసేన నుంచి రాపాక వరప్రసాద్ రావులు బయటకు వచ్చి వైకాపా నీడలో ఉన్నారు. ఇందులో వైకాపా నుంచి ఆనం,కోటంరెడ్డి ఓట్లు తీసినా మొత్తం 156-2=154మంది వైకాపా బలం ఉన్నట్టు పాలక పక్షం గ్రహించి 7కి 7స్థానాలు మనదే అనే మత్తులో ఉంది. నిజానికి ఇక్కడ 22ఇంటు7=154వైకాపావి ఒక్క ఓటు చీలకుండ ఓటు పడితే ఏడుకు ఏడు ఎమ్మెల్సీలు వైకాపా కైవసం చేసుకుంటుంది. కాని..7పాలక పక్షానికి సంబంధించిన ఏ ఒక్క ఎమ్మెల్యే ఓటు అటునుంచి ఇటు తెదేపాకు పడుతుందని పాలకపక్షం గ్రహించలేకపోయింది. మొన్న జరిగిన పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో ఓట్లు వేసి మూడుకు మూడు ఎమ్మెల్సీ స్థానాలు తెదేపా గెలుచుకున్నా నేతల మాటల్లో అక్కడ ఓటు వేసింది విద్యావంతులు. అందులో విద్యార్థి సంఘం నాయకులు,ప్రభుత్వ ఉద్యోగులు వగైరా వగైరా అంటూ పిట్టకథలు చెప్పి ఓటమిని తప్పించారు..తప్పించుకున్నారో కానీ..?ఈ ఎన్నికల బరిలో గెలవడానికి పాలకపక్షానికే 100కు వంద శాతం,100శాతం ఓటింగ్ జరిగిన అవకాశం ఉన్నా ఇంటి దొంగను ఈశ్వరుడైనా కనిపెట్టలేడు అన్న చందంగా పాలకపక్షం మరొక్కసారి దున్నపోతు గంభీర్యం ప్రదర్శించింది. ఫలితం చూస్తే తెదేపా తరపున బరిలో దిగిన అనురాధ విజయకేతనం ఎగురవేశారు. ప్రజల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ఉందంటే ఇది సర్వసాధారణ విషయం. పాలకపక్షానికి సంబంధించిన నాయకులే ప్రభుత్వంపై వ్యతిరేకత చూపుతున్నారంటేనే విచిత్రం. 23సీట్లతో గెలిచి,ఓడిన తెదేపాకు 2023ఎమ్మెల్సీ ఓటింగ్‌లో 23వ తేదీన అదే 23మంది గెలిపించారంటే..ఇది అధికార పార్టీ ప్రజల నుంచే కాదు పై నుంచి కింద వరకు పాలకపక్షమే ఉన్నా అధికార పార్టీ ఓటమి పాలైందంటే ఇదేం ఖర్మ కాదా..అంటూ వైనాట్ వైనాట్..అంటూ నెట్టింట్లో వైరల్ అవుతుంది. 2024లో వైకాపా పరిస్థితి ఏంటని సొంత వైకాపా నాయకులు,రాజకీయ విశ్లేషకులు హవ్వా అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు. 2024 ఎన్నికల బరిలో ప్రజలు,పాలక పక్షానికి సంబంధించిన నాయకులు భవిష్యత్తులో ఏ పార్టీ తీర్థం పుచ్చుకుంటారో..అసలు ఏం జరుగుతుందో..?అసలు మన ముఖ్యమంత్రి చెప్పిన విధంగా దుష్టచతుష్టయం..మన సొంత వర్గంలో ఉన్నారా..?ప్రజల్లో ఉన్నారా..?అనే కోణంలో ప్రభుత్వం జల్లడేసి వెతికే పరిస్థితి వచ్చిందనే విషయం సొంత వర్గంలో బహిరంగ చర్చగా మిగిలింది.

# గుత్తి-పెండేకల్లు డబ్లింగ్ రైలు మార్గానికి గ్రీన్ సిగ్నల్

## - రూ.351.8 కోట్లు మంజూరు చేసిన రైల్వే బోర్డు

## - డిఆర్‌ఎం రమణారెడ్డి వెల్లడి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌ఎం రమణారెడ్డి

**గుంతకల్లు రైల్వే, మార్చి 23 ప్రభాతవార్త:** దేశంలోని ఉత్తర-దక్షిణ ప్రాంతాలకు కలిపే ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేసిన కీలకమైన గుత్తి-పెండేకల్లు రైలు మార్గంలో డబ్లింగ్ ప్రాజెక్టును రైల్వే బోర్డు మంజూరు చేసిందని డిఆర్‌ఎం కె.వెంకటరమణారెడ్డి వెల్లడించారు. స్థానిక డిఆర్‌ఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అదనపు డిఆర్‌ఎం సుధాకర్, సీనియర్ డిసిఎం ప్రశాంత్ కుమార్, సీనియర్ డిఓఎం డాక్టర్ శ్రావణ్‌కుమార్లతో కలిసి ఆయన మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని అన్ని సెక్షన్లలో డబ్లింగ్ విద్యుత్ రైలు మార్గం పనులు దాదాపుగా పూర్త అయ్యాయని పేర్కొంటూ, గుత్తి-పెండేకల్లు మార్గానికి సంబంధించి డబ్లింగ్, విద్యుత్‌రైలు మార్గానికి సంబంధించిన ప్రతి పాదనలను రైల్వే బోర్డుకు పంపామని అందుకు రైల్వేశాఖ సానుకూలంగా స్పందించి ఆమోదం తెలిపిందని చెప్పారు. గుత్తి-పెండెకల్లు మధ్య 29.225 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గం పనులకు సంబంధించిన ప్రాజెక్టు పనులు చేపట్టేందుకు రూ.351.8 కోట్లరూపాయలను రైల్వే బోర్డు మంజూరు చేసిందన్నారు. దీంతో రానున్న కాలంలో ఎలాంటి ఆటంకం ఉండదని అన్నారు. సమావేశంలో పిఆర్ఐలు మురళీధర్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఎస్ఎస్సి విద్యార్థులకు హాల్‌టికెట్లు

## పరీక్షలకు 4,94,616 మంది విద్యార్థులు దరఖాస్తు

### 2,652 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి ప్రారంభం కానున్న 10వ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించిన విద్యార్థుల హాల్ టికెట్లను అధికారులు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. విద్యార్థులు నేటి(శుక్రవారం) నుంచి తమ హాల్‌టికెట్లను ఎస్ఎస్సీ బోర్డు అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం పాఠశాల విద్య డైరెక్టర్ శ్రీదేవసేన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,94,616 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. వారి కోసం రాష్ట్రంలో 2652 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎస్ఎస్సీ పరీక్షలు ఏప్రిల్ 3 నుంచి 13వ తేది వరకు జరగనున్న విషయం తెలిసిందే. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 3 నుంచి ప్రారంభం కానున్న 10వ తరగతి విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి అధికా రులను ఆదేశించారు. వారం రోజుల్లో ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, డీఈవోలతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించనున్నారు.

# ఇంటర్ పరీక్షల్లో 7 మాల్‌ప్రాక్టీస్ కేసులు

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 15 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న విషయం తెలిసిందే. గురువారం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 96.2 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. రాష్ట్రంలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలతోపాటు, సెకండియర్ పరీక్షల్లోనూ మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు అవుతున్నాయి. అయితే మొదటి సంవత్సరం పరీక్షల కంటే... ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో ఎక్కువ మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదవుతున్నాయి. గురువారం మొదటి సంవత్సరం గణితం పేపర్-1బి, జువాలజీ పేపర్-1, హిస్టరీ పేపర్-1 పరీక్షలు జరిగాయి. వాటిలో రాష్ట్రవ్యాప్తంగా 7 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. కొమురంభీం అసిఫాబాద్ జిల్లాలో 2, కరీంనగర్ జిల్లాలో2, నల్గొండ జిల్లాలో ఒకటి, మహబూబ్‌నగర్ జిల్లాలో 2 కేసులు నమోదైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మొదటి సంవత్సరం పరీక్షలకు 96.2 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు బోర్డు అధికారులు తెలిపారు. పరీక్షలకు రాష్ట్రంలో 4,09,587 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా వారిలో 3,93,854 మంది హాజరయ్యారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 96.2 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు.



వేద ఉగాది పురస్కారాన్ని డాక్టర్ మైలవరపు శ్రీనివాస్‌రావు, డాక్టర్ మైలవరపు సుబ్బలక్ష్మిలకు అందించిన దృశ్యం

# వంశీ ఉగాది కళాసాహితీ పురస్కారాలు మహాయజ్ఞం

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 23, ప్రభాతవార్త:** వంశీ ఉగాది కళా సాహితీ పురస్కారాలు మహాయజ్ఞం అని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. శోభకృత్ నామ సంవత్సర ఉగాది సందర్భంగా వంశీ ఆర్ట్ థియేటర్స్, ఇంటర్నేషనల్, వంశీ కల్చరల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'వంశీ-శుభోదయం ఉగాది పురస్కారాలు' ప్రదానోత్సవ కార్యక్రమం గురువారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వాహక సంస్థ అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా డాక్టర్ కె.వి.రమణాచారి హాజరై పురస్కారాలను అందించారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్, కిమ్స్ హాస్పిటల్ అధినేత బొల్లినేని కృష్ణయ్య, సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎం బండారు సుబ్బారావు, ప్రముఖ సినీదర్శకులు రేలంగి నర్సింహారావు, తిరుమల బ్యాంక్ సిఎండి నంగునూరి చంద్రశేఖర్, నిర్వాహక సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ తెన్నేటి సుధాదేవి, మేనేజింగ్ ట్రస్టీ సుంకరపల్లి శైలజ, కన్వీనర్ ఆర్.ప్రసన్నలక్ష్మి, సంయుక్త కార్యదర్శి సుజారమణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీరామరాజు ఆధ్వర్యంలో వీణావాదన, తరంగిణి రామరాజు ఆధ్వర్యంలో శాస్త్రీయ సంగీత కచేరి, మైలవరపు శ్రీనివాసరావుచే పంచాంగశ్రవణం జరిగింది. ఇదే కార్యక్రమంలో వేద ఉగాది పురస్కారాన్ని డాక్టర్ మైలవరపు శ్రీనివాస్‌రావు, డాక్టర్ మైలవరపు సుబ్బలక్ష్మిలకు అందించగా యండమూరి వీరేంద్రనాథ్ స్వర్ణపతకాలను ఊహ, సురేంద్ర శీలం, ఉమామహేష్ ఆచాళ్ల, నాగేంద్ర కాశీలు అందుకున్నారు. తరంగిణి రామరాజుచే కర్ణాటక సంగీతం, రూపాకుల నాగేశ్వరిచే భక్తిసంగీతం, వోలేటి రంగమణి, శ్రీరేఖ శిష్యురాలు అనఘదత్త రామరాజుచే కూచిపూడి నృత్యప్రదర్శన అద్భుతంగా సాగింది.

# ఎంసెట్-2023కి 1.39 లక్షల దరఖాస్తులు

## ఏప్రిల్ 10 వరకు కొనసాగనున్న ప్రక్రియ

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లోని ఇంజనీరింగ్ కోర్సులతోపాటు.. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎంసెట్-2023కి దరఖాస్తుల సంఖ్య రోజు రోజుకి పెరుగుతోంది. ఇప్పటి వరకు 1,39,794 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 3 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు ఎంసెట్-2023కి ఇంజనీరింగ్‌కి 89,418 మంది దరఖాస్తు చేసుకోగా.. అగ్రికల్చర్, పార్మసీకి 50,225 మంది తమ దరఖాస్తులను అప్‌లోడ్ చేసినట్టు ఎంసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్ తెలిపారు. ఇంజనీరింగ్‌తోపాటు. అగ్రికల్చర్ ఫార్మసీ పరీక్షలకు రెండింటికి 151 మంది దరఖాస్తు చేసినట్టు తెలిపారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 10 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు.

# ఇంటర్ విద్యలో పిడి పోస్టులు 100 శాతం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్

## ఉత్తర్వులిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇకపై ఇంటర్ విద్యలో ఫిజికల్ డైరెక్టర్(పీడీ) పోస్టులను 100 శాతం నేరుగా(డైరెక్ట్‌రిక్రూట్‌మెంట్) భర్తీ చేపట్టనున్నారు. ఇప్పటి వరకు 90 శాతం పీడీ పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేసుకునే దానికి బదులుగా 100 శాతం డైరెక్ట్ రిక్రూ ట్‌మెంట్ ద్వారా చేపట్టాలని ఇంటర్ విద్య కమిషనర్ పంపిన ప్రతిపాదలను పరిశీలించిన ప్రభుత్వం ఇకపై 100 శాతం పీడీ పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా చేపట్టాలని నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన సవరణలను చేస్తూ విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ జీఎం ఎంస్ నంబర్ 10ని గురువారం జారీ చేశారు. లైబ్రేరియన్స్ పోస్టులను 50 శాతం డైరెక్ట్‌గా.. మరో 50 శాతం పోస్టులను ప్రమోషన్స్ ద్వారా భర్తీ చేస్తారు. వాటిలో సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, టైపిస్ట్ వారీగా భర్తీ చేయనున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు.

# శాసనమండలి అభ్యర్థుల పోలింగ్ నూరుశాతం

## - ఓటు హక్కు వినియోగించుకున్న 175మంది శాసనసభ్యులు - ఓటు వేసిన సిఎం జగన్



**విజయవాడ,మార్చి23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభనుంచి ఎంఎల్‌సీ సభ్యులను ఎన్నుకునేందుకు గురువారం పోలింగ్ జరిగింది.ఈ పోలింగ్ ఆద్యంతం ఉత్కంఠ భరితంగా జరిగింది.ఎన్నికల్లో 7 ఎంఎల్‌సీ స్థానాలకుగాను వైకాంగ్రెస్ నుంచి మర్రి రాజశేఖర్, ఇజ్రాయిల్, పోతుల సునీత, జయమంగళ వెంకటరమణ, కోలా గురువులు,పెనుమత్స సూర్యనారాయణరాజు,చంద్రగిరి ఏసురత్నం పోటీ చేసారు.టీడీపీ తరపున పంచుమర్తి అనురాధ టీడీపీ తరపున పోటీ చేసారు.తొలి దశలోనే సీఎం జగన్ ఓటు హక్కు వినియోగించుకున్నారు.స్పీకరు తమ్మినేని సీతారాం, వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి,రాష్ట్ర హోం మంత్రి తానేటి వనతి, ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరు ప్రసాదరాజు,బూడి ముత్యాల నాయుడు,ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ విప్ కర్ణం ధర్మశ్రీ, ఎమెమ్మెల్యే కోన రఘుపతి తదితరులు ఓటు వేసారు.విపక్షనేత చంద్రబాబు,టీడీపీ సభ్యులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.శాసనసభలో అధికారికగా వైకాంగ్రెస్‌కు 151 శాసనసభ్యులున్నారు.టీడీపీకి 23 మంది ఉన్నారు. అయితే టీడీపీ సభ్యుల్లో నలుగురు అధికార పార్టీకి మద్దతుగా నిలిచారు.పోలింగ్‌కు సమయం నాలుగుగంటల వరకు ఉన్నా,2,20గంటల కల్లా 175మంది శాసనసభ్యులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు,చివరిగా ఓటు హక్కును వైకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అప్పలనాయుడు వినియోగించుకున్నారు.ఎన్నికల కౌంటింగ్ అయిదుగంటలకు ఆరంభమవుతుంది.

# పాస్‌పోర్టు రెన్యువల్‌కు ఎన్‌ఒసి అవసరం : హైకోర్టు

**విజయవాడ,మార్చి23,ప్రభాతవార్తప్రతినిధి:** క్రిమినల్‌కేసు పెండింగ్‌లో ఉన్న సంబంధిత కోర్టు నుంచి నిరభ్యంతర (ఎన్ఒసీ) సమర్పించకుండానే పాస్ట్ పోర్టును పునరుద్ధరించే అంశాన్ని ఏపీ హైకోర్టు తిరస్కరించింది.ఎన్వోసి సమర్పించ కుండానే పాస్‌పోర్టును రెన్యువల్ పాస్‌పోర్టు అధికారులను ఆదేశించాలంటూ కొందరు పిటిషనర్లు దాఖలు చేసిన అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. విచారణ కోర్టు ఇచ్చిన ఎన్వోసీ/అనుమతి ఉత్తర్వులను సమర్పించాకే పిటిషనర్లు పాస్‌పోర్టును పునరుద్ధరించే వ్యవహారాన్ని పరిగణనలోకి తీసుకోవాలని సంబంధిత ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారులను ఆదేశించింది. న్యాయస్థానం అనుమతి ఉత్తర్వులు ఇచ్చాక కుడా కోర్టులో క్రిమినల్ కేసు పెండింగ్ ఉందనే ఒక్క కారణంతో పాస్‌పోర్టును పునరుద్ధరించకుండా ఉండటానికి వీల్లేదని తేల్చిచెప్పింది. ఇప్పటికే భారత దశం నుంచి విదేశాలకు వెళ్ళిన ఫిటిషన్లు,విదేశాలకు వెళ్ళాలనుకుంటున్న వారు ఎన్వోసీ కోసం క్రిమినల్ కోర్టులను ఆశ్రయించాలని సూచించింది.ఆయా కేసులోని పరిస్దితులను పరిగణనలోకి తీసుకుని తగిన ఉత్తర్వులు ఇవ్వాలని విచారణ కోర్టులను ఆదేశించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హారీ ఈ మేరకు తీర్పును ఇచ్చారు.

క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, సంబంధిత కోర్టు నుంచి ఎన్వోసీ తీసుకురావాలంటూ పాస్‌పోర్టులను రెన్యువల్ చేయకపోవడాన్ని సవాలు చేస్తూ పలువురు హైకోర్టులో వ్యాజ్యాలు వేసారు.సంబందిత కోర్టు నుంచి ఎన్వోసీ తెచ్చుకుంటేనే పాస్‌పోర్టు రెన్యూవల్ తిరస్కరణకు గురికాకుండా మిన హాయింపు ఉందని తెలిపారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్స్, రీయింబర్స్‌మెంట్

# తక్షణమే విడుదల చేయాలి

> రూ. 350 కోట్ల నుంచి రూ. 360 కోట్లు బకాయిలు
>
> ప్రభుత్వానికి టిపిజెఎంఎ విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్స్, రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని తెలంగాణ ప్రైవేటు జూనియర్ కాలేజీఎస్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్(టీపీజేఎంఏ) విజ్ఞప్తి చేసింది. గత రెండేళ్లకు సంబంధించి సుమారు రూ. 350 కోట్ల నుంచి రూ. 360 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గౌరీ సతీష్ తెలిపారు. 2021-22 విద్యా సంవత్సరంతో పాటు.. 2022-23 విద్యా సంవత్సరంలోనూ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్‌కు సంబంధించిన టోకెన్లు జారీ చేసినప్పటికీ ఇప్పటి వరకు కూడా నిధులను విడుదల చేయలేదని తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరా లను ఆయన గురువారం సంఘం రాష్ట్ర కార్యాలయంలో కేజీ టు పీజీ జేఏసీ నాయకులతోపాటు కలిసి మీడియాకు తెలిపారు. 2021-22 విద్యా సంవత్సరంలో 86 టోకెన్లు జారీ చేశారని.. వాటిలో రూ. 55 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అలాగే 2022-23 విద్యా సంవత్సరంలో రూ. 226 కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లను ప్రొఫెషనల్. నాన్ ప్రొఫెషనల్స్‌లను వేరు వేరుగా చేపట్టినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకొని కొనసాగిస్తు న్నారని తెలిపారు. స్కాలర్‌షిప్స్, రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నప్పటికీ గత 8 సంవత్సరాలుగా ప్రైవేటు జూనియర్, డిగ్రీ కాలేజీలను కొనసాగిస్తున్నట్టు తెలిపారు. గత 8 సంవత్సరాలుగా రాష్ట్రంలో ఫీజులను పెంచలేదని.. కానీ అఫ్లియేషన్ ఫీజులను మాత్రం పెంచుతూ వస్తున్నారని చెప్పారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు రూ. 1940 ఫీజుగా.. డిగ్రీ కోర్సులకు రూ. 5000 నుంచి రూ. 9000 వరకు మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఈ ఫీజులను కాలేజీలను కొనసాగించడం కష్టంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌లు కలగజేసుకొని ఫీజులను పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# పోలవరం ఎత్తు ప్రస్తుతానికి 41.15 మీటర్లకు పరిమితం - స్పష్టం చేసిన కేంద్రం

**విజయవాడ,మార్చి23,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వం కీలకంశాన్ని తెల్చిచెప్పింది.ప్రస్తుతానికి పోలవంం ఎత్తు 41.15 మీటర్లకే పరిమితమని స్పష్టం చేసింది.పార్లమెంటులో వైకాంగ్రెస్‌పార్టీ సత్యవతి అడిగిన ప్రశ్నకు కేంద్ర జల్‌శక్తి శాఖ పహాయమంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్ లిఃత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.తొలి దశలో 41.15 మీటర్ల మేరకు నీటిని నిల్వ చేయనున్నామని కేంద్రమంత్రి వివరించారు. తొలి దశ సహాయ,పునరావాసం అంతవరకేనన్నారు.తొలి దశలో సహాయ,పునరావాసం మార్చి 2023 నాటికే పూర్తి కావాల్సి ఉందన్నారు.అయితేఏ తొలి దశలో 20,946 నిర్వాసిత కుటుంబాలకే సహాయ,పునరావాసం ఖరారైందన్నారు.ఇప్పటి వరకు కేవలం 11,677 నిర్వాసిత కుటుంబాలకే సహాయ,పునరావాసం కల్పించినట్లు తెలిపారు. సహాయ,పునరావాస:హ మార్చి నాటికే పూర్తి కావాల్సి ఉందన్నారు.అయితే అందులో కుడా జాప్యం జరిగిందన్నారు.ఈ నేపథ్యంలో ఇటీవల ప్రధాని నరేంద్రమోడీని కలిసిన సీఎం జగన్ పోలవరం సత్వరం పూర్తి చేయడానికి వీలుగా కేంద్ర సహకారాన్ని కోరారు.ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రభుత్వం వ్యయం చేసిన రూ.2600 కోట్లకుపైగా నిధులను రిఎంబర్స్ చేయాలని కోరారు.ప్రాజెక్టు వేగవంతంగా ముగించడానికి తన సహాయంగా రూ.10వేలకోట్ల అడ్‌హక్ నిధులను కోరారు.ఈ క్రమంలో కేంద్రం పార్లమెంటులో ప్రాజెక్టు ఎత్తు అంశాన్ని ప్రకటించింది.

# జాబ్ క్యాలెండర్ లేదు.. కొత్త కొలువుల భర్తీ ఊసే లేదు

> పేపర్ లీకేజిపై సిబిఐతో దర్యాప్తు జరిపించాలి
>
> వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మార్చి 23 ప్రభాతవార్త:** నిరుద్యోగులను నిలువునా ముంచడమే కాదు, వారి జీవితాలను, వారి కుటుంబాల ఆశలను అంత్యంత కిరాతంగా చిదిమివేసిన మహామోసగాడుగా చరిత్రలో కెసిఆర్ నిలిచిపోయాడని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ప్రస్తుత ఉన్న పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపరు లీకేజీ, కెసిఆర్ సర్కార్, వీరి కోటరిలో ఉన్న అధికారులు చేస్తున్న అక్రమాల్లో కేవలం సముద్రంలో నీటి బొట్టులాంటివి అన్నారు. జాబ్ క్యాలెండర్లు, ఇక కొలువులే కొలువులు అని సిగ్గులేకుండా పాలాభిషేకాలు చేయించుకున్నారు. యేడాది పోయే, రెండు ఉగాదుల గడిచిపాయే ఎక్కడ ఉద్యోగాలు అంటూ ప్రశ్నించారు. 80వేల ఉద్యోగాలలో ఇప్పటి వరకు నోటిఫికేషన్లు విడుదల అయిందన్నారు. కేవలం 26వేల ఉద్యోగాలకు మాత్రమే. మిగితా 54 వేల ఉద్యోగాలకు ఇంతవరకు నోటిఫికేషన్ లేదన్నారు. అంటే రెండోసారి సిఎం అయిన తరువాత ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా మోసం చేసిన నెంబర్ 1 మోసగాడు సిఎం కెసిఆర్ అన్నారు. బిశ్వాల్ కమిటీ లెక్కల ప్రకారం 1.91 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉందని, మొత్తం ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయకుండా ఇప్పుడు ఎన్నికలు దగ్గరపడుతుండడంతో 80వేల ఉద్యోగాల భర్తీ అంటూ ఊదరగొడుతున్నాడన్నారు. మన రాష్ట్రం, మన ఉద్యోగం అని చెప్పి 50లక్షల మంది నిరుద్యోగులను మోసం చేశాడన్నారు. తెలంగాణ పేరుతో తొమ్మిది సంవత్సరాలలో ఉద్యోగాలు సంఖ్య అక్షరాల 65వేలు దాటలేదన్నారు. కొత్త జిల్లాలు ఏర్పడిన తరువాత, దాదాపు ప్రభుత్వ శాఖల్లో భర్తీ చేయాల్సిన భర్తీ చేయాల్సికన ఖాళీలు మూడు లక్షలకుపైగా ఉన్నాయన్నారు. వాటి ఊసేలేదని, బిల్డింగ్ కడుతూ టైం పాస్ చేస్తున్నాడన్నారు. బిశ్వాల్ కమిటీ లెక్కల ప్రకారం పేర్కన్న 1.91 ఖాళీలను వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. టిఎస్‌పిఎస్సి పేపర్ లీకేజీపై వెంటనే సిబిఐ దర్యాప్తుకు ప్రభుత్వం ఆదేశించాల న్నారు. పారదర్శకంగా దర్యాప్తు చేపట్టి, నేరస్తులను అతిత్వరలో అరెస్టు చేసి చట్టానికి అప్పగించాలన్నారు. దీని వెనుక మంత్రులున్నా, ఎమ్మెల్యేలను ఉన్న వాటిని ఖచ్చితంగా శిక్షించాలని, దీనిపై మనుముందు తీవ్రస్థాయిలో అలుపెరగని పోరాటం సాగించబోతుందని, ప్రతి నిరుద్యోగికి తోడుగా మా పార్టీ ఉంటుందన్నారు.

# రాష్ట్రంలో రెండు నెలలుగా స్తంభించిన పాలన

## బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత రెండు నెలలుగా పాలన స్తంభించిందని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ మండిపడ్డారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులు జారీ చేసిన నుంచి రాష్ట్రంలో పాలన జరగడం లేదని ఆరోపించారు. కవిత ఈడి కేసు విషయంలో న్యాయసలహా కోసం ప్రభుత్వం అధికారులను వాడుకుంటోందని అన్నారు. పోలీసులు, న్యాయశాఖ ఉన్నతాధికారులు కవిత, ఈడి సమీక్షా సమావేశంలో పాల్గొంటున్నారని అన్నారు. టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రం లీకేజీ,పంట నష్టం, నగరంలో కూలుతున్న భవనాల పరిస్థితిని పట్టించుకునే నాథుడే లేదని విమర్శించారు. మంత్రులు అధికారికంగా మీడియా సమా వేశాలు నిర్వహించి రాజకీయ విమర్శలు చేస్తున్నారు. టిఎస్‌పిఎస్‌సి లీకేజీలో రోజుకో విషయంలో బయటకి వస్తుందన్నారు. తవ్వుతున్న కొద్ది పేర్లు బయటకు వస్తున్నాయన్నారు.

# ఒయుకు రావద్దనే అధికారం వైస్‌చాన్స్‌లర్‌కు లేదు

## బిఎస్పీ రాష్ట్ర చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



విద్యార్థి నేతలతో మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్ (తార్నాక), మార్చి 23, ప్రభాతవార్త:** ఒయుకు రావద్దనే అధికారం వైస్‌చాన్స్‌లర్‌కు లేదని రాష్ట్ర బిఎస్పీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. గురువారం రాత్రి ఒ.యూకు వచ్చిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులకు ధైర్యం చెప్పేందుకు ఇక్కడికి వచ్చానని పేర్కొన్నారు. ఒ.యూలో ఉద్యమం చేయకుంటే తెలంగాణ వచ్చేదా అని ప్రశ్నించారు. పూర్వవిద్యార్థులుగా ఇక్కడికి వచ్చే అధికారం మాకు ఉందన్నారు. ఒ.యూకు రాజకీయ నాయకులు ఎందుకు రాకూడదని ప్రశ్నించారు. ఆర్టికల్ 19 ప్రకారం ప్రతి ఒక్కరు భావ ప్రకటన స్వేచ్ఛ ఉందని దానిని అడ్డుకునే అధికారం విసికి లేదన్నారు. టీఎస్‌పీఎస్‌సీ వ్యవహారంలో నిందితుల పై చర్యలు తీసుకోకుండా ప్రశ్నిస్తున్న వారిపై కేసులు పెట్టడం ఎంత వరకు సమంజసం అన్నారు. చైర్మన్, సభ్యులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఒ.యూ విద్యార్థులంతా లీకుల పట్ల ఆందోళనలో ఉన్నారని చెప్పారు. బిఆర్ఎస్ నాయకులు లీకులు సాధారణమైన విషయం అని చెప్పడం ధారుణంగా ఉందన్నారు. టీఎస్‌పీఎస్‌సీలోనే 10 మంది టాప్ మార్కులు తెచ్చుకున్నారు. దొంగలంతా కమీషన్ ఆఫీసులోనే ఉన్నారని, ఒఎంఆర్ షీట్ మార్చింది అధికారులేఅన్నారు. ఘంటా చక్రపాణి హయాంలో రాజశేఖర్ రెడ్డి పేపర్ లీకేజీలో జైలుకు వచ్చాడని ఆరోపించారు. ప్రస్తుత టిఎస్‌పీఎస్‌సీ సభ్యులంతా మెజార్టీ సంఖ్యలో ముఖ్యమంత్రి అనుచరులు, సన్నిహితులే ఉన్నారని ఆరోపించారు. జనార్దన్‌రెడ్డికి తెలియకుండా ప్రశ్నపత్రాలు బయటకు ఎలా పోతాయని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని మార్చగలిగే శక్తి విద్యార్థులకు ఉంద న్నారు. విద్యార్థులకు నిజాలు చెప్పడానికే ఇక్కడికి వస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటేష్ చౌహాన్, జేఏసీ చైర్మన్ వేల్పుల సంజయ్,కొత్తపల్లి తిరుపతితో పాటు పలువురు పాల్గొన్నారు.

# సింగరేణికి అనుకులంగా హైకోర్టు తీర్పు

## ముందే చెప్పిన 'వార్త'

### జూన్30 తర్వాత ఎన్నికలు!

**రామగిరి, మార్చి 23, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలో ఏడోసారి జరుగాల్సిన కార్మికన్నల ఎన్నికల నిర్వహణ వల్ల ప్రసుత్తం బొగ్గు ఉత్పత్తికి సమయం ప్రధానంగా కీలకమని సంస్థ సంస్థలో ఉన్న 43వేల మంది కార్మికుల అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలోకి తీసుకొని గడువును ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో సింగరేణి సంస్థ వేసిన ఫీల్‌పై తీర్పు సంస్థకు సానుకూలంగా వెలువడింది. అయితే ఇదే తీర్పు వెలువడుద్దని 'వార్త దినపత్రిక' గత రెండు సార్లు ప్రముఖంగా కథనాలను ప్రచురించిన విషయం తెలిసిందే. అయితే 'వార్త' చెప్పినట్టే హైకోర్టు తీర్పు గురువారం వెలువడింది. దీంతో సింగరేణిలో ఉన్న కార్మికన్నలు ఎన్నికలపై స్పష్టమైన తీర్పు, ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని ఉత్కంఠంగా చూస్తున్న ఎదురుచూపులకు తెరపడింది. దీంతో సింగరేణిలో కార్మికుల గుర్తింపు ఎన్నికలు మూడు నెలలు లేనట్టే అని స్పష్టమైంది. అయితే ఈ తీర్పులో కొన్ని సూచనలు కూడా చేసినట్టు, అయితే జూన్30 తర్వాతనే ఎన్నికల నిర్వ హణకు సిద్ధం చేసుకోవాలని సింగల్ ఇచ్చినట్టు విశ్వసనీయంగా తెలిసింది. అలాగే తీర్పులో కొన్ని సూచనలు చేసినట్టు సమాచారం. అవేంటో అనేవి మాత్రం అధికారికంగా తెలియా ల్సింది. అదే విధంగా జూన్30 తర్వాత ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది.

# టిఎస్‌పిఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజి రాష్ట్రానికే సిగ్గుచేటు

## రైతులకు, విద్యార్థులకు అండగా మేమున్నాం

### తాటాకు చప్పుళ్లకు మేం వెరవం: మల్లు భట్టి విక్రమార్క



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** సీఎల్పీ నేత భట్టి విక్రమార్క హాథ్ సే హాథ్ జోడో యాత్ర ఎనిమిదో రోజుకు చేరింది. గురువారం నాటికి 123 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా ఝరీ గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు విశ్వప్రసాద్, పీసీసీ సభ్యులు గణేష్ రాథోడ్, జనరల్ సెక్రటరీ సరస్వతి ఆధ్వర్యంలో భట్టి విక్రమార్క కేక్ కట్ చేయడం జరిగింది. తర్వాత దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన సుఖ్‌దేవ్, భగత్ సింగ్, రాజుగురువలను 92వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించడం జరిగింది.

**టిఎస్‌పిఎస్సి ప్రశ్నాపత్రం లీకేజి సిగ్గుచేటు**

టిఎస్‌పిఎస్సి లీకేజితో విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్రంగా మానసిక క్షోభకు గురయ్యారని దీన్ని పురస్కరించుకుని, రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రశ్నాపత్రాల లీకేజీ సర్వసాధారణమని, మాట్లాడడం, బాధ్యరహిత్యంగా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని, అలాంటివారు మన రాష్ట్రాన్ని పాలించడం దురదృష్టకరమని ఆయన అన్నారు. లీకేజి వ్యవహారంలో బోర్డు చైర్మన్ సభ్యులను, సెక్రటరీలను వెంటనే తొలగించాలని బోర్డును నియామకం చేసిన ప్రభుత్వం పెద్దలు కూడా రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టిఎస్‌పిఎస్సి పేపర్ల లీకేజీ పై ప్రశ్నించినందుకు పిసిసి అధ్యక్షున్ని సిట్ కార్యాలయానికి పిలిపించడం తీవ్రంగా ఖండిస్తున్నాను. పిసిసి అధ్యక్షున్ని సిట్ కార్యాలయం పిలిపించడం అంటే ప్రభుత్వంలో ఉన్న అసలు నేరస్తులను, పెద్దను కాపాడడం కోసమేనని, ఆరోపణలు చేసిన ప్రతిపక్ష నేతలను, నాయకులను భయపెట్టేలా వారి గొంతు నులిమేల చేయడం నియంతృత్వ పోకడలకు నిదర్శనమని, సిట్ అధికారుల బెదిరింపులకు భయపడేది లేదని, ఎక్కడైనా దర్యాప్తు అధికారులకు సమాచారం కావాలంటే వారి వద్దకు వెళ్లి సమాచారాన్ని సేకరిస్తారు. జనాల్లోకి తప్పుడు సంకేతాలను పంపించడం కోసం పిలిపించినట్లు అనిపిస్తుంది. విద్యార్థుల పోరాటానికి కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తుందని తెలిపారు.

**రైతులకు నష్టపరిహారం ఇవ్వని బిఆర్ఎస్**

బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్క సీజన్లో కూడా పంట నష్టపరిహారం ఇవ్వలేదని ప్రతిపక్షాలు చేసిన పోరాట ఫలితంగానే సీఎం కేసిఆర్ పంట పరిశీలనకు బయలుదేరాడని, ఇది ఎన్నికల కోసం, ఓట్ల కోసమేనని, తెలంగాణ తెచ్చుకుంది ప్రజల బాగు కోసం తప్ప కేసిఆర్ కుటుంబం కోసం కాదని 9 ఏళ్ళుగా నష్టపరిహారం ఇవ్వని మీ పాలన ఇక చాలు నీళ్ల, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవం కోసమే అధినాయకురాలు సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణను దోపిడి చేయడానికి కాదని ఘాటుగా విమర్శించాడు.



# సూర్య గోల్డెన్ డకౌట్ హ్యాట్రిక్

**చెన్నై:** టీమిండియా టాపార్డర్ బ్యాటర్ సూర్యకుమార్‌యాదవ్‌మూడో వన్డేలో కూడా గోల్డెన్‌డక్‌గా వెనుదిరిగాడు. ఆసీస్‌తో చెన్నైలోని చేపాక్‌స్టేడియంలోజరిగిన చివరి వన్డేలో ఏడోనంబరులో బ్యాటింగ్‌కువచ్చిన యాదవ్ మొదటి బంతికే బౌల్డ్ అయ్యాడు. తొలి రెండు వన్డేల్లో ఫాస్ట్‌బౌలర్ మిచెల్‌స్టార్క్ బౌలింగ్‌లో మొదటి బంతికే ఎల్బీడబ్ల్యుగా ఔట్ అయిన సూర్యకుమార్‌యాదవ్ చేపాక్‌లో మాత్రం స్పిన్నర్ ఆస్టన్ ఆగర్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. ఓవరాల్‌గా వన్డేల్లో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో గోల్డెన్ డక్‌గా వెనుదిరిగిన బ్యాటర్‌గా సూర్యకుమార్‌యాదవ్ చెత్తరికార్డును సాధించాడు. ఏబ్యాటర్‌కూడా ఇటీవలికాలంలో ఇంత చెత్తగా ఆడలేదు. వన్డేసిరీస్‌కోసం శ్రేయస్ అయ్యర్ గాయపడటంతో సూర్యకుమార్‌కు ఛాన్స్ వచ్చింది. తొలి రెండు వన్డేల్లో ఆతడిని నాలుగోనెంబరులో ఆడిస్తే ఒకే తరహాలో మిచెల్‌స్టార్క్ బౌలింగ్‌లో ఎల్బీగా ఔట్ అయ్యాడు. మూడో వన్డేలో వేటువేయాలన్న డిమాండ్ వచ్చినా కెప్టెన్ అండగా నిలిచి చెపాక్ వన్డేలోనూ ఛాన్స్ ఇచ్చాడు. మూడో వన్డేలో కూడా ఆతడు తొలి బంతికే ఔట్ అవడం అందరికీ అసహనం కలిగించింది. ఇన్నింగ్స్ 36వ బంతికి వేసిన స్పిన్నర్ అగర్ మొదటి బంతికే విరాట్‌కోహ్లీ ఔట్ అయ్యాడు. తర్వాత క్రీజులోకి వచ్చిన సూర్యకుమార్ యాదవ్‌కు స్ట్రైట్ డెలివరీ విసిరాడు. ఆ బంతిని బ్యాక్‌ఫుట్‌పైకి వెళ్లి ఆడేందుకు సూర్య యత్నించాడు. కానీ ఆతని బ్యాట్‌కి దొరకని బంతి నేరుగా వెళ్లి ఆఫ్‌స్టంప్‌ని గిరాటేసింది. నమ్మలేక క్రీజులోనే ఉండిపోయిన సూర్య తర్వాత నిరాశగా వెనుదిరిగాడు.

## శక్తివంతమైన టీమ్‌గా
# ముంబయి ఇండియన్స్



**ముంబయి:** ఐపిఎల్‌చరిత్రలోనే అత్యంత విజయవంతమైన టీమ్‌గా ఉన్న ముంబయి ఇండియన్స్ రానున్న ఐపిఎల్‌కోసం మరింత పటిష్టంగామారింది. తన ఆటతీరుతో ఒకవిధంగా ఐపిఎల్‌ను శాసిస్తున్నది. వరుసగా 8 మ్యాచ్‌ల్లో ఓడి అందరికన్నా ముందే ప్లే ఆఫ్స్ రేసునుంచి గత సీజన్‌లో నిష్క్రమించింది. 14 మ్యాచ్‌లకు నాలుగు మాత్రమే గెలిచి చివరిస్థానంలో ఉంది. స్టార్ ఆల్‌రౌండర్ కీరన్‌పొలార్డ్, కెప్టెన్ రోహిత్‌శర్మ, జస్‌ప్రీత్ బుమ్రాలు దారుణంగా విఫలం కావడం, జోఫ్రా ఆర్చర్ సీజన్‌మొత్తానికి దూరంగా ఉండటం, హైప్రైజ్ ట్యాగ్‌ను ఇషాన్‌కిషన్ తట్టుకోలేక పోవడం వంటివి ముంబయిని ముంచాయి. ఐపిఎల్ 2023 మినీవేలంలో ముంబై ఈ బలహీనతలను అధిగమించింది.

కీరన్‌పోలార్డ్‌స్థానాన్ని ఆసీస్ ఆల్‌రౌండర్ కామెరాన్‌గ్రీన్‌తో భర్తీచేసింది. జైరిచర్డ్‌సన్‌తోపాటు జసాన్ బెహండ్రాఫలను తీసుకుని బౌలింగ్‌ను పటిష్టంచేసింది. జోఫ్రా ఆర్చర్‌కూడా అందుబాటులోకి రాగా డువాన్ జాన్సన్, పామ్స్ ములాని వంటి యువ ఆటగాళ్లను కొనుగోలుచేసింది.

మినీవేలం తర్వాత ముంబయి మరింత బలంగా కనిపిస్తోంది. ఈసారైనా టైటిల్‌గెలిచి సిక్సర్ కొడుతుందన్న నమ్మకంతో జట్టు సభ్యులున్నట్లు ఫ్రాంచైజీ చెపుతోంది. పూర్తి జట్టులో రోహిత్‌శర్మ, టిమ్‌డేవిడ్; రమణ్‌దీప్‌సింగ్, తిలక్‌వర్మ, సూర్యకుమార్‌యాదవ్; ఇషాన్‌కిషన్, ట్రిస్టియన్‌స్టబ్స్, డెవాల్ట్‌బ్రెవిస్, జోఫ్రా ఆర్చర్, జస్‌ప్రీత్‌బుమ్రా, అర్జున్ టెండూల్కర్, అర్షద్‌ఖాన్; కుమార్ కార్తికేయ, హృలతిక్‌షోకీన్, జేసన్ బెహెండ్రాఫ్, ఆకాష్ మధవాల్, కామెరూన్‌గ్రీన్, జైరిచర్డ్‌సన్, పియూష్‌చావ్లా, డువాన్ జాన్సెన్, విష్ణువినోద్, షామ్స్ ములాని, నేహాల్ వాధేరా, రాఘవ్‌గోయల్‌లున్నారు.

# ఐపిఎల్‌కు ముందే కెకెఆర్‌కు మరోషాక్!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్ ప్రారంభానికి ముందే రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌కు మరో షాక్ తగిలింది. వెన్ను సమస్య కారణంగా ఇప్పటికే జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ లీగ్‌మొత్తానికే దూరం కాగాతాజాగా స్టార్ బౌలర్ న్యూజిలాండ్ ఆటగాడు లోకీ ఫెర్గుసన్ గాయం బారినపడ్డాడు. స్వదేశంలో శ్రీలంకతో జరగాల్సిన వన్డేసిరీస్‌కుముందు ఫెర్గుసన్ గాయం వార్త వెలుగుచూసింది. దీనితో ఆతడు మార్చి 25న జరగాల్సిన తొలి వన్డే బరినుంచి తప్పుకున్నాడు. ఆతని స్థానంలో కివీస్‌క్రికెట్‌బోర్డు ఎవరినీ ఎంపికచేయలేదు. ఒకవేళ ఫెర్గుసన్ గాయం మానకుంటే తొలి వన్డే తర్వాత ఐపిఎల్ ఆడేందుకు భారత్‌కు రావాల్సి ఉంటుంది. ఫెర్గుసన్ గాయంపై ఎలాంటి అప్‌డేట్ లేకపోవడంతో కెకెఆర్ యాజమాన్యం కలవరపాటుకు గురవుతోంది. ఇప్పటికే శ్రేయస్ అయ్యర్‌సేవలు కోల్పోయిన ఆ జట్టు ఫెర్గుసన్‌సేవలను కూడా కోల్పోతే భారీ మూల్యం తప్పదని అంచనావేస్తున్నారు. ఫెర్గుసన్‌దూరం అయినా పేస్‌బౌలింగ్ మొత్తం టిమ్‌సౌథీపై పడుతోంది. ఐపిఎల్ 2023 ప్రారంభానికి మరో ఎనిమిదిరోజులు మాత్రమే ఉన్నా కెకెఆర్ ఇప్పటికీ కొత్తకెప్టెన్‌పేరును ప్రకటించలేదు. కాగా ఫెర్గుసన్ గత ఏడాది ఐపిఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 2023 వేలంలో కెకెఆర్ ఆతడిని సొంతంచేసుకుంది. కెకెఆర్ ఏప్రిల్ 2న జరిగే తమ తొలిమ్యాచ్‌లో పంజాబ్‌కింగ్స్‌తో తలపడుతుంది.



# ఐసిసి ర్యాంకుల్లో వెనుకబడిన భారత్

**చెన్నై:** ఆస్ట్రేలియా చేతిలో చేపాక్ వన్డేలో ఓడిపోయిన భారత్ జట్టుకు వన్డేల్లో నంబర్‌వన్ ర్యాంక్‌కూడాచేజారింది. చేపాక్‌స్టేడియంలోజరిగిన మూడో వన్డేలోభారత్‌పై 21 పరుగుల తేడాతో గెలిచిన ఆస్ట్రేలియా సిరీస్‌ని 2:1 తేడాతో చేజిక్కించుకుని ఐసిసి వన్డేర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి దూసుకుపోయింది. ఈ మ్యాచ్‌తో సిరీస్‌కూడా ముగిసింది. టి20 ర్యాంకింగ్స్‌లో భారత్‌జట్టు ఇప్పటికీ టాప్‌లో ఉండగా టెస్టుల్లో రెండోస్థానంలో ఉంది. టెస్టుల్లోకూడా ఆసీస్‌టీమ్ నంబర్‌వన్ స్థానంలో ఉంది. లాస్ట్ వన్డేలో గెలిచిన ఆసీస్‌టీమ్ 113 పాయింట్లతో నంబర్‌వన్‌స్థానానికి రాగా భారత్ జట్టు ఖాతాలోకూడా 113 పాయింట్లు ఉన్నా రెండోస్థానానికి పరిమితం అయింది. అందుకు కారణం ఆస్ట్రేలియా టీమ్ 35 మ్యాచ్‌ల్లోనే ఈపాయిట్లని సాధించగా భారత్‌జట్టు 47 మ్యాచ్‌ల్లో 113 పాయింట్లు సాధించింది. ఇక వన్డే ర్యాంకింగ్స్‌లో తర్వాత న్యూజిలాండ్ 111, ఇంగ్లండ్ 111, పాకిస్థాన్ 106 పాయింట్లతో వరుసగా టాప్ ఐదుస్థానాల్లో నిలిచాయి. 2019 తర్వాత భారత గడ్డపై వన్డేసిరీస్‌ని భారత్‌జట్టు నష్టపోవడం ఇదే తొలిసారి. 2019మార్చిలో భారత్‌ను ఆస్ట్రేలియా 3:2 తేడాతో ఓడించింది. తర్వాత వరుసగా ఏడు వన్డేసిరీస్‌లను ఇక్కడ గెలిచిన టీమిండియా నాలుగేళ్ల విరామం తర్వాతమళ్లీ ఆసీస్‌చేతిలోనే ఓడిపోవడం గమనార్హం. 2018నుంచి టీమిండియా పది ద్వైపాక్షిక వన్డేసిరీస్‌లను ఆడితే రెండుసార్లుమాత్రమే సిరీస్‌ని నష్టపోయింది. ఆరెండుసార్లు భారత్‌ని కంగారూలే ఓడించారు. చెన్నై చేపాక్ స్టేడియంలో ఆసీస్‌కు వన్డేల్లో మెరుగైన రికార్డు ఉంది. అక్కడ ఆరు వన్డేలు ఆడిన ఆస్ట్రేలియా టీమ్ ఐదింట్లో గెలిచింది. 2017లో మాత్రమే ఒకసారి భారత్‌చేతిలోకంగారూలు అక్కడ వన్డే మ్యాచ్‌లోఓడిపోయారు.



# పతకాల వేటలో భారత బాక్సర్లు

**న్యూఢిల్లీ:** మహిళల బాక్సింగ్‌ప్రపంచ ఛాంపియన్‌షిప్స్ 2023లో భారత్‌కు కనీసం రెండు రజతపతకాలు ఖరారయ్యాయి. గురువారం జరిగినసెమీఫైనల్స్‌లో కామన్వెల్త్‌గేమ్స్ ఛాంపియన్ బాక్సర్ నీతూ ఘంగాస్ ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ నిఖత్‌జరీన్‌లు ప్రత్యర్థులపై విజయాలుసాధించి ఫైనల్‌కు చేరారు. నీతూ ఘంగాస్ కజకిస్తాన్‌కు చెందిన అలువా బాల్కిబెకోవాపై విజయం సాధించగా తెలంగాణ యువతి నిఖత్ కొలంబియా బాక్సర్ ఇంగ్రిడ్ వెలెన్సియాను మట్టికరిపించింది. ఈ పోటీల్లో భారత్‌కు మరో రెండు పతకాలు కూడా వచ్చే అవకాశంఉంది. నిన్నజరిగిన క్వార్టర్స్‌లో లోవ్లినా బోర్గోహైన్ 75 కిలోల విభాగం లోను, సావిటీ బూరా 81 కిలోల విభాగంలో విజయాలుసాధించి కాంస్యపతకాలను ఖరారుచేసుకున్నారు. గురువారం రాత్రి జరిగే సెమీఫైనల్‌లో లవ్లీనా చైనాకు చెందిన లీకియాన్‌ను, మరో మ్యాచ్‌లోసావీటి సూ ఎమ్మాగ్రీన్‌ట్రీ (ఆసీస్)తో తలపడుతున్నారు. ఈ బౌట్‌లలో విజయాలుసాధిస్తే భారత్‌కు మరో రెండు రజతపతకాలు ఖరారవుతాయి.


# ఐపిఎల్2023 వేడుకలు.. 'నాటునాటు..' హీరోలు



**అహ్మదాబాద్:** క్యాష్‌రిచ్‌లీగ్ ఐపిఎల్ 2023 ప్రారంభ వేడుకల్లో ఈసారి అగ్రనటులు సందడిచేయనున్నారు. మరో ఎనిమిదిరోజుల్లో ఈ ప్రపంచలోనే అత్యుత్తమ టి20 లీగ్‌ప్రారంభం కానుంది. గత సీజన్‌లో బాలివుడ్ హీర్ రణ్‌వీర్‌సింగ్ తన డ్యాన్స్‌లతో అభిమానులను అలరించాడు. ఆల్‌టైమ్ హిట్‌సాంగ్స్‌కు చిందేసి ఫ్యాన్స్‌ను ఎంటర్‌టైన్‌చేసాడు. తెలుగు హిట్‌సాంగ్ నాటునాటుసాంగ్‌కు సైతం రణ్‌వీర్ డ్యాన్స్‌చేసాడు. ఈసారి ఆరంభ వేడుకలను మరింతఘనంగా నిర్వహించాలని బిసిసిఐ ఏర్పాట్లుచేసింది. ఆస్కార్ అవార్డు అందుకున్న నాటునాటుపాటను ఐపిఎల్ 2023 సీజన్ ఆరంభ వేడుకల్లో భాగంచేసేందుకు పెద్దలు కసరత్తులుచేస్తున్నారు. ఈ సాంగ్ హీరులో పాన్ ఇండియా స్టార్స్ జూనియర్ ఎన్టీఆర్‌రామ్‌చరణలతో ఐపిఎల్ ఆరంభవేడుకల్లో నాటునాటు డ్యాన్స్‌చేయించే ప్రణాళికలు వేస్తున్నారు. ఇద్దరు హీరోలతోఎ ఇప్పటికే చర్చలుజరిపినట్లు బిసిసిఐ అధికారి ఒకరు చెప్పారు. ఐపిఎల్ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఐపిఎల్ గవర్నింగ్ కౌన్సిల్‌నిర్ణయించింది. ఈ స్టార్ హీరోలతోపాటు సౌతిండియా బ్యూటీ రష్మిక మందన్నా, తమన్నాలతోపాటు మరికొంతమంది నటీనటులు, పాన్ ఇండియా ఆర్టిస్టులు వేడుకల్లో భాగం కానున్నారు. మార్చి 31న ప్రారంభం అవుతున్న ఈ వేడుకలు అహ్మదాబాద్ స్టేడియం వేదికగా చాంపియన్ గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్‌తోజరిగే తొలిమ్యాచ్‌తో ఐపిఎల్‌ప్రారంభం అవుతుంది. ఈ మ్యాచ్‌కుముందే ఐపిఎల్ వేడుకలు ఇదే స్టేడియంలోజరుగుతాయి.

# హిండెన్ బర్గ్ నుంచి మరో సంచలన బాంబ్

**వాషింగ్టన్, మార్చి 23:** హిండెన్‌బర్గ్ ఒక్క నివేదికతో అదానీ గ్రూప్ విలువకు 50శాతం తూట్లు పొడిచిన సంస్థ ఇది. అదానీ గ్రూప్ కంపెనీల ఖాతాల్లో అవకతవకలు ఉన్నాయని, విదేశాల్లోని షెల్ కంపెనీల ద్వారా షేర్ల ధరలను కృత్రిమంగా పెంచుకుంటున్నట్లు ఈ సంస్థ ఈ యేడాది జనవరిలో విడుదల చేసిన నివేదిక అదానీ గ్రూప్ షేర్లను కుదిపేసింది. ఏకంగా సుప్రీంకోర్టు విచారణకు ఆదేశించే వరకువెళ్లింది. ఇదిలా ఉండగా, త్వరలోనే మరోపెద్ద సంస్థపై తాము నివేదికను విడుదల చేయబోతున్నట్లు హిండెన్ బర్గ్ రీసెర్చ్ తాజాగా ప్రకటించింది. దీంతో హిండెన్‌బర్గ్ తదుపరి లక్ష్యం ఎవరై ఉంటారు? అన్న సందేహం ఇన్వెస్టర్లలో ఏర్పడింది. త్వరలోనే కొత్త నివేదిక-మరో బిగ్ వన్‌పై అంటూ హిండెన్ బర్గ్ సంస్థ ట్విట్టర్లో ప్రకటించింది. అమెరికాలో బ్యాంకిం గ్ సంక్షోభం మొదలు కావడంతో, దీనికిసంబంధించి హిండెన్ బర్గ్ నివేదిక విడుదల



చేయవచ్చని కొందరు భావిస్తున్నారు. అలాకాకుండా మరో భారతీయ సంస్థను హిండెన్ బర్గ్ లక్ష్యం చేసుకుంటుందా? అన్నదే ఇప్పుడు చాలా మందిలో నెలకొన్న సందేహం. హిండెన్‌బర్గ్ అనే సంస్థను నేట్ ఆండర్సన్ అనే వ్యక్తి నిర్వహిస్తున్నాడు. ఈ సంస్థ ఫోరెన్సిక్ ఫైనాన్షియల్ రీసెర్చ్‌లో ప్రావీణ్యం ఉన్నట్లు చెప్పుకుంటోంది. అంతర్జాతీయంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కంపెనీల పుస్తకాలను ఈసంస్థ తనదైన నైపుణ్యంతో జల్లెడపడుతుంది. లోపాలు ఉన్నాయని నిర్ధారణ అయితే పూర్తినివేదికను సిద్ధంచేస్తుంది. తదుపరిఆయా గ్రూప్ లేదా కంపెనీల్లో షార్ట్ పొజిషన్లను బిలియన్ డాలర్ల విలువ మేర తీసుకుంటుంది. అనంతరం నివేదికను బయటపెడుతుంది. దాంతో ఆయా షేర్లు పడిపోతాయి.

# గూగుల్ సిఇఒకు ఉద్యోగుల అల్టిమేటమ్

**వాషింగ్టన్, మార్చి 23:** ప్రపంచ టెక్ కంపెనీల్లో ఒకటైన గూగుల్ సైతం తప్పని పరిస్థితుల్లో ఉద్యోగులను తొలగించాల్సి వచ్చింది. ఈ క్రమంలో రోబోలకు కూడా లేఆఫ్ ప్రకటించిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే ఈ క్రమంలో గూగుల్ ఉద్యోగులు సిఇఒ సుందర్ పిచాయ్‌కి ఒక బహిరంగ లేఖ రాయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ద్రవ్యోల్బణం, రషా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఏర్పడిన ప్రపంచ ఆర్థిక సంక్షోభం చివరికి బ్యాంకులను కూడా కుదిపేస్తోంది. లక్షల మంది ఉపాధిని కోల్పోతున్నారు. ఈక్రమం



లో 1400మంది గూగుల్ ఉద్యోగులు కొన్ని డిమాండ్లతో సిఇఒకు ఒక లేఖ రాశారు. ఖర్చుల తగ్గింపులో భాగంగా ఉద్యోగులను తొలగిస్తున్న తరుణంలో కొత్తనియామకాలను నిలిపివేయాలని వారు కోరారు. తప్పని పరిస్థితుల్లో తొలగింపులు చేయాల్సి వస్తే కొన్ని అవకాశాలను, వెసులుబాట్లను అందించాలని ఉద్యోగులు కోరారు. తిరిగి నియామకాలు చేపట్టే క్రమంలో ఇటీవల ఉద్యోగాలను కోల్పోయిన ఆల్ఫాబెట్ ఉద్యోగులకు ప్రథమప్రాధాన్యం అందించాలని సిఇఒను కోరారు. దీనికి తోడు అంతర్గత బదలీలు, ఇంటర్వ్యూలు లేకుండా పాత ఉద్యోగులకు జాబ్ ఆఫర్ అందించాలని కోరారు. దీనికి తోడు ఉక్రెయిన్, రష్యా వంటి యుద్ధ సంక్షోభ ప్రాంతాలకు చెందిన తోటిఉద్యోగులను తొలగించవద్దని వారు యాజమాన్యానికి విన్నవించారు. అలాచేయడం వల్ల వారు వీసాఇబ్బదులు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. సంక్షోభంలో ఉన్న ప్రాంతాలకు చెందిన ఉద్యోగులకు అదనపు సహాయాన్ని కంపెనీ అందించాలన్నారు. మెటర్నిటీ, బేబీ బాండింగ్ వంటి సెలవుల్లో ఉన్న వారిని అర్థాంతరంగా తొలగించవద్దని, వారికి షెడ్యూల్ ప్రకారం ఇచ్చిన సెలవులను పూర్తి చేసుకునేంత వరకు ఉద్యోగులుగా కొనసాగించాలని సిఇఒకు రాసిన లేఖలో వెల్లడించారు. లింగ, జాతి, కుల, వయస్సు, మతం, వైకల్యాలు వంటిల వాటి ఆధారంగా వివక్షలు లేకుండా ఉద్యోగుల పట్ల వ్యవహరించాలని ఉద్యోగులు తమ లేఖలో కోరారు.

# మాల్యాకు రుణాలు తీర్చేస్తోమత ..సిబిఐ ఛార్జ్‌షీట్

**ముంబై, మార్చి 23:** బ్యాంకులకువేల కోట్లు ఎగనామం పెట్టి విదేశాలకు తలదాచుకుంటున్న విజయ్ మాల్యా వ్యవహారానికి సంబంధించి సిబిఐ తాజాగా ముంబై కోర్టులో సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. అందులో విస్తుపోయే విషయాలను పేర్కొంది. విజయ్ మాల్యా దగ్గర ఆ సమయానికి రుణం తిరిగి చెల్లించడా నికి తగినంత డబ్బు ఉన్నప్పటికీ, ఆ పని చేయలేదని, బదులుగా ఆయన దేశం విడిచి పారిపోయే ముందు విదేశాలలో ఆస్తులు కొనుగోలు చేశాడని సిబిఐ తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. అదే సమయంలో బ్యాంకులు కూడా ఆయన నుంచి లోన్లు రికవరీ చేయడంలో విఫలమ అయ్యాయంటూ తెలిపింది. 2008-17 మధ్య మాల్యా దగ్గర బ్యాంకు లోన్లు చెల్లించడానికి తగినంత డబ్బు ఉంది. ఆ సమయంలోనే కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ లిమిటెడ్ కోసం అతను లోన్లు తీసుకున్నాడు అని సిబిఐ పేర్కొంది. అయితే తన దగ్గర ఉన్న సొమ్ముతో లోన్లు చెల్లించకపోగా, యూరప్‌వ్యాప్తంగా వ్యక్తిగతంగా ఆస్తులు కొనుగోలు చేయడంతో పాటు తన పిల్లలకు సంబంధించి స్విట్జర్లాండ్‌లో ఉన్న ట్రస్టులకు డబ్బును ట్రాన్స్‌ఫర్ చేశాడని గుర్తించినట్లు సిబిఐ పేర్కొంది. ఫ్రాన్స్‌లో 35 మిలియన్ యూరోలు చెల్లించి రియల్ ఎస్టేట్‌ను కొనుగోలు చేశాడు. తన కంపెనీలలో ఒకటైన గిజ్మో హోల్డింగ్స్ ఖాతా నుంచి 8 మిలియన్ యూరోలు చెల్లించాడని సిబిఐ పేర్కొంది. అలాగే ఇంగ్లండ్‌లోనూ ఆస్తులు కొన్నట్లు గుర్తించినట్లు కోర్టుకు తెలిపింది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. మార్కెట్లు ఉదయం నష్టాలతో ట్రేడింగ్‌ను ప్రారంభి, కొనుగోళ్ల మద్దతుతో మధ్యాహ్నం లాభాల్లోకి ఎగబాకాయి. ఇంట్రాడే గరిష్టాల వద్ద తిరిగి అమ్మకాల సెగతో నష్టాల్లోకి జారుకున్నాయి. ఇలా రోజంతా సూచీలు లాభ నష్టాల మధ్య ఊగిసలాడాయి. చివరికి సెన్సెక్స్ 289.31 పాయింట్ల నష్టంతో 57,925.28 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 75 పాయింట్లు క్షీణించి 17,076.90పాయింట్ల వద్ద నిలిచింది. నెస్లేఇండియా, మారుతి సుజుకీ, భారతీఎయిర్‌టెల్, టాటా మోటార్స్ ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్, టైటాన్ కంపెనీ, సన్‌ఫార్మా, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎస్‌బిఐ, ఏసియన్ పెయింట్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. హెచ్ఎఎల్‌లో 3.5శాతం వరకు వాటాను ప్రభుత్వం విక్రయించనున్న నేపథ్యంలో ఈ షేరు 4.57శాతం క్షీణించి రూ.2,504.75 వద్ద నిలిచింది. ఇన్ఫోసిస్ షేరు ఇంట్రాడేలో యేడాది కనిష్టానికి చేరింది. ఈ నెలలో స్టాక్ ధర 12శాతానికిపైగా దిగజారింది. గురువారం 0.95శాతం నష్టపోయి రూ.1,376 వద్ద నిలిచింది.



# అమ్మకానికి డిఫెన్స్ స్టాక్ వాటాలు

**ముంబై, మార్చి 23:** భారతఅమ్ముల పొదిలో అవసరమైన ఆయుధాలను అందించే సంస్థలు సాధారణంగా కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోనే పనిచేస్తుంటాయి. వీటిలో అధిక శాతం వాటాలను ప్రభుత్వం కలిగి ఉంటుంది. ఈ క్రమంలో తాజాగా హెచ్ఎఎల్ వాటాలను విక్రయించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. దేశంలోని ప్రఖ్యాత ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ కంపెనీ అయిన హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌లో 3.5శాతం వరకు వాటాలను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఈ వాటాల విక్రయాల విలువ దాదాపు రూ.2,867 కోట్లుగా ఉంటుందని తెలుస్తోంది. దీనికి ముందు 2020లో కూడా భారత ప్రభుత్వం ఈ సంస్థలోని కొంత భాగాన్ని విక్రయించింది. తాజా వాటాల విక్రయాలు ప్రభుత్వ రంగం సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణలో భాగంగా జరుగుతుందా అనే విషయం తెలియాల్సి ఉంది. హెచ్ఎల్ స్టాక్ మార్కెట్ ఫైలింగ్స్‌లో వెల్లడించిన వివరాల ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఒక్కో షేరును రూ.2,450 చొప్పున విక్రయించాలని నిర్ణయించింది. ఇది ప్రస్తుతం మార్కెట్లో స్టాక్ ట్రేడవుతున్న ధర కంటే దాదాపు 6.6శాతం తక్కువని తెలుస్తోంది. ఆఫర్ ఫర్ సేల్ ప్రక్రియ ద్వారా కేంద్రం కలిగి ఉన్న మొత్తం వాటాలో 1.75శాతం రూ.10 ఫేస్ వ్యాల్యూ కలిగిన షేర్లనువిక్రయించనుంది. అయితే వీటిని నాన్ రిటైల్ ఇన్వెస్టర్లకు అమ్మనుంది. ఒక వేళ మంచిస్పందన వచ్చి ఎఫ్ఎస్ ఓవర్ సబ్‌స్క్రైబ్ అయినట్లయితే మరో 1.75శాతాన్ని విక్రయించే ఆలోచనను పరిగణించే అవకాశం ఉందని తెలుస్తోంది. దీనికి ముందు 2020లో కంపెనీలోని 15శాతం వాటాలను ఒక్కో షేరు రూ.1,001కి విక్రయించడంద్వారా రూ.5,000 కోట్లను అప్పట్లో సమీకరించింది.

# మారుతి సుజుకీ ధరలు పెంపు

**న్యూఢిల్లీ, మార్చి 23:** మారుతి సుజుకీ తమ కార్ల ధరల్ని పెంచనున్నట్లు ప్రకటించింది. ఏప్రిల్ నుంచి కొత్త ధరలు అమల్లోకి వస్తాయని గురువారం తెలిపింది. నియంత్రణాపరమైన చర్యలు, అధిక ద్రవ్యోల్బణం నేపథ్యంలోనే ధరల్ని సవరించాల్సి వస్తోందని పేర్కొంది. అయితే ధరలు ఎంత మేర పెంచనున్నారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. తయారీ వ్యయాల్ని నియంత్రించేందుకు తీవ్రంగా ప్రయత్నించామని మారుతి సుజుకీ తెలిపింది. అయినప్పటికీ, కొంతభారాన్ని వినియోగదారుల పైకి బదలీ చేయకతప్పడం లేదని పేర్కొంది. మోడల్, వేరియంట్‌ను బట్టిధరల పెంపు మారుతుందని తెలిపింది. ఇప్పటికే హోండాకార్స్, టాటా మోటార్స్, హీరో మోటోకార్ప్ కూడా వచ్చే నెల నుంచి ధరల్ని పెంచనున్నట్లు ప్రకటించిన విషయం విదితమే. ఏప్రిల్ నుంచి బిఎస్-6 రెండో దశ ఉద్గార నిబంధనలకు అనుగుణంగా వాహన సంస్థలు తయారీలో మార్పులు చేయాల్సి ఉంది. బిఎస్6 -2.0గా





పిలుస్తున్న ఈ దశ లో ఆటోమొబైల్ తయారీ కంపెనీలు 'రియల్ డ్రైవింగ్ ఎమిషన్' ప్రమాణాలను తప్పక పాటించాలి. ఈనేపథ్యంలోనే చాలాసంస్థలు ధరల్ని పెంచుతున్నాయి.

# వాణిజ్యం

## రుణభారం తగ్గింపుపై వేదాంత ఫోకస్

**ముంబై, మార్చి 23:** మైనింగ్ వ్యాపారంలో అనిల్ అగర్వాల్ ఒక కింగ్ దశాబ్దాలుగా మైనింగ్ రంగంలో వేదాంత పేరుతో ఆయన తన వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. అయితే ఇటీవల అదానీగ్రూప్ అధిక రుణభారం కలిగి ఉందంటూ రీసెర్చ్ సంస్థ హిండెన్ బర్గ్ నివేదిక ఇచ్చిన తర్వాత చాలా కంపెనీలు తమ రుణభారాన్ని తగ్గించుకునే పనిలో పడ్డాయి. ఈ క్రమంలోనే అనిల్ అగర్వాల్ సంస్థ వేదాంత కూడా తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఈ క్రమంలో కంపెనీతన భారీ రుణాల భారాన్ని తగ్గించుకునేందుకు వేదాంత లిమిటెడ్‌లోని మైనారిటీ వాటాలను విక్రయించి నిధులను సేకరించాలని చూస్తోన్నట్లు సమాచారం. వీటి ద్వారా అసలు కంపెనీ రుణా



లను చెల్లించలేని స్థితిలో ఉందా? అనే నిధుల లభ్యత అంత తక్కువగా ఉందా అనే అనుమానాలు మార్కెట్లలో చెలరేగాయి. అయితే కంపెనీలో దాదాపు 5 శాతం వాటాలను ఇందుకోసం విక్రయించాలని చూస్తున్నట్లు పుకార్లు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో మార్కెట్లో పెను ప్రకంపలనే సృష్టించాయి. దీంతో స్టాక్ కొంత ఒత్తిడికి గురైంది. కాగా వేదాంత కంపెనీలో మెజారిటీ వాటా అంటే 70శాతానికి అగర్వాల్‌కు చెందిన వేదాంత రిసోర్సెస్ లిమిటెడ్ అధీనంలో ఉన్నాయి. అయితే గత నెలలో తన జింగ్ వ్యాపారంలోని వాటాలను విక్రయించాలని మైనింగ్ కింగ్ ప్రయత్నించినప్పటికీ, కీలక వాటాదారునిగా ఉన్న భారత ప్రభుత్వం అందుకు తిరస్కరించింది. దీంతో నిధుల సమీకరణకు కంపెనీ ఇతర మార్గాలపై దృష్టిసారించింది. లండన్ కేంద్రంగా వ్యాపారాలను నిర్వహిస్తున్న కంపెనీ ప్రస్తుతం దాదాపు 13 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ అప్పులను కలిగి ఉంది. ప్రస్తుతం వాటాల విక్రయం జరుగుతుందంటూ వచ్చిన సమాచారంపై అనిల్ అగర్వాల్ స్పందించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14